


విజయవాడలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో టీడీపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

★★★★★★



20

అమరావతి కృష్ణా

గురువారం 24 ఆగస్టు 2017



బహిరంగ రహితం..
వేగంగా..

జిల్లాలో 789 గ్రామాల్లో సంపూర్ణ మరుగుదొడ్లు

- త్వరలోనే ఓడిఎఫ్‌గా ప్రకటన
- ఫలిస్తున్న కలెక్టర్ చర్యలు

సామాజిక చైతన్యం వెల్లివిరుస్తోంది. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సాకారం అవుతోంది. అక్టోబరు 2వ తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సెప్టెంబరులోనే సాధించే దిశగా జిల్లా అడుగులు వేస్తోంది. జిల్లాలోని 970 పంచాయతీల్లో 789 గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితం (ఓడీఎఫ్)గా జిల్లా యంత్రాంగం ప్రకటించింది. మిగిలిన 181 గ్రామాలను కూడా ఓడీఎఫ్‌గా ప్రకటించే దిశగా కలెక్టర్ లక్ష్మీకాంతం కొద్ది రోజుల క్రితం తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. మరో వారం రోజుల్లో నూరు శాతం ఫలితాలు సాధించే దిశగా కదులుతున్న జిల్లా ఐఎల్ఎస్ పథకంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

8 లో

దడ పుట్టిస్తున్న
జ్వరాలు



మృతిచెందిన శీలం రాజ్యం(పాత చిత్రం)

- భయం లేదంటున్న వైద్యులు
- ఆగని మృతులు
- చికిత్స పొందుతూ మహిళ మృతి
- కోమాలోకి తూమాటి రామదాసు
- ఎన్ఎస్1 పాజిటివ్ కేసులు 10 నమోదు

3

పల్లెల అభివృద్ధికి
ప్రణాళికలు

- సుదీర్ఘ సమస్యలకు సత్వర పరిష్కారం
- జొన్నలగడ్డలో కలెక్టర్ పల్లెనిద్ర

12



వీఆర్వో కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్



బీసీ హాస్టల్‌లో కలెక్టర్ పల్లె నిద్ర

జడ్పీ సీఈవోగా శ్రీదేవి

12

- బాపట్ల నుంచి రాక

అందుబాటులో ఆధునిక వైద్యం



- ప్రభుత్వ పర్యవేక్షణ.. ప్రైవేటు నిర్వహణ
- పేదలకు పూర్తి ఉచితంగా అత్యాధునిక సిటీ స్కాన్

2

ఇంటికి నిబంధనల
కళ్లెం

అడుగడుగునా అవాంతరాలు

ఎన్టీఆర్‌గృహ నిర్మాణ పథకం నిబంధనల కళ్లెంతో నత్తనడకన సాగుతోంది. ఎంపిక నుంచి నిర్మాణం చేసుకునే వరకు పెట్టిన అనేక నిబంధనలు లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. ఒక్కో ఇంటిని ఆరువిడతలుగా జియోట్యాగ్ చేయాల్సి ఉండటం, గృహనిర్మాణశాఖ సిబ్బంది కొరత కారణంగా సకాలంలో వారు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణాలు మందకొడిగా మారాయి. ఏ స్థాయిలో జియోట్యాగ్ చేయకపోయినా బిల్లు మంజూరు కాకపోవడంతో నిర్మాణాలు నిలిపివేయాల్సి వస్తోంది.



- ఆరు దశల్లో జియో ట్యాగింగ్‌తో అవస్థలు
- గృహనిర్మాణశాఖ సిబ్బంది కొరతతో నిర్మాణాల్లో జాప్యం
- సొంతసొమ్ముతో నిర్మాణం మేలంటున్న లబ్ధిదారులు

19 లో

మండవల్లి మాజీ సర్పంచ్
దారుణ హత్య

- చేపల చెరువు కాపలాదారుపై అనుమానం?

14




హత్యకు గురైన బోడావుల కృష్ణారావు (పాతచిత్రం)

● ప్రభుత్వ పర్యవేక్షణ.. ప్రైవేటు నిర్వహణ
● పేదలకు పూర్తి ఉచితంగా.. అత్యాధునిక సిటీ స్కాన్
● న్యూరాలజీ సబంధ రోగులకు వరం

అందుబాటులో అధునాతన వైద్యం

● రోజుకు సగటున 60 సిటీస్కానింగ్స్.. ● సోమవారం రికార్డు స్థాయిలో 100 స్కానింగ్స్
● సత్వర రిపోర్టులు... సకాలంలో వైద్యం ● ఏడాదికి రూ. 6.60 లక్షల పైగా ఖర్చు



స్కాన్ చేస్తున్న దృశ్యం



అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సిటీ స్కాన్ ప్రభుత్వ హాస్పిటల్ (జీజీహెచ్)లో అందుబాటులో ఉంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో వైద్య పరికరాలు నిరుపయోగ గంగా మారడాన్ని గమనించిన ప్రభుత్వం వైద్య పరీక్షల విభాగాన్ని సంస్కరించింది. పూర్తిగా ప్రైవేటు చేతుల్లో కాకుండా, ప్రభుత్వ పర్యవేక్షణలో, ప్రైవేటు ఏజన్సీలు పరీక్షలు నిర్వహించేలా సంస్కరీకరించటంతో నిన్నటి వరకు అలంకార ప్రాయంగా ఉన్న ఖరీదైన వైద్య పరీక్షలు పేదలకు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతన సిటీ స్కాన్ విభాగం అందిస్తున్న సేవలు నిరుపమానం. దీని నిర్వహణ వైద్యారోగ్యశాఖ చూస్తున్నా వైద్య పరీక్షలు నిర్వహించే బాధ్యత ఆర్‌కే సంస్థకు అప్పగించారు. కార్పొరేట్ హాస్పిటల్స్ స్థాయిలో ఇక్కడ ప్రతిరోజూ 50 నుంచి 60 మందికి సిటీ స్కాన్ చేస్తున్నారు. ప్రతి సోమవారం ఈ సంఖ్య 80 నుంచి 100 వరకు ఉంటుంది.

● న్యూరాలజీలో కీలకం :

న్యూరాలజీ విభాగంలో రోగులకు సిటీస్కాన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పక్షవాతం, మెదడులో కణితులు, రక్తనాళాలు చిట్లడం, మెదడులో నీరు చేరడం, వెన్ను పూస విరిగిన రోగులకు వ్యాధి నిర్ధారణ కోసం సిటిస్కాన్‌కు పంపుతుంటారు. రోజూ సగటున 50 నుంచి 60 వరకు సిటీస్కాన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొందరు రోగులకు 'కాంట్రస్టు' ఇంజక్షన్ ఇచ్చి స్కాన్ చేస్తున్నారు. దీని వలన చిట్లిన రక్తనాళాలు, కణితలు గుర్తించడం మరింత సులవవుతుంది. ప్రతిరోజూ సగటున సిటీ స్కాన్ నిర్వహించే 60 మందిలో పది మంది రోగులకు ఈ ఇంజక్షన్ ఇచ్చి పరీక్షలు చేస్తున్నారు. కిడ్నీ సంబంధ రోగులకు ఈ ఇంజక్షన్ ఇవ్వకుండా స్కానింగ్ నిర్వహిస్తున్నారు.

● ఏడాదికి రూ. 6.60 లక్షలను ఖర్చు చేస్తున్న ప్రభుత్వం :

సిటీ స్కాన్‌కు సంబంధించి ఆర్‌కే ఏజన్సీకి వైద్యారోగ్య శాఖ ఒక్కో స్కాన్‌కు రూ.893 చెల్లిస్తోంది. కాంట్రస్టు ఇంజక్షన్ చేసి, పరీక్ష నిర్వహిస్తే రూ.1037 చెల్లిస్తున్నారు. రోజుకు ఇంజక్షన్‌తో 10, ఇంజక్షన్ ఇవ్వకుండా 50 పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ లెక్కన ఇంజక్షన్‌తో నిర్వహించిన పరీక్షలకు రోజుకు రూ.10,370, ఇంజక్షన్ ఇవ్వకుండా నిర్వహించిన పరీక్షలకు సగటున రోజుకు రూ.44,650 చొప్పున... ఏడాదికి రూ.6,60,240 చొప్పున ప్రభుత్వం ఆర్.కె.సిటిస్కాన్ సంస్థకు చెలిస్తోంది.

అధునాతన వైద్యం అందరికీ అందుబాటులోనే లభిస్తోంది. పేదవాడు కూడా ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకుంటే ఏమాత్రం భయపడాల్సిన పనిలేదు. ప్రభుత్వాసుపత్రి (జీజీహెచ్)లో కాస్టలీ వైద్య పరీక్షలన్నీ సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలలో సిటీ స్కాన్ ఒకటి ! పక్షవాతం, బ్రెయిన్ ట్యూమర్లు తదితర ప్రాణాంతక వ్యాధి నిర్ధారణలకు దోహదపడే సిటీ స్కాన్ సేవలు పేదవాడికి ఉచితంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో అధునాతన సిటీ స్కాన్ పరీక్షలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం...

- ప్రభుత్వాసుపత్రి


స్కాన్ పరిశీలిస్తున్న టెక్నీషియన్లు

● సిటీ స్కాన్ లేనపుడు పేదలపై పెనుభారం

ప్రభుత్వాసుపత్రిలో అత్యంత ఖరీదైన వైద్య పరీక్షలు అందుబాటులోకి రాకముందు ప్రతిరోగీ రూ.2500 నుంచి 5000 వరకు కార్పొరేటు ఆసుపత్రిలో చెల్లించాల్సిన పరిస్థితి ఉండేది. ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో సిటిస్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో ప్రతిరోగి ఖర్చులేకుండా ఈ సేవలను పొందుతున్నారు. సిటీ స్కాన్ ఆసుపత్రిలో ఉండటంతో వైద్యులకు కూడా తమ పని సులువైయింది.

తక్షణ వైద్యానికి ప్రయోజనం



డాక్టర్ రామకృష్ణ, ప్రభుత్వాసుపత్రి న్యూరోసర్జన్

సిటీ స్కాన్ ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేయడం అభినందనీయం. ఆసుపత్రికి వచ్చే రోగికి వేగంగా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

ఆర్థిక స్థోమత లేని వారికి ప్రయోజనం



నాని, చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా

నా అన్న రవికుమార్ (28) నాలుగు నెలలుగా కిడ్నీ వ్యాధి, ఆయాసం, దగ్గు, తలనొప్పి వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. కూలి పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వైద్యం చేయించుకునే స్థోమతలేక మా ఊరులోనే ఆర్ఎంపి వైద్యునితో వైద్యం చేయించాం. వ్యాధులు తగ్గుముఖం పట్టలేదు. తప్పనిసరి స్థితిలో పెద్దాసుపత్రికి తీసుకువచ్చాం. వైద్య సహాయం బాగా ఉంది. ప్రస్తుతం నా అన్న కోలుకుంటున్నాడు.

నయా పైసా ఖర్చు కాకుండా వైద్యం



ఇస్మాయిల్, రెడ్డిగూడెం

మా అమ్మ కవళమ్మ (70)కు గుండె ఎక్కువ సార్లు కొట్టుకుంటోంది. గొంతు వద్ద గడ్డలు ఉన్నాయి. లివర్ సంబంధ సమస్య ఉంది. నూజివీడు ఆసుపత్రిలో వైద్యం చేయించాం. ఫలితం కనిపించలేదు. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చాం. నయాపైసా ఖర్చు లేకుండా వైద్యం జరుగుతోంది.

దడ పుట్టిస్తున్న జ్వరాలు

●భయం లేదంటున్న వైద్యులు● ఆగని మృతులు ●కోమాలోకి తూమాటి రామదాసు● ఎన్ఎస్1 పాజిటివ్ కేసులు 10 నమోదు



పాములలంక ప్రత్యేక వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గోపాలనాయక్



పాములలంక ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న రోగులు

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకలో తగ్గుముఖం పట్టాయనుకున్న జ్వరాలు మనుషుల ప్రాణాలను హరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికి ఇద్దరు మహిళలు మృతిచెందగా బుధవారం సాయంత్రం జ్వరం సోకిన తూమాటి రామదాసు అనే వ్యక్తి ఒక్కసారిగా స్పృహతప్పి పడిపోయి కోమాలోకి వెళ్ళిపోవటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది.

ఆగస్టు 10వ తేదీ నుంచి గ్రామంలో జ్వరాలు ప్రబలటం మొదలైంది. 13వ తేదీన డీఎంఅండ్‌హెచ్‌వో శాస్త్రి పాములలంక వచ్చి జ్వరాల బాధితులను పరిశీలించి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా వెంటనే కార్యరూపం దాల్చలేదు. జ్వరాలు మరింతగా పెరగటంతో 18వ తేదీనుంచి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 19వ తేదీన పాముల నాగరత్నం మృతిచెందగా 22న శీలం రాజ్యం మృతిచెందింది.

పాముల నాగరత్నం మృతి తరువాత వైద్య సేవలను ముమ్మరం చేసినా పరిస్థితి అదుపులోకి రాలేదు. జ్వరాలు తగ్గుముఖం పట్టాయని డాక్టర్లు చెపుతున్నా చాలామంది బయటి ఆస్పత్రులకు వెళుతున్నారు. ముందుగా ఒళ్ళంతా నొప్పులు, కీళ్ళ నొప్పులు రావటం, తర్వాత జ్వరం రావటం జరుగుతోందని బాధితులు చెపుతున్నారు. ఇవి వైరల్ జ్వరాలేనని, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు లేవని డాక్టర్లు, జిల్లా వైద్యాధికారులు ప్రకటిస్తున్నారు. డెంగ్యూలో ఎన్.ఎస్.1 పాజిటివ్ కేసులు 10 నమోదైనట్లుగా తెలుస్తోంది. కాని డెంగ్యూ లక్షణాలు ఎవరికి లేవని డాక్టర్లు చెప్పటంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జ్వరాల తీవ్రతను తగ్గించి చెప్పటం కన్నా మరింత మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బుధవారం 58 మంది రోగులు ప్రత్యేక వైద్య శిబిరానికి వచ్చారని, వీరిలో నాలుగు కొత్త జ్వరాల కేసులు నమోదయ్యాయని డాక్టర్ గోపాలనాయక్ తెలిపారు. సాధారణ జ్వరాలేనని, తాము అందించే వైద్య సేవలతో జ్వరాలు తగ్గుతాయని ధీమాగా చెప్పారు.

వైద్య సేవలు మెరుగు పర్చకుంటే ఆందోళన చేస్తాం: సర్పంచ్

పాములలంకలో పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని, డాక్టర్లు వైరల్ జ్వరాలేనని చెపుతూ మభ్యపెడుతున్నారని సర్పంచ్ పాముల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సాయంత్రం విలేకరులతో ఆయన ఫోన్‌లో మాట్లాడుతు పరిస్థితి విషమించిన రోగులను విజయవాడ పంపుతున్నారని, అక్కడ ఎవరు పట్టించుకోవటం లేదని, ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులను పడుకోబెడుతున్నారని అన్నారు. పాములలంక ఆరోగ్య ఉపకేంద్రం, తోట్లవల్లూరు పీహెచ్‌సీలోనే సౌకర్యాలు కల్పించి ఇక్కడే చికిత్సలు అందించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చెపడతామని హెచ్చరించారు.



జ్వరంతో నీరసపడిన వ్యక్తికి సెలైన్ పెడుతున్న వైద్య సిబ్బంది

ఉయ్యూరులో చికిత్స పొందుతున్న

జ్వర పీడితురాలు మృతి

పాములలంక (తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకలో జ్వరానికి గురైన శీలం రాజ్యం(45) అనే మహిళ మంగళవారం రాత్రి ఉయ్యూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ నెల 20వ తేదీన జ్వరం సోకిన రాజ్యం పాములలంకలోని ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుందని, జ్వరం తగ్గకుండా బాగా నీరస పడిపోవటంతో సోమవారం సాయంత్రం ఉయ్యూరులోని గ్రేసి నర్సింగ్‌హోంకు తరలించామని బంధువులు తెలిపారు. ఉయ్యూరు ఆస్పత్రిలో సోమవారం రాత్రి ప్లేట్‌లెట్స్ పరీక్షలు చేయగా 50 వేలు ఉన్నాయని, మంగళవారం 20వేలకు పడిపోవటంతో విజయవాడ నుంచి రక్తం తీసుకొచ్చామని, రక్తం ఎక్కిస్తుండగా మంగళవారం రాత్రి మృతిచెందినట్టు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని బుధవారం ఉదయం పాములలంకకు తీసుకు వచ్చారు. డాక్టర్ గోపాలనాయక్ రాజ్యం మృతదేహాన్ని సందర్శించి బంధువుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. రాజ్యం జ్వరంతోనే వచ్చిందని, తెల్లరక్త కణాలు పడిపోయాయని, వైరల్ మెనైంజెటిన్ వల్ల వైరస్ మెదడుకు వెళ్ళి ఆమె త్వరగా చనిపోయిందని ఉయ్యూరులో రాజ్యానికి చికిత్స చేసిన డాక్టర్లు రిపోర్టు ఇచ్చారని ఆయన రాజ్యం భర్త నాగేశ్వరరావు తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నాడు. కాగా శీలం రాజ్యం మృతితో పాములలంకలో జ్వరాల మృతులు రెండుకు చేరాయి. ఈ నెల 19వ తేదీన పాముల నాగరత్నం(56) జ్వరంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మృతిచెందిన విషయం తెలిసిందే.

బ్యాంక్ లాకర్‌లో పైడమ్మతల్లి స్వర్ణకిరీటం

పెడన: పైడమ్మతల్లి స్వర్ణకిరీటాన్ని పట్టణంలోని కేడీసీసీ బ్యాంక్ లాకర్‌లో భద్రపరిచారు. భక్తులు విరాళంగా అందజేసిన రూ. 25 లక్షలతో ఆలయ ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో పైడమ్మతల్లికి స్వర్ణకిరీటం చేయించిన సంగతి తెలిసిందే. ఈ కిరీటాన్ని శ్రావణమాసం చివరి శుక్రవారం అమ్మవారికి అలంకరించారు. అప్పటి నుంచి మంగళవారం వరకు ఆమె స్వర్ణకిరీట అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఖరీదైన ఈ కిరీటాన్ని అలంకరించిన నాటి నుంచి ట్రస్టు బోర్డు, అభివృద్ధి కమిటీలు ఆలయం వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి. ఆలయంలో ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి పుట్టింటి వంశీయులు రాత్రుళ్ళు ఆలయానికి కాపలాగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఆలయ ఈవో జక్కా ధర్మారాయుడు, ట్రస్టుబోర్డు చైర్మన్ తోట నాగేశ్వరరావు, సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణంలోని కేడీసీసీ బ్యాంకు మేనేజరు మట్లపూడి ఆంజనేయులును కలసి కిరీటాన్ని భద్రపరిచేందుకు బ్యాంకులో లాకరు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఆంజనేయులు ఆలయ ఈవో ధర్మారాయుడు పేరిట ప్రత్యేక లాకరు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం ధర్మారాయుడు ప్రముఖుల సమక్షంలో అమ్మవారి స్వర్ణకిరీటాన్ని లాకరులో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జాతర, పర్వదినాలు, ప్రత్యేక దినాల్లో అమ్మవారికి స్వర్ణకిరీటాన్ని అలంకరిస్తామన్నారు. మిగతా సమయంలో కిరీటం బ్యాంకు లాకరులో భద్రపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీ సభ్యులు దాసరి నాగు, పడవల పైడేశ్వరరావు, తోట రామారావు, వూటుకూరి ప్రకాశరావు, తోట పైడేశ్వరరావు, కొల్లూరి రాధాకృష్ణ, శ్రీకాకుళపు సుబ్బారావు, తోట హరికృష్ణ, మురాల ప్రసాద్, తోట మహశ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: ఆనందో బ్రహ్మ, **కోమల:** వివేకం, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 27 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 25న

(ఆగస్టు 24వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

మట్టి వినాయకులను పూజిద్దాం

నాగాయలంక: మట్టి వినాయకులను పూజించి పర్యావరణం పరిరక్షించాలని దివిసీమ ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అన్నారు. వినాయకచవితి సందర్భంగా బుధవారం స్థానిక విద్యాభారతి కాన్వెంట్‌లోని 200 మంది విద్యార్థులకు మట్టితో చేసిన వినాయకుని ప్రతిమలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ



మట్టి విగ్రహాలు అందజేస్తున్న స్వర్ణలత

పర్యావరణంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. క్లబ్ సభ్యులు బండే కనకదుర్గ, పద్యాల నాగలక్ష్మి, నంగేగడ్డ సర్పంచ్ వెంకట నాగశ్రీలక్ష్మి, కరస్పాండెంట్ రత్నారావు, శేషుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణకు చర్యలు

చల్లపల్లి: రోజురోజుకీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించే లక్ష్యంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ ఆదేశాలతో చల్లపల్లి స్టేషన్ పరిధిలో వేగాన్ని నియంత్రించే సూచికలు ఏర్పాటు చేశారు. కాసానగర్ , కస్తానుపాలెం మలుపులు, కరకట్టపై పలు ప్రాంతాల్లో పీపాలను ఏర్పాటుచేసి వాటిపై సూచనలను రాశారు. ప్రమాదకర మలుపులు, స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతాల్లో వాటి గురించి తెలియచేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. 50 పీపాలు, 30 బోర్డులను ఆయా ప్రాంతాల్లో అమర్చినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. సీఐ జనార్ధనరావు పర్యవేక్షించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

చల్లపల్లి: స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతాదారుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ నాగరాజు.. బ్యాంకు సేవలు, ఇన్సూరెన్స్ , రుణాల గురించి వివరించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏబీఎం వాసిరెడ్డి నరేష్, క్యాషియర్ మేరుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

నాగాయలంక: కాపు, ఎస్సీ, ఎస్టీ , బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న 629 మంది లబ్ధిదారులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంక్ అధికారులు, సెలక్షన్ కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీలు 176 మంది, కాపులు 430, ఎస్టీలు 23 మంది దరఖాస్తుచేసుకున్నారు. ఆంధ్రా బ్యాంక్, కేడీసీసీ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, ఎస్‌బీఐ అధికారులు, కార్యదర్శులు లబ్ధిదారుల సర్టిఫికెట్లను పరిశీలించారు. ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్.కె.ప్రసాద్, ఎంపీపీ గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు నాగరాజు, తుంగల కోటేశ్వరరావు, తలశిల స్వర్ణలత, బొండాడ గణపతిరావు పర్యవేక్షించారు.

మహనీయుల జీవితగాథలు తెలుసుకోవాలి



అవనిగడ్డలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఆసియా నాయక్

చల్లపల్లి: మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని వారి జయంతి..వర్ధంతి సందర్భంగా మననం చేసుకోవటం సత్సంప్రదాయమని తహసీల్దార్ బి.భిక్షారావు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర కేసరి బిరుదు పొందిన ప్రకాశం పంతులు ధైర్యానికి మారుపేరనీ, స్వాతంత్ర్యోద్యమంలోనూ, ముఖ్యమంత్రిగా ప్రజాపాలకునిగా చిరస్థాయి ముద్ర వేశారని పేర్కొన్నారు. మహనీయుల జీవితగాథలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

వీఆర్వో ఘంటసాల కృష్ణమోహన్, డీటీ సతీష్, నీలిమ, ఏఎస్‌వో నాగవరలక్ష్మి, జ్యోత్స్న, చల్లపల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, మోహన్, పత్రి హనుమంతరావు, కొత్తూరి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

‘టంగుటూరి’కి ఘన నివాళి

అవనిగడ్డలో..

అవనిగడ్డ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి తహసీల్దార్ ఆసియానాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఇన్‌చార్జ్ డీఈ రామోజీ నాయక్, ఏఈ అయ్యప్పనాయుడు, గృహనిర్మాణశాఖ సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం...

టంగుటూరి జయంతి వేడుకలను స్థానిక మండల కార్యాలయంలో ఎంపీపీ బి.కనకదుర్గ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సునీతాశర్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. షేక్ బషీర్, జి.సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మూర్తి పాల్గొన్నారు.

మోపిదేవి..

మోపిదేవి : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు మోపిదేవి బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కార్యాలయంలో ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, తహసీల్దార్ విమలకుమారి, ఎంపీడీవో స్వర్ణభారతిలు టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవో కె.రాజ్‌కుమార్, ఈవోఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



నాగాయలంకలో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ నరసింహారావు

వేకనూరు (అవనిగడ్డ రూరల్): రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఆసియానాయక్ పేర్కొన్నారు. వేకనూరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దోవారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ, అడంగల్‌లో తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నలుగురికి పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఉపసర్పంచ్ మురళీకృష్ణ, ఈవో కె.వి.గోపాలరావు, ఏవో టి.శుభహారిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతులు 19 అర్జీలు అందజేశారు.

ఆరు అర్జీలు స్వీకరణ

నాగాయలంక: ఈ నెల 1వ తేదీ నుంచి జరుగుతున్న మీ ఇంటికి మీభూమి గ్రామసభలు ముగిశాయి. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ ఎస్.నరసింహారావు రైతులు, ప్రజలకు పలు సమస్యలపై అవగాహన కల్పించారు. రైతుల నుంచి ఆరు అర్జీలను అధికారులు స్వీకరించారు. డీటీవో వీరాంజనేయప్రసాద్, ఎమ్మార్ఐ బి.మంజూష, వీఆర్వో కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

56 అర్జీలు అందజేత

కస్తానుపాలెం (మోపిదేవి): రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ, భూ సమస్యల సత్వర పరిష్కారానికై మీ ఇంటికి మీభూమి గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విమలకుమారి చెప్పారు. పెదప్రోలు శివారు కస్తానుపాలెంలో సర్పంచ్ నాదెళ్ల రమాదేవి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. 56 మంది రైతులు పలు సమస్యలపై అర్జీలను అందించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు నాదెళ్ల శరత్ చంద్రబాబు, ఆర్ఐ పి.శ్రీనివాస్, సర్వేయర్ అప్పారావు, వీఆర్వో సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రాథమిక హక్కు

టీడీపీ నాయకుల తీరును ఖండించిన విపక్షాలు



లంకమ్మమాన్యంలో రహదారుల దుస్థితిని తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేత వెంకటేశ్వరరావు

అవనిగడ్డ: లంకమ్మమాన్యంలో రహదారిపై నాట్లు వేసినంత మాత్రాన రోడ్డు నిర్మాణం జరుగుతుందా? అంటూ టీడీపీ నాయకులు ప్రశ్నించిన తీరును బుధవారం వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నిరసన చేయటమనేది ప్రాథమిక హక్కు అని, తమకున్న బాధలను నిరసన ద్వారా తెలియజేయటం కోసమే రోడ్డుపై స్థానికులు నాట్లు వేశారన్నారు. నిధులను దారిమళ్లిస్తే కాలనీవాసుల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జనసేన కార్యకర్త రాయపూడి వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ ప్రాంతవాసులు అత్యవసర సమయంలో బయటికి వెళ్లేందుకు కనీసం రహదారిపై రిక్షా కూడా రాని పరిస్థితి నాయకులకు కనపడటం లేదా? అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ, శాంతియుతంగా రాజశేఖరపురం కాలనీ వాసులు నిరసన తెలిపితే వారిని బెదిరించే ధోరణిలో టీడీపీ నాయకులు మాట్లాడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలనీని సందర్శించిన వారిలో కడవకొల్లు నరసింహారావు, సింహాద్రి వెంకటేశ్వరరావు, రాజనాల మాణిక్యరావు, చింతలపూడి బాలు తదితరులు ఉన్నారు.

సహపంక్తి భోజనం



పల్లె నిద్రలో భాగంగా జేసీ గంధం చంద్రుడు బుధవారం రాత్రి స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. తొలుత సీతాయిలంక వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భోజనానంతరం పులిగడ్డలో సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లారు. రాత్రికి హాస్టల్‌లోనే ఆయన నిద్రకు ఉపక్రమించారు. ఆయన వెంట ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు,ఏఎస్‌డబ్ల్యూ శేషుకుమారి ఉన్నారు. **-అవనిగడ్డ**



ప్లేట్లు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఉద్యమాన్ని అణచివేయటం హేయం: ‘మత్తి’

కె.కొత్తపాలెం (మోపిదేవి): ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తులు గాని, సంస్థలు గాని రాజ్యాంగబద్ధమైన హక్కులు సాధించుకునేందుకు చేస్తున్న ఉద్యమాలను అణచివేయటం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. కాపులను బీసీల్లో చేర్చేందుకు ముద్రగడ పద్మనాభం చేస్తున్న దీక్షకు మద్ధతుగా బుధవారం కె.కొత్తపాలెంలో వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద ప్లేట్లు మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత్తి మాట్లాడుతూ టీడీపీ, బీజేపీలు 2014 సార్వత్రిక ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తామని వాగ్దానం చేసి మూడు సంవత్సరాలైనా రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేయకపోవటం మోసపూరితమన్నారు. కోసూరు శివాజీ, దిడ్ల వీరరాఘవులు, దుట్టా వెంకటరమణ, మెరకనపల్లి నాగేశ్వరరావు, మత్తి శివనంది, రేపల్లె సీతారామాంజనేయులు, కామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర 28న

చల్లపల్లి: అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ అవనిగడ్డ నియోజకవర్గ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నేతలు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ నాయకులు చైతన్యయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోరుతూ మార్చి 23న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి చైతన్య యాత్ర ప్రారంభమైందని, సెప్టెంబర్ 15న అనంతపురంలో ముగుస్తుందని తెలిపారు. దివిసీమలో ఈ నెల 28న కొత్తమాజేరు చల్లపల్లి, అవనిగడ్డల్లో చైతన్యయాత్ర జరుగుతుందన్నారు. హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, రావి బాబూరావు, ఘంటసాల ఆదిశేషు, గొరిపర్తి రామారావు, మాలెంపాటి కోటేశ్వరరావు, సాంబశివరావు, సురేష్, నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి

● విధులు బహిష్కరించిన న్యాయవాదులు

అవనిగడ్డ: 2012వ సంవత్సరంలోపు కేసులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన సర్క్యులర్‌పై న్యాయవాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె శ్రీరామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి తక్షణమే సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అందె మాట్లాడుతూ, హైకోర్టు సర్క్యులర్ కారణంగా న్యాయస్థానాలు, అడ్వకేట్లపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందన్నారు. కక్షిదారులకు కూడా సరైన న్యాయం జరగదన్నారు. బడే శేషగిరిరావు, తిమ్మన సుబ్బారావు, నీలకంఠం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుక్క, పాముకాటు మందుల పరిశీలన

అవనిగడ్డ: స్థానిక ఏరియా వైద్యశాలలో కుక్క, పాముకాటు మందులను ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఆసియానాయక్ బుధవారం పరిశీలించారు. కుక్క, పాముకాటుకు సంబంధించి 200 డోసులు సిద్ధంగా ఉన్నాయనిసూపరింటెండెంట్ పి.కృష్ణదొర చెప్పారు.

'నారాయణ'లో చవితి వేడుకలు



స్థానిక నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో బుధవారం వినాయక చవితి వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి రకరకాల పుష్పాలతో భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యను పూజించారు. పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. వినాయక చవితి విశిష్టతను ప్రిన్సిపాల్ గౌతమ్ విద్యార్థులకు వివరించారు. **-అవనిగడ్డ**



చల్లపల్లి పడమరవీధి, నారాయణరావు నగర్ కాలనీలో సంచరిస్తున్న పందులు

వరాహాల విహారం!

స్వచ్ఛతకే చిరునామాగా చల్లపల్లి రూపాంతం చెందుతున్నప్పటికీ వరాహాలు మాత్రం స్వైర విహారం చేస్తూనే ఉన్నాయి. జనావాసాల నడుమే నివాసం ఉంటూ.. రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. పిగ్ హౌస్ ఏర్పాటు చేసి వరాహాలను అక్కడకు తరలించి అసౌకర్యం కలుగకుండా చూడాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

- 'స్వచ్ఛ చల్లపల్లి'కి చేటు తెస్తున్న పందులు
- రోడ్లపైనే సంచారం
- ఇళ్ల మధ్యనే స్థిరనివాసం
- నోటీసులిచ్చినా ఖాతరు చేయని పెంపకందారులు
- చేతులెత్తేసిన పంచాయతీ
- ఆందోళనలో ప్రజలు
- పిగ్ హౌస్‌లు ఏర్పాటు చేయాలని వినతి

(చల్లపల్లి)

చల్లపల్లిలో ఏ వీధిలో చూసినా వరాహాలు దర్శనమిస్తూ ఉంటాయి. నారాయణరావునగర్, పడమరవీధి వీటికి అడ్డాగా మారాయి. కాలనీలో రహదారి, డ్రెయినేజీ వ్యవస్థలు అభివృద్ధి చెందకపోవటంతో ఎక్కువ సంఖ్యలో పందులు సంచరిస్తుంటాయి. ఇతర గ్రామాల నుంచి వాహనాల్లో తీసుకువచ్చి కాలనీలో వదులుతుంటారు. విశాలమైన కాలనీ, ఖాళీ స్థలాలు, మురుగు ఎక్కువగా ఉండటంతో ఆయా ప్రాంతాలనే స్థిరనివాసంగా చేసుకుంటున్నాయి. పరిశుభ్రమైన ప్రాంతాలైనా సరే వరాహాలు విహరిస్తూనే ఉంటాయి. నిబంధనల ప్రకారం గ్రామానికి దూరంగా పొలిమేరల్లో పందులను ఉంచాల్సి ఉన్నప్పటికీ పెంపకందారులు ఎక్కువ కావటంతో పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చినా వాటిని ఖాతరు చేయకుండా యథేచ్ఛగా పెంపకం చేపడుతున్నారు. స్థలాలు చూపిస్తే అక్కడకు తీసుకుపోతామంటూ పెంపకందారులు పేర్కొంటున్నారు. పంచాయతీ అధికార్లు పలుమార్లు చర్యలకు ఉపక్రమించినప్పటికీ ఏమీ చేయలేక చేతులెత్తేశారు.

వీటికితోడు భైరవాలు(కుక్కలు) సైతం ఎక్కువ కావడంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జనావాస, రద్దీ ప్రాంతాల్లో వీటి సంచారాన్ని నిరోధించాలంటూ ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు.

స్థలాన్ని ఎంపికచేసే పనిలో ఉన్నాం
బి.భిక్షారావు, తహసీల్దార్-చల్లపల్లి

పిగ్ హౌస్ ఏర్పాటుకు స్థలం సేకరించాలని కలెక్టర్ సూచించారు. ఈమేరకు స్థలాన్ని ఎంపికచేసే పనిలో ఉన్నాం. ఇప్పటికే రెండు ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించినప్పటికీ ఆయా ప్రాంతవాసులు వ్యతిరేకించటంతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాం. నారాయణరావునగర్‌లో పిగ్ హౌస్‌కు అనువైన ఖాళీస్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపుతాం.

అధికారులు స్పందించాలి
కనికిశెట్టి వెంకట సుబ్బారావు, పడమర వీధి



పందులతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. పడమరవీధిలో ఏ వీధిలో చూసినా పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు పందులు నియంత్రించేలా తగు చర్యలు తీసుకోవాలి. అపరిశుభ్ర వాతావరణాన్ని చక్కదిద్దాలి.

సమస్యల సత్వర పరిష్కారానికే పల్లెనిద్ర



సమస్యలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి నారాయణ

ఘంటసాలపాలెం (ఘంటసాల): గ్రామ సమస్యలు తెలుసుకుని సత్వరం పరిష్కరించడమే పల్లెనిద్ర ఉద్దేశ్యమని మండల ప్రత్యేకాధికారి నారాయణ అన్నారు. బుధవారం రాత్రి ఘంటసాలపాలెంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ వేమూరి సాయివెంకటరమణ గ్రామంలో ఉన్న సమస్యలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. చాట్రగడ్డ దళితవాడలో అంగన్‌వాడీ భవన నిర్మాణం స్థల వివాదం కారణంగా నిలిచిపోయిందని చెప్పగా, ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్ స్థలాన్ని పరిశీలించారు. బీసీ కాలనీలో వీధిలైట్లు వెలగటం లేదని మహిళలు వాపోయారు. పెదదళితవాడలో డ్రెయినేజీ సక్రమంగా లేదని ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. విద్యుత్ స్తంభాలకు 11 కేవీ వైర్లు ఏర్పాటు చేయటంతో దానిపై చెట్టు కొమ్మలు విరిగిపడటం వల్ల బజారులైట్లు మాడిపోతున్నాయని, కేబుల్‌తో కూడిన 11 కేవీ వైరును ఏర్పాటు చేయాలని సర్పంచ్ కోరారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు. తహసీల్దార్ శివరామకృష్ణ, ఏవో మురళీకృష్ణ, ఈవోపీఆర్‌డీ సీతారామారావు, కార్యదర్శులు నరసింహారావు, పుట్టి రాంబాబు, గూడపాటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలను ఆహారంగా అలవాటు చేసుకోవాలి



చల్లపల్లిలో ప్రసంగిస్తున్న శాస్త్రవేత్త ప్రసూన. మోపిదేవిలో చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ విమలకుమారి, ఎంపీడీవో స్వర్ణభారతి

చల్లపల్లి: పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు పిల్లలను చిరంజీవులను చేస్తాయని, ప్రతి మహిళా చిరుధాన్యాలను ఆహారంగా పిల్లలకు, కుటుంబ సభ్యులకు అలవాటు చేయాలని ఘంటసాల కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రసూన పేర్కొన్నారు. ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కార్యాలయంలో పౌష్టికాహారం..చిరుధాన్యాలపై మహిళలకు ఆమె అవగాహన కల్పించారు. బియ్యానికి బదులుగా చిరుధాన్యాలను వాడటం అలవాటుచేస్తే ఎన్నో వ్యాధులను నియంత్రించవచ్చని చెప్పారు. దోశ నుంచి నూడిల్స్ వరకూ చిరుధాన్యాలతో అన్ని వంటలనూ చేసుకోవచ్చని తెలిపారు. ఏయే ధాన్యంతో ఏం వంటలు చేసుకోవచ్చో వివరించారు.

జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్‌లు కట్టా పద్మావతి, విజయకుమారి, సాయిభార్గవి, గౌతమి, వైస్ ఎంపీపీ నాగమణి, ఈవోఆర్డీ అన్నామణి, ఐసీడీఎస్ సీడీపీవో గాయత్రీదేవి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, మాలతీదేవి ప్రసంగించారు. ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వెలుగు, వైద్యసిబ్బంది, మహిళలు, గర్భిణీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంపీహెచ్‌ఈవో టి.శ్రీనుబాబు ఆరోగ్యం, టీకాలకు సంబంధించి అవగాహన కల్పించారు.

ఎంతో బలవర్థకం

నాగాయలంక: చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎంతో బలవర్థకమని పలువురు వక్తలు అన్నారు. ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ పాఠశాల ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న 'పోషకాహారం- చిరుధాన్యాల'పై అవగాహన కార్యక్రమం బుధవారం ముసిగింది. తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, ఎంపీటీసీలు మోకా బుచ్చిబాబు, తలశిల స్వర్ణలత, సర్పంచ్ బావిరెడ్డి వెంకట నాగశ్రీలక్ష్మి, బి.రాజేంద్రప్రసాద్, డి.నవజీవన్‌లు చిరుధాన్యాల్లో ఉండే పోషకాలు గురించి వివరించారు. అనంతరం చిరుధాన్యాలతో అంగన్‌వాడీ కార్యకర్తలు వండిన పలు రకాల వంటకాలను స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అపరంజి జ్యోత్స్న, సలీమున్నీసాలు పర్యవేక్షించారు. డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంతో శ్రేయస్కరం..

ఘంటసాల: చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఎంతో శ్రేయస్కరమని ఎంపీపీ అందె సూర్యభవాని పేర్కొన్నారు. పౌష్టికాహారం, చిరుధాన్యాలు కార్యక్రమంపై బుధవారం మండల సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవటం వల్ల రక్తహీనత, మధుమేహం, గుండెజబ్బుల నివారణతోపాటు పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. దారపు శ్రీనివాసరావు చిరుధాన్యాల్లో పోషకాల గురించి వివరించారు. ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుణ్యవతి, వెంకట సుబ్బమ్మ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలకు ఎంతో మేలు

కోడూరు: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించటంలో ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం ముందంజలో ఉందని మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో సత్యనారాయణ పేర్కొన్నారు. పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం రెండో రోజైన బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసే పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఎండీవో వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి, ఎంపీటీసీలు బడే వీరబాబు, తోట సంపత్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు జన్ను సౌభాగ్యం, వైద్యాధికారులు రూబినా మున్నాఫ్, నాగభవాని పాల్గొన్నారు.

ఆవశ్యకతను తెలియజేయండి

మోపిదేవి: పోషకాహారం, చిరుధాన్యాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని ఎంపీపీ మోర్ల జయలక్ష్మి అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం బుధవారం ముగిశాయి. తహసీల్దార్ విమలకుమారి, ఎంపీడీవో స్వర్ణభారతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

పేజీల కొద్దీ.. అవసరమా?



- రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ విధానానికి చెల్లు పలుకుదామని ఆ శాఖ సమాలోచన
- సింగిల్ సర్టిఫికెట్ ఇవ్వాలన్న భావన
- జిల్లా, రాష్ట్ర అధికారుల అభిప్రాయమూ అదే!
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటంలో మీమాంస

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పేజీల కొద్దీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అవసరమా? చట్టాల ఉపోద్ఘాతాలను ఉదహరిస్తూ పుంఖాను పుంఖాలుగా పేజీలతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌కు చెక్ పెడదామన్న ఆలోచనను రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ల నుంచి జిల్లా రిజిస్ట్రార్ల వరకు ఇదే ఆలోచనలో ఉన్నారు. విజయవాడలోని రాష్ట్రస్థాయి అధికారుల ఆలోచన కూడా ఇంచుమించు ఇదేవిధంగా ఉంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను సింగిల్ పేజీలో ఓ ధ్రువపత్రం మాదిరిగా సరళీకృతం చేసి ఇవ్వటం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు భావిస్తున్నారు. తమ ఆలోచనలను మాత్రం గడప దాటనీయటం లేదు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే సాహసం చేయలేకపోతున్నారు. దస్తావేజులు అంటే స్టాంపు పేపర్లతో కూడుకుని ఒక సెట్ మాదిరిగా ఉంటేనే ప్రజలు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారని, వీటిని కాదని సింగిల్ పేజీ సర్టిఫికెట్ ఇవ్వాలన్న ప్రతిపాదనకు ప్రజల నుంచి ఎలాంటి వ్యతిరేకత వస్తుందో అన్న భావనలో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తమ ఆలోచనను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే సాహసం చేయలేకపోతున్నారు. గత ఆరు నెలలుగా రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల సమావేశాల్లో ఈ అంశం దాదాపుగా ఉన్నతాధికారులు, అధికారుల మధ్య ప్రస్తావనకు వస్తూనే ఉంది. ఆచరణలోకి తీసుకు రావడంలో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల ఆలోచన చూస్తే ఒకరకంగా ప్రయోజనకరంగానే కనిపిస్తోంది. స్టాంపుపేపర్లతో కూడిన డాక్యుమెంట్లను సింగిల్ సర్టిఫికెట్‌గా మార్చటానికి చట్టబద్ధంగా అవకాశాలు ఎలా ఉంటాయన్నదే ప్రశ్నగా ఉంది. రిజిస్ట్రేషన్ అధికారులు మాత్రం ఇదేమంత పెద్ద సమస్యేమీ కాదని చట్టబద్ధంగానే చేయవచ్చని చెబుతున్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా సింహభాగం ఆస్తుల క్రయవిక్రయాల(సేల్‌డీడ్ల)కు సంబంధించి ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను చూసినా కనీసం డజనుకు పైగా... పాతిక పేపర్ల వరకూ ఉంటుంది. ఆస్తుల విక్రయదారుల అనువంశికతమూలాలను బట్టి పేజీల సంఖ్య పెరుగుతూ, తగ్గుతూ వస్తుంటుంది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను ఎవరైనా చేసుకోవచ్చు. కానీ, వీటిని ఏవిధంగా రాయాలో తెలియక దస్తావేజు లేఖరుల మీదనే ప్రజలు ఆధారపడుతున్నారు. దస్తావేజు లేఖరులు డబ్బులు ఎక్కువగా సంపాదించటానికి అవసరం ఉన్నా లేకపోయినా.. పుంఖాల కొద్దీ డాక్యుమెంట్లను ఉపయోగిస్తారు. వీటిని తీసుకువెళ్ళి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవటం వల్ల యథాతథంగా డాక్యుమెంట్లను తయారు చేయాల్సివస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖలో అన్ని పేజీలను కంప్యూటర్‌లోకి అప్‌లోడ్ చేయటం కష్టంగా ఉంటోంది. సర్వర్‌పై మోయలేని భారం పడుతోంది. ఇటీవల కాలంలో తరచూ సర్వర్‌లు మొరాయించటం వల్ల రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు కూడా ఇబ్బందిగా ఉంటోంది. పైగా ఇవే డాక్యుమెంట్లను ప్రింట్‌చేసి ఇవ్వటం కూడా రిజిస్ట్రేషన్ శాఖకు పనిభారంగా మారుతోంది. ఇటీవల రిజిస్ట్రేషన్ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఎవరి డాక్యుమెంట్‌ను వారే చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇది చాలా తేలిగ్గా ఉంటుంది. ఎవరైనా దీనిని తేలిగ్గా చేసుకునే అవకాశం ఉంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌కు లాగిన్ అయితే 'ప్రిపేర్ యువర్ ఓన్ డాక్యుమెంట్' అన్న ఆప్షన్ ఉంది. దీనిని క్లిక్‌చేసి మీ ఆధార్ నెంబర్‌ను ఎంటర్‌చేసి, అందులో ఉన్న ఆప్షన్స్‌ను పూర్తిచేస్తే డాక్యుమెంట్ రెడీ అవుతుంది. అమ్మేవారు, కొనేవారు ఇదే పద్ధతిని అవలంబిస్తే పట్టుమని పది నిమిషాల్లో డాక్యుమెంట్ పూర్తిచేయవచ్చు. దీనికి రాసేదేమీ ఉండదు. కంప్యూటర్‌లో ఏమి వివరాలు అడిగితే వాటిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. ఈ విధానాన్ని ఇప్పటి వరకు ఎవరూ పెద్దగా ఉపయోగించుకున్నది లేదు. ఇప్పటికీ డాక్యుమెంట్ రైటర్లే కీలకపాత్ర పోషిస్తున్నారు.

సేల్ డీడ్ల తర్వాత గిఫ్ట్‌డీడ్స్, పార్టిషన్ డీడ్స్, అగ్రిమెంట్- లీజ్ డీడ్స్ వంటివి జరుగుతుంటాయి. వీటి విషయంలో మరీ ఎక్కువగా దస్తావేజులు ఉంటున్నాయి. ఉదాహరణకు 'అగ్రిమెంట్ - లీజ్ డీడ్స్' విషయానికి వద్దాం. ఒక కంపెనీ లీజుకు ఇవ్వటం, అద్దెకు ఇవ్వటానికి సంబంధించి 50 పేజీలకు పైగా దస్తావేజులు తయారుచేయిస్తున్నారు. కంపెనీ చట్టాలు, లీజు చట్టాలు వగైరావన్నీ ఉపోద్ఘాతాలతో సహా వివరిస్తూ ... పేజీల కొద్దీ డాక్యుమెంట్లను తయారుచేయిస్తున్నారు. అగ్రిమెంట్ పటిష్టంగా ఉండాలంటే చట్టాల ఉదాహరణలతో కూడిన పేజీలు ఎక్కువగా ఉండాలన్నది డీడ్స్ చేయించుకునే వారి ఆలోచనగా ఉంటుంది. వాస్తవానికి ఇలాంటి డీడ్లకు ఫలానా చట్టానికి సంబంధించిన నిబంధనల ప్రకారం అంటే సరిపోతుంది. ఆ ఉపోద్ఘాతాన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో పొందుపరచటం వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదు.



సన్మాన కార్యక్రమ సమన్వయకర్తగా ఆనందబాబు

- మంత్రి కామినేనితో కలిసి ఏర్పాట్లు పరిశీలన

తుళ్లూరు: ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుని రాష్ట్రప్రభుత్వం వెలగపూడి సచివాలయం వద్ద ఈ నెల 26 సన్మానించనున్న విషయం విదితమే. సన్మాన కార్యక్రమ సమన్వయకర్తగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబును ప్రభుత్వం నియమించింది. ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సన్మాన కార్యక్రమానికి ఐదు వేల మంది ప్రజలు హాజరవుతారని ఏర్పాట్లు చేస్తున్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు. బుధవారం మంత్రులు నక్కా ఆనందబాబు, కామినేని శ్రీనివాస్, గుంటూరు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హెలీప్యాడ్ ప్రాంతంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

తెనాలి రూరల్: ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈ నెల 26న తెనాలి రానున్న సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డులో హెలీప్యాడ్ ఏర్పాటుచేస్తున్న ప్రాంతంలో బుధవారం బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు. మార్కెట్‌యార్డులో రెండు హెలిప్యాడ్‌లు సిద్ధంచేస్తున్న ప్రాంతంలో డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది నిశితంగా తనిఖీలు నిర్వహించారు. హెలిప్యాడ్ ఏర్పాటుచేసే ప్రాంతాలను ఆర్అండ్‌బీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లతో చిప్స్‌పై నీళ్ల చల్లి రోడ్డు రోలర్ తిప్పుతున్నారు. చావాస్ గ్రాండ్‌లో జరిగే సభలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననుండడంతో ఆ రోడ్డుకు మహర్దశ పట్టింది.

ఉపాధి పనులు లేక వలస వెళ్తున్నాం

- జేసీకి రేగుల్లంక గ్రామస్థుల మొర

అవనిగడ్డ రూరల్: ఉపాధిహామీ పనులు లేక తాము పామర్రు వైపుకు పనుల కోసం వలస వెళ్తున్నట్లు పలువురు గ్రామస్థులు జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు దృష్టికి బుధవారం రాత్రి తీసుకొచ్చారు. పల్లె నిద్రలో భాగంగా మండల పరిధిలోని రేగుల్లంక గ్రామంలో గ్రామస్థులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆరోగ్యకేంద్రం పనితీరుపై ఆరా తీయగా,. తమకు సేవలు అందటం లేదని జేసీకి మహిళలు విన్నవించారు. చంద్రన్న బీమా ఎంత మంది కట్టారని జేసీ ప్రశ్నించారు. దానికి స్పందించిన గ్రామస్థులు తెలుగుదేశం పార్టీకి కట్టామని సమాధానం చెప్పటంతో సమావేశంలో ఉన్న ఏపీఎం చంద్రశేఖర్‌పై ఒకింత కోపగించుకున్నారు. చంద్రన్న బీమా గురించి పూర్తి వివరాలను చెప్పమని ఆదేశించటంతో చంద్రశేఖర్ పథకం గురించి పూర్తిస్థాయిలో వివరించారు. పాఠశాల పనితీరుపై ప్రశ్నిస్తూ ఉపాధ్యాయులు విద్య బోధించటం, సమయపాలన పాటించటంపై అడుగగా, వ్యతిరేక సమాధానం మాత్రం రాలేదు. విజయభాస్కర కో-ఆపరేటివ్ సొసైటీ భూములు తాము సాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సొసైటీకి చెందిన పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రేగుల్లంక కాలిబాట వంతెన నిర్మాణం జరగటం లేదని, రహదారి నిర్మాణానికి వినియోగించే మెటీరియల్ నాసిరకంగా ఉందని, దీంతో కాంట్రాక్టర్ రహదారి నిర్మాణాన్ని నిలిపివేశారని గ్రామస్థులు జేసీకి విన్నవించారు. ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జేసీ ఆదేశించారు. తొలుత పాతకోట నుంచి పాదయాత్రగా బయలుదేరి రేగుల్లంకకు చేరారు. గ్రామసభలో ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఆసియానాయక్, ఎంపీడీవో సునీతాశర్మ సిబ్బంది పాల్గొన్నారు.



డీఎంఆర్‌సీతో తెగతెంపులు!

లైట్ రైల్.. సెట్ !!

● డీపీఆర్ రూపకల్పనకు నూతన సంస్థ కోసం టెండర్లు
● నాలుగు నెలలే గడువు
● ప్రస్తుత కారిడార్లతోపాటు పొడిగింపునకు నిర్దేశం
● ఎయిర్ పోర్టు, జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు..
● ఇండియా, జర్మనీలలో పేపర్ నోటిఫికేషన్
● జర్మనీ ఆర్థిక సంస్థ సహకారంతో ముందుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) నగరంలో మీడియం మెట్రో ప్రాజెక్టు స్థానంలో లైట్ మెట్రో రైల్‌ప్రాజెక్టు వైపు ప్రభుత్వం ఆసక్తి చూపిస్తుండటంతో ఇప్పటివరకు మెట్రో ప్రాజెక్టుకు సలహాదారుగా ఉన్న ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ)తో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) తెగతెంపులు చేసుకుంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఇతర కన్సల్‌టెంట్‌ను నియమించుకోవటానికి బుధవారం టెండర్లను పిలిచింది. లైట్ రైల్ ప్రాజెక్టును చేపట్టడానికి తక్షణం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉండటంతో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగంలోకి దిగింది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు డీపీఆర్ రూపకల్పన చేయటానికి కన్సల్టెన్సీ సంస్థను ఎంపికచేసేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. టెండర్ నోటిఫికేషన్‌ను ఏఎంఆర్‌సీ వెబ్‌పోర్టల్‌లో పొందుపరిచారు. నాలుగురోజుల్లో అధికారికంగా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. విజయవాడ నగరానికి లైట్ రైల్ ప్రాజెక్టును ఎంపిక చేయటంతో మీడియం మెట్రో బాధ్యతల నుంచి వైదొలగటం జరిగింది. మీడియం మెట్రోకు డీపీఆర్‌ను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్(డీఎంఆర్‌సీ)రూపొందించింది. లైట్ రైల్‌కు డీపీఆర్‌ను డీఎంఆర్‌సీ కాకుండా మరో సంస్థతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించటంతోనే మళ్లీ కొత్తగా టెండర్లు పిలవాల్సి వచ్చింది.

లైట్ రైల్ ప్రాజెక్టు డీపీఆర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న కన్సల్‌టెంట్లతో పాటు జర్మనీ దేశంలో కూడా పేపర్ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. లైట్ రైల్ ప్రాజెక్టును జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ సంస్థ సహకారంతో చేపడుతున్న నేపథ్యంలో, ఆ సంస్థ సూచించిన మార్గదర్శకాల ప్రకారమే టెండర్ల ప్రక్రియను రూపొందించింది. ఒకరకంగా ఏఎంఆర్‌సీ గ్లోబల్ టెండర్లను పిలిచింది. ఇంతకుముందు మీడియం మెట్రో ప్రాజెక్టు బందరు, ఏలూరు రోడ్లలో 27 కిలోమీటర్ల పరిధిలో పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు సెంటర్, రైల్వే స్టేషన్ నుంచి నిడమానూరు సెంటర్ వరకు నిర్దేశించిన సంగతి తెలిసిందే. తాజాగా లైట్ రైల్ కారిడార్‌లో ఈ కారిడార్ నిడివి మరింత పెరగబోతోంది. ప్రస్తుత కారిడార్లతోపాటు అంతర్గతంగా ఫీజుబిలిటీ ఉన్న రూట్లకు సంబంధించి కూడా ఏఎంఆర్‌సీ నివేదిక కోరింది. లైట్ రైల్ ప్రాజెక్టును విజయవాడ నుంచి ఎయిర్‌పోర్టు వరకు, అలాగే జక్కంపూడి, కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు లైట్ రైల్ కారిడార్లకు అవకాశం ఉన్న మార్గాలను అధ్యయనంచేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కోరింది. మీడియం మెట్రో ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా చేపడుతున్న లైట్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత 27 కిలోమీటర్లే కాకుండా వీటికి క్రాస్ అయ్యేలా కూడా ఫీజిబిలిటీ ఉంటే తగిన ప్రతిపాదనలను అందించాల్సిందిగా సూచించింది. ఎయిర్‌పోర్టు వరకు పొడిగిస్తూ డీపీఆర్ కోరటంతో నిడమానూరు రైతులకు పెద్ద ఊరట లభించినట్టు అవుతుంది. నగర వాయువ్య దిశన ఉన్న జక్కంపూడికి కూడా లైట్‌రైల్ ప్రాజెక్టు కారిడార్‌ను ప్రతిపాదించటంతో ర్యాపిడ్ గ్రోత్ ప్రాంతానికి కనెక్టివిటీ ఇస్తున్నట్టుగా భావించాల్సివస్తోంది. జక్కంపూడిని ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాంతానికి మార్గం కల్పించటం విశేషం! తాడేపల్లి సమీపంలోని కృష్ణా కెనాల్ జంక్షన్ వరకు కారిడార్‌ను పొడిగిస్తూ నివేదిక కోరటం వెనుక చూస్తే.. రానున్న రోజుల్లో అమరావతి రాజధానికి కూడా అనుసంధానం చేసేలా ముందుగానే డీపీఆర్ కోరటం జరిగింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో భాగంగా ఫీజుబిలిటీ ఉన్న రోడ్లు, రూట్ అలైన్‌మెంట్స్ , భూ ప్రతిపాదనలు, లైట్ రైల్ స్టేషన్స్, ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్స్, మెయింటెనెన్స్ డిపోలు, ప్రభుత్వం ద్వారా సేకరించాల్సిన భూములు, రోలింగ్ స్టాక్‌కు అంచనాలు రూపొందించడం, పర్యావరణ అనుమతులు, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్, ఫైనాన్షియల్ ఎకనమిక్ వయబిలిటీ (ఎఫ్‌ఐఆర్‌ఆర్, ఈఐఆర్‌ఆర్) వంటివన్నీ కన్సల్‌టెంట్ సంస్థ రూపొందించి అందచేయాల్సి ఉంటుంది.

నాలుగు నెలలే గడువు

డీ పీఆర్ రూపకల్పనకు కన్సల్‌టెంట్ సంస్థకు నాలుగు నెలల స్వల్ప గడువును మాత్రమే ఏఎంఆర్‌సీ నిర్దేశించింది. ఇంకా ఎక్కువ కాలం నిర్దేశిస్తే కాలహరణం జరుగుతుందన్న ఉద్దేశంతో డీ పీఆర్‌కు తక్కువ సమయాన్ని నిర్దేశించింది. డీపీఆర్ చేతికి అందగానే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి .. దానికి ఆమోదముద్ర వేసి వెంటనే ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో టెండర్లను పిలవనుంది.

ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్వహణ

ఇటీవల కేంద్రప్రభుత్వం నూతన మెట్రోపాలసీని రూపొందించింది. ఈ పాలసీలో భాగంగా విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టును కచ్చితంగా పీపీపీ విధానంలో చేపట్టాల్సివుంటుంది. మెట్రో స్థానంలో లైట్‌రైల్ ప్రాజెక్టు వైపు ప్రభుత్వం దృష్టిసారించిన నేపథ్యంలో, ఇది కూడా తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు కాబట్టి పీపీపీ విధానంలో ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇన్నోవేటివ్ పీపీపీకి పచ్చజెండా ఊపింది. ఈ విధానంలో సివిల్ నిర్మాణాలను రాష్ట్రప్రభుత్వం చేపట్టి... ఆపరేషన్స్ నిర్వహణను మాత్రం ప్రైవేటు సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.



సుబాబుల్ సమస్యలపై అధ్యయనం

● మూడు జిల్లాల రైతులతో స్టడీటూర్
● రాజమండ్రి ఆంధ్రాపేపర్ మిల్స్ సందర్శన

నందిగామ: సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమల స్టడీ టూర్ చేపట్టింది. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చొరవతో కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన రైతుప్రతినిధులు, ఏఎంసీ చైర్మన్‌లు, అధికారులతో కమిటీని ఏర్పాటుచేసింది. కొనుగోళ్లు మందగించడానికి, కంపెనీలు ధర తగ్గించడానికి గల కారణాలపై అధ్యయనం చేసేందుకు టూర్ ఏర్పాటుచేసింది. విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం జేడీలతో పాటు కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మల్లెల గాంధీ బుధవారం రాజమండ్రిలోని ఆంధ్రాపేపర్ మిల్స్ (ఏపీపీఎం)ను సందర్శించారు. పరిశ్రమను సందర్శించిన బృందం మెటీరియల్ ఇన్‌చార్జి శ్రీవాత్సవ్‌ను కలసి చర్చలు జరిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కర్ర ఎందుకు కొనుగోలు చేయడం లేదని, ఏప ప్రాంతాల నుంచి పరిశ్రమకు కర్ర సరఫరా అవుతుందని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన శ్రీవాత్సవ్ మాట్లాడుతూ, సరఫరా ఎక్కువగా ఉందని, డిమాండ్ తక్కువగా ఉందని చెప్పారు. గతంలో 13పరిశ్రమలు ఉన్నాయని, ప్రస్తుతం మూడు పరిశ్రమలు మాత్రమే పనిచేస్తున్నందున ఈ పరిస్థితి తలెత్తిందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులతో సమావేశం ఏర్పాటుచేస్తే తమ బాధలు కూడా చెప్పుకుంటామని ఆయన చెప్పినట్లు తెలిసింది.

డిమాండ్ తగ్గడమే కారణమా?

డిమాండ్ తగ్గి, సప్లై పెరిగిందని పేపర్ కంపెనీలు చెపుతున్న వాదన సమర్థనీయం కాదు. కేవలం ఇటీవల విడుదలైన 143, 410 జీవోలను ఆసరా చేసుకొని పేపర్ కంపెనీలు రైతులతో ఆటలాడుతున్నాయి. విశాఖ, అనకాపల్లి, విజయనగరం ప్రాంతాల నుంచి విచ్చలవిడిగా నరుగుడు కర్రను యార్డులతో సంబంధం లేకుండా, ఎటువంటి సెస్ చెల్లించకుండా కంపెనీలు దిగుమతి చేసుకుంటున్నాయి. ఇటీవల తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపిన పోలవరం ముంపు మండలాలతోపాటు అశ్వారావుపేట తదితర ప్రాంతాల నుంచి వెదురు కర్రను దిగుమతి చేసుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం వల్ల కంపెనీలు సుబాబుల్ రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రభుత్వం వీటిపై నియంత్రణ పెట్టి యార్డుల ద్వారా క్రయవిక్రయాలు జరిపితే కంపెనీలు దారికి వస్తాయి.

పాలకుల్లో సమన్వయ లోపం

సుబాబుల్ క్రయవిక్రయాల విషయంలో ప్రభుత్వంలోని పెద్దల మధ్య సమన్వయం కొరవడింది. ప్రతిపక్షంలో ఉన్న నాటి నుంచి ప్రస్తుత మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఒంటిరి పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం కూడా ఆయన పరిస్థితి అదే తీరున ఉంది. సుబాబుల్ రైతుల కష్టాల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న ఆయన పలుమార్లు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ఆయన చేపట్టిన చర్యలకు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు సహకారం ఇవ్వడం లేదు. స్థానిక వ్యాపారులు, కంపెనీల ఒత్తిడిమేరకు ఆ జిల్లాల ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. వారి ఒత్తిడి వల్లనే జీవో నెంబర్ 143, 410 విడుదలైనట్లు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులంతా ఒక్కతాటిపైకి వచ్చి సుబాబుల్ రైతులకు అండగా నిలవాల్సి ఉంది.

కంపెనీలకు తప్పదు భారీ మూల్యం

గతంలో దళారుల సహకారంతో సుబాబుల్ రైతులను పేపర్ కంపెనీలు దారుణంగా దోచుకున్నాయి. విసుగు చెందిన రైతులు పంటసాగును నిలిపివేశారు. దీంతో పేపర్ కంపెనీలకు ముడిసరుకు కొరత ఏర్పడడంతో ధర గణనీయంగా పెంచాల్సి వచ్చింది. టన్ను రూ.1600 ఉన్న ధర ఒక్కసారిగా రూ.4400 చేరింది. ప్రస్తుతం కూడా కంపెనీలు డిమాండ్, సప్లై పేరుతో కొత్త నాటకాలకు తెరతీసింది. తిరిగి రైతులు విసుగుచెందే పరిస్థితి దాపురించింది. తిరిగి సాగు నిలిపివేస్తే కంపెనీలు భారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. కంపెనీలు కూడా సానుకూల దృక్పథంతో ఆలోచించి రైతులకు గిట్టుబాటు ధర అందిస్తే ఇటు రైతులు, అటు పరిశ్రమలు ఇబ్బంది పడకుండా ఉంటాయి.



ఏపీపీఎం కంపెనీ మేనేజర్‌తో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రతినిధులు



బహిరంగ రహితంగా...

- జిల్లాలో 789 గ్రామాల్లో సంపూర్ణ మరుగుదొడ్లు
- 181లో ముమ్మరంగా నిర్మాణం
- 15 మండలాల్లో 254 గ్రామాల్లో 80 నుంచి 90 శాతం
- బ్యాలెన్స్‌కు నిధులు శాంక్షన్‌తో పరుగులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

చైతన్యానికి జిల్లా మారుపేరుగా నిలుస్తోంది. అతి సామాన్యంగా చూసే మరుగుదొడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటా ఉండాలనే కల సాకారం కాబోతోంది. ఇన్నాళ్లూ బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం ఉండేది. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే స్థోమత లేకో, ఆరోగ్యం పట్ల, మరుగుదొడ్డి పట్ల అవగాహన లేకో ప్రజలు కాలకృత్యాల (బహిర్భూమి)ను బహిరంగ ప్రదేశాల్లో తీర్చుకునే వారు. పట్టణాల కంటే గ్రామాల్లో సామాజిక చైతన్యం తక్కువగా ఉండడం వల్ల ఆ ప్రాంతాల్లో లక్షల సంఖ్యలో బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన జరుపుతున్నారు. వ్యక్తిగత శుభ్రత లేకపోవడం వల్ల సంభవించే వ్యాధులకు వేల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయడం జిల్లా ప్రజల ప్రగతికి అడ్డుగోడలుగా మారాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్'కు శ్రీకారం చుట్టింది. తర్వాత క్రమంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలన్న ఉద్దేశంతో వ్యక్తిగత మరుగుదొడ్ల పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో 970 పంచాయతీలుండగా, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి కల్పించాలన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం అడుగులు వేసింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 789 పంచాయతీల్లో యుద్ధ ప్రాతిపదికన ప్రతి ఇంటికీ మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. మిగిలిన 181 పంచాయతీలకు కలెక్టర్ లక్ష్మీకాంతం శాంక్షన్ ఆర్డర్ ఇచ్చారు. వాటి పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. జిల్లాను అక్టోబరు రెండో తేదీ నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించాల్సి ఉండగా, సెప్టెంబరులోనే ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సకాలంలో నిధులు సమకూర్చడమే మలుపు

వ్యక్తిగత మరుగుదొడ్లకు బాలారిష్టాలు కూడా ఎదురయ్యాయి. మొదట్లో యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించినా. బిల్లు చెల్లింపుల్లో జరిగిన జాప్యం వల్ల సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఆ దృష్ట్యా కలెక్టర్ లక్ష్మీకాంతం పరిస్థితిని ఆరాతీశారు. ముందుగా అన్నింటికీ ఒక్కసారిగా శాంక్షన్ ఆర్డరిచ్చారు. శాంక్షన్ కాగానే నిర్మించుకోవడానికి వీలుగా సగం భాగం నిధులు కేటాయించారు. పను లు ఏవిధంగా సాగుతున్నాయన్న దాని పై ఎప్పటికప్పుడు ఆయన స్వీయ పర్యవేక్షణ జరిపారు. పనులు పూర్తికాగానే మిగిలిన వాటికి వెంటనే నిధులు సర్దుబాటు చేశారు. దీంతో 191 గ్రామాల్లో ముమ్మరంగా పనులు గ్రౌండింగ్ అయ్యా యి. ఈ వారం నాటికి దాదాపు తుది దశకు చేరుకోగా, వచ్చేనెల మొదటి వారానికి పురోగతి సాధించినట్టవు తుంది.

ఏడు మండలాల్లో నూటికి నూరు శాతం

జిల్లాలోని ఆగిరిపల్లి, గుడివాడ, జగ్గయ్యపేట, కలిదిండి, కంకిపాడు, పెనమలూరు, విజయవాడ రూరల్ మొత్తం ఏడు మండలాలు వ్యక్తిగత మరుగుదొడ్ల కల్పనలో నూటికి నూరు శాతం లక్ష్యాన్ని అధిగమించి అగ్రస్థానంలో నిలిచాయి. ఈ మండలాల్లో మొత్తం 130 గ్రామాలున్నాయి. ప్రతీ గ్రామం బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించారు. ఆగిరిపల్లిలో 25, గుడివాడలో 21, జగ్గయ్యపేటలో 17, కంకిపాడులో 20, పెనమలూరులో 10, విజయవాడ రూరల్ మండలంలో 14 గ్రామాల్లో సంపూర్ణ వ్యక్తిగత మరుగుదొడ్ల కార్యక్రమం అమలైంది. మొత్తం 130 గ్రామాల ప్రజలు నూటికి నూరు శాతం బయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగిస్తున్నారు.

వినియోగంలోకి తేవడమే లక్ష్యం

గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి కల్పించాలన్న లక్ష్యంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జిల్లా యంత్రాంగం వాటిని అలంకార ప్రాయంగా కాకుండా ప్రజలు వినియోగించుకునేలా చేయాలన్న దిశగా అడుగులు వేస్తోంది. గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటించగానే అధికారులు పరిశీలిస్తారు. వ్యక్తిగత మరుగుదొడ్డిని తప్పనిసరిగా వినియోగించాలని వాటిని నిర్మించుకున్న వారి వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. వినియోగంలోకి రానివి ఉంటే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అవి వినియోగంలోకి వచ్చిన తరువాతే ఆ గ్రామాన్ని ఓడీఎఫ్‌గా ప్రకటిస్తున్నారు.



సెప్టెంబరులోనే ఓడీఎఫ్‌గా ప్రకటిస్తాం
కలెక్టర్ లక్ష్మీకాంతం

వ్యక్తిగత మరుగుదొడ్లను జిల్లాలో సంపూర్ణంగా సాకారం చేయడానికి కొద్ది దూరంలోనే ఉన్నాం. ఇది ఆనందించదగ్గ విషయం. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు రెండో తేదీ నాటికి జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించాలని నిర్దేశించింది. మన కంటే ముందుగా పశ్చిమ గోదావరి జిల్లాను సెప్టెంబరులోనే ప్రకటించాలని ప్రభుత్వం నిర్దేశించింది. మనం కూడా సెప్టెంబరు నెలాఖరు కు జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. త్వరలోనే జిల్లాను సంపూర్ణ ఓడీఎఫ్‌గా ప్రకటించబోతున్నాం.

మనకు ఎంసీఐ ఉంది...

- పీఎంపీ, ఆర్‌ఎంపీలకు ఏముంది
- కమ్యూనిటీ వైద్యులుగా నియమించడం తగదు
- ధ్వజమెత్తిన ఐఎంఏ వైద్యులు



ఐఎంఏ హాలులో సమావేశమైన వైద్యులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : పీఎంపీ, ఆర్‌ఎంపీలకు చట్టబద్ధం కల్పిస్తూ, కమ్యూనిటీ వైద్యులుగా నియమించడానికి ప్రభుత్వం చేస్తున్న యత్నాలను తిప్పికొట్టేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైద్యులు సమాయత్తమయ్యారు. వాటిపై కోర్టులో సవాల్ చేయడంతోపాటు, అవసరమైతే అందోళనకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. ఐఎంఏ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అత్యవసరంగా అందుబాటులో ఉన్న వైద్యులతో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యులు అందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ చర్యను వ్యతిరేకించారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) అనేది వైద్య విద్యలో ప్రామాణికాలను పాటిస్తుందని, ఎంబీబీఎస్ చదివిన తరువాత అన్ని అర్హతలు ఉన్నట్లయితే వైద్యుడిగా ప్రాక్టీస్ చేయదలచిన వారు ఎంసీఐలో రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ఏవిధమైన వైద్యార్హతలున్నాయని రిజిస్టర్ చేయించుకుంటారని ప్రశ్నించారు. వారికి చట్టబద్ధత లేదని, పైగా గుర్తింపు కూడా లేదని పేర్కొన్నారు. అటువంటి వారిని ప్రభుత్వం ఎలా పరిగణలోకి తీసుకుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, ఇప్పుడు ఉదాసీనత చూపిస్తే రానున్నరోజుల్లో వైద్యవృత్తికి తీవ్ర విఘాతం కలుగుతుందని హెచ్చరించారు. సమావేశానికి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు గంగాధర్ అధ్యక్షత వహించారు. ప్రెసిడెంట్ ఎలక్ట్ విజయశేఖర్, డాక్టర్లు సమరం, కేశవరావు బాబు, కరుణామూర్తి, అనిల్, ప్రసన్న, రవీంద్రనాథ్, రామ్‌ప్రసాద్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం హామీపై ఆర్‌ఎంపీ, పీఎంపీల హర్షం

వన్‌టౌన్ : రాష్ట్రంలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఫెడరేషన్ ఆఫ్ యక్స్‌పీరియన్స్‌డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.ఎస్.పట్నాయక్ సీఎం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఇతర ముఖ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాతబస్తీ భవన్నారాయణ వీధిలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని 65వేల ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు పని చేస్తున్నారన్నారని,వారు నలభై ఏళ్ల నుంచి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారి సమస్యలకు సీఎం స్పందించి చట్ట బద్ధత కల్పించడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో అసోసియేషన్ నేతలు ఎం.శ్రీనివాసరావు, సిహెచ్.శివరామ్‌కుమార్, సిహెచ్.మల్లేశ్వరరావు, ఎం.రాజారెడ్డి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ప్రణాళిక ప్రకారం గృహ నిర్మాణాలు వేగవంతం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శికి వివరించిన కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణాలు జిల్లాలో ప్రణాళికాబద్ధంగా పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దినేష్‌కుమార్‌కు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వివరించారు. జిల్లా గృహ నిర్మాణాల పగ్రతిపై బుధవారం క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణంలో నిర్దేశించిన లక్ష్యాలను ఆగస్టు 31 నాటికి పూర్తి చేసేవిధం గా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాటితోపాటు అంగన్‌వాడీ భవన నిర్మాణాలపై జిల్లాలో అనుసరిస్తున్న అంశాలను కూడా వివరించారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవోలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల పంపిణీ

విజయవాడ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా పర్యావరణ పరిక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు పర్యావరణ మానవ సమాజ భద్రత బాధ్యత ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం నుంచి స్వరాజ్ మైదాన్ పక్కన రైతుబజార్ సమీపంలో పంపిణీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలిపారు. విగ్రహాల పంపిణీకి నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, రాష్ట్ర ఎన్జీవోల అధ్యక్షుడు అశోక్‌బాబు, పశ్చిమ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, అభయ హ్యూమన్ సర్వీస్ సొసైటీ, విజన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.



టంగుటూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆదర్శప్రాయుడు టంగుటూరి : కలెక్టర్

విజయవాడ : టంగుటూరి ప్రకాశం ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. ఆయన జయంతిని క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని మాంటిస్సోరీ, బిషప్ హజరయ్య పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దేశం కోసం బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి అని, ఆయన ఆశయసాధనకు విద్యార్థులు కృషి చేయాలన్నారు.

ఆంధ్రరత్న భవన్‌లో...

టంగుటూరి ఆశయసాధనలో నేటితరం యువత భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ నరగ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు.

ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రిగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా టంగుటూరి అందించిన సేవలు యువతకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా నేటి తరం యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల రాజేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.

పాత బియ్యం అన్నమే కావాలి...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న అమృత హస్తం అమలులో జిల్లా టాప్‌లో నిలిచింది. అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇటీవల ఈ పథకం అమలుపై సర్వే చేసింది. దీనిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం చేస్తున్న చాలా మంది బాలింతలు, గర్భిణులు పాత బియ్యం అన్నమే తమకు కావాలని అభిప్రాయపడ్డారు. ఆ సర్వే వివరాలు ఏమిటో తెలుసుకుందాం ...

- ప్రభుత్వ సర్వేలో వెల్లడి
- అన్న అమృతహస్తంలో జిల్లా టాప్
- వసతుల కల్పనకు చర్యలు


అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న బాలింతలు, గర్భిణులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ

జిల్లాలో ప్రతిరోజూ 54,680 మంది బాలింతలు అంగన్‌వాడీ కేందాల్లో భోజనం చేస్తున్నారు. వీరిలో 2158 మందిని కొత్తబియ్యం అన్నం కావాలా? పాతబియ్యం అన్నం కావాలా అని ప్రశ్నిస్తే 77 శాతం మంది పాత బియ్యమే కావాలని,. 23 శాతం మంది కొత్త బియ్యం అన్నం కావాలని కోరారు. 4,616 మందిని సదుపాయాలపై ప్రశ్నిస్తే 88 శాతం మంది బాగున్నాయని, 12 శాతం మంది బాగాలేవని సమాధానమిచ్చారు.

భోజనం నాణ్యతపై

భోజనం నాణ్యతపై 10,179 మందిని ప్రశ్నిస్తే బాగా ఉందని 74 శాతం , ఫరవాలేదని 19 శాతం , సరిగా లేదని 7 శాతం మంది సమాధానమిచ్చారు. అంగన్‌వాడీలకు వచ్చి భోజనాలు చేయలేమని, సరుకులు ఇంటికి పంపించాలని చాలా మంది కోరారు. ఇందుకు సంబంధించి 3,733 మందిని ప్రశ్నిస్తే 59 శాతం మంది ఇంటికి సరుకులు పంపాలని, 41 శాతం అవసరం లేదని సమాధానమిచ్చారు. ప్రస్తుతం అంగన్‌వాడీల్లో పాతబియ్యంతో అన్నం పెడుతున్నారా? కొత్త బియ్యంతో అన్నం పెడుతున్నారా అని 1,861 మందిని ప్రశ్నిస్తే వారిలో 59 శాతం మంది పాతబియ్యంతోనే వండి పెడుతున్నారని, 41 శాతం మంది కొత్త బియ్యంతో పెడుతున్నారని చెప్పారు. అన్నం, పప్పు, పాలు, గుడ్లు బదులుగా ఇంకా ఏమైనా కావాలని కోరుకుంటున్నారా అని 2,870 మందిని ప్రశ్నించారు. వారిలో 60 శాతం ఇప్పుడు ఇస్తున్న ఆహారమే బాగుందని చెప్పారు. 38 శాతం మంది రాగులు, పళ్ళు, ఆకుకూరలు కావాలని కోరారు. మరో మూడు శాతం మంది ఇతరత్రా ఫలాలు కావాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం పెట్టడం సౌకర్యంగా ఉందా అని 4,038 మందిని ప్రశ్నించారు. వీరిలో 87 శాతం అంగన్‌వాడీల్లోనే సౌకర్యంగా ఉందన్నారు. 13 శాతం మంది లేదని బదులిచ్చారు. ఎందుకు సౌకర్యంగా లేదని 634 మందిని ప్రశ్నిస్తే వారిలో 61 శాతం అంగన్‌వాడీ కేంద్రం దూరంగా ఉందని, 12 శాతం వసతులు సరిగా లేవని, 27 శాతం మంది భోజనం బాగా లేదని బదులిచ్చారు. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా కూడా అన్న అమృతహస్తం పథకం బాగానే ఉందన్న సమాధానం వచ్చింది. మిగతా జిల్లాల్లో కంటే ఇక్కడే వసతులు బాగున్నాయని చెప్పుకొచ్చారు.

సర్వే బాగుందని రావడం ఆనందంగా ఉంది

ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో జిల్లాలో ఈ పథకం బాగా అమలవుతుందని సమాధానాలు రావడం సంతృప్తిగా వుంది.. ఇంకా మెరుగైన చర్యలు తీసుకుంటాం అంగన్‌వాడీల్లో బాలింతలు, గర్భిణులు కూర్చుని భోజనం చేయడానికి కుర్చీలు , బల్లలు, పళ్లేలు వంటివి కొనుగోలు చేయడానికి జిల్లా పంచాయతీ అధికారి ప్రతి అంగన్‌వాడీకి రూ 5000 కేటాయిస్తున్నారు. ప్రతి పంచాయతీలో పది సెంట్లలో న్యూట్రిగార్డెన్ పేరిట కూరగాయల పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. దీనికి ఉద్యాశాఖ విత్తనాలను సబ్సిడీతో ఇస్తుంది. మిగతా ఖరీదును కలెక్టర్ భరిస్తానన్నారు. అన్న అమృత హస్తం పథకం మరింతగా అన్ని వసతులతో అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం

కృష్ణకుమారి (ఐసీడీఎస్ పీడీ)

కేర్ సెంటర్లు

- జాతీయ రహదారులపై ఏర్పాటు
- మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి



డ్రైవర్లకు సర్టిఫికెట్లను అందజేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

బెంజ్‌సర్కిల్ : జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా త్వరలో కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం అంపాపురంలో నిర్వహిస్తున్న మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో భారీ వాహనాల డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన డ్రైవర్లకు లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు.

ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఉన్న అన్ని ఆసుపత్రులను ట్రామాకేర్ సెంటర్లగా అభివృద్ధి చేసి ఆర్థోపెడిక్ చికిత్స చేసే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. రెప్పపాటులో జరిగే ప్రమాదాల వల్ల మనిషి జీవితానికి తీరని నష్టం వాటిల్లడంతోపాటు ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. లారీ యజమానుల సంఘం సీనియర్ నాయకులు పి.వి.ఎస్, ప్రసాదరావు, అడుసుమిల్లి జితేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్రాలో ఉద్యోగ మేళా

- అనూహ్య స్పందన
- దరఖాస్తు చేసుకున్నవారు 3888
- నియామక పత్రాలు అందుకున్న వారు 1300 మంది


ఉద్యోగ రథం సెంటర్ వద్ద దరఖాస్తులు అందజేస్తున్న యువతులు

జూపూడి (ఇబ్రహీంపట్నం): నిమ్రా విద్యా సంస్థల ప్రాంగణంలో జరిగిన ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిమ్రా విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం భారీ ఉద్యోగ మేళా నిర్వహించింది. మొత్తం 3888 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో 3000 వేల మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయాయరు. వారిలో 1300 మందికి నియమాక పత్రాలు జారీ చేశారు. అభ్యర్థులు తమ విద్యార్హతకు తగ్గ కంపెనీలను ఎంచుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొత్తం 35 కంపెనీలకు సంబంధించిన హెచ్‌వోడీలు నాలుగు బ్లాక్‌ల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్కిల్ డెవలప్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగరథం ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని టీఎంఐ (టాలెంట్ మేనేజ్‌మెంట్)కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీఎంఐలో రిజస్ట్రేషన్ జరిగిన తరువాత విద్యార్హతలు బట్టీ తగిన కంపెనీలకు ఉద్యోగ అవకాశాలకు కోసం కంపెనీలు నియమాక పత్రాలను పంపే విధంగా చూస్తున్నారు. ఇంటర్వ్యూల్లో తగినంత నైపుణ్యం సాధించలేక పోతే మూడునెలల పాటు నిరుద్యోగులకు నైపుణ్యా శిక్షణతరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ, ఎంపీపీ చీదిరాల ప్రసూన, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు చావ అనసూయ, వెలుగు జిల్లా అధికారి శ్రీనివాసరావులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎం చంద్రశేఖర్, నిమ్రా కళాశాల డైరెక్టర్ ఎస్డీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలంక ప్రభుత్వ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కృష్ణలంక : కృష్ణలంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా వున్న ఎకనామిక్స్, బోటనీ గౌరవ అధ్యాపక పోస్టుల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పి.రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్‌లో 50 శాతం పైగా మార్కులు పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేసి రిటైరైన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రవికుమార్ తెలిపారు. ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను స్వయంగా కాని, పోస్టుద్వారా గాని అందచేయాలని ఆయన కోరారు. 29వ తేదీ ఉదయం 11 గంటలకు పై పోస్టుల కోసం ఇంటర్వ్యూ జరుగుతుందని, 28వ తేదీ తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించరని రవికుమార్ తెలిపారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

జి.కొండూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. బీసీ రుణాలకు 241 మంది, కాపు రుణాలకు 211 మంది, మైనార్టీ రుణాలకు ఆరుగురు, కుమ్మరి-శాలివాహన రుణాలకు 28 మంది, కల్లుగీత కార్మికుల రుణాల కోసం ఇద్దరు హాజరయ్యారు. ఎంపీడీవోలక్ష్మీకుమారి, సామాజిక కార్యకర్తలు ప్రభాకరరావు, వెంకటేశ్వరరావు, పలు బ్యాంకుల ప్రతినిధులు అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు.

అవకాశాలను వినియోగించుకోండి

- సిద్ధార్థ మహిళా కళాశాలలో ఆడపిల్ల అంశంపై అవగాహన సదస్సు
- కవి, జానపద గాయకుడు గోరటి వెంకన్న ఉద్బోధ



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న జానపద కళాకారుడు గోరటి వెంకన్న



లబ్బీపేట : మహిళలు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలని కవి, జానపద కళాకారుడు గోరటి వెంకన్న అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల, ఉమెన్స్ సెల్, మాస్టర్ మైండ్ పవర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కళాశాలలో బుధవారం ఆడపిల్ల (నిర్భయంగా జీవించాలని కోరుతూ) అంశం పై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, వారు ఎంతో త్యాగశీలురని. ఝాన్సీ రుద్రమదేవిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినులు ధైర్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. సిద్ధార్థ కళాశాల విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినులు ఎంతో స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. అనంతరం ఆడపిల్ల నిర్భయంగా జీవించాలంటే ఏం చెయ్యాలి అనే అంశంపై గజల్ గాయకుడు కె.సి. రాజ్‌కృష్ణ, గాయకులు గోరటి వెంకన్న తమ కవితలు, పాటలు ద్వారా విద్యార్థులకు వివరించారు.

సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు కోటా ప్రసాదరావు, స్వదేశీ జాగరణ మంచ్ ఆంధ్రప్రదేశ్ నాయకుడు కోటా కృష్ణ భగవాన్, మాస్టర్ మైండ్ అధ్యక్షుడు కోడూరు నరేంద్రకుమార్, డాక్టర్ ఎస్. కల్పన, శైలజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో ప్రచారం

● భావితరాల ఆరోగ్యమే లక్ష్యం
● విస్తృత ప్రచారం చేస్తున్న 'ప్రయోజ్' యువ బృందం
● పర్యావరణ పరిరక్షణ అందరి కర్తవ్యమంటూ ఉద్బోధ
● నేడు బెంజ్‌సర్కిల్ కూడలిలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ

మట్టి గణపతికే పూజ

సొంత లాభం కొంత మానుకుని పొరుగువారికి తోడుపడవోయ్.. అన్న మహాకవి వాక్కులే స్ఫూర్తిగా భావితరాలకు ఆరోగ్యవంతమైన ప్రకృతి వనరులను అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పురోగమిస్తున్నారీ యువ సేవా సైనికులు. ఒకరికి మరొకరు తెలియకపోయినా ఫేస్‌బుక్ మాధ్యమం ద్వారా ఒకటై సమాజ హితానికి పాటుపడుతూ పదుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఎకో ఫ్రెండ్లీ దీపావళి కాన్సెప్ట్‌ను వెలుగులోకి తెచ్చినా, వేసవిలో పక్షులకు నీళ్లు పట్టడానికి మట్టి కుండలు పంచినా, ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన కలిగే నష్టాలపై సమరభేరి మోగించినా అంతర్లీనంగా వారు కోరుకునేది సమాజ ప్రయోజనమే. వారే ఫర్ బెటర్ టుమారో లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ప్రయోజ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

పర్యావరణ హిత పండుగపై జనజాగృతం

నగరంలోని భవానీపురానికి చెందిన మణి పోలవరపు ఆధ్వర్యంలో కేవలం నలుగురితో పురుడు పోసుకున్న ఈ స్వచ్ఛంద సంస్థలో ప్రస్తుతం 76 మందికిపైగా వలంటీర్లు పనిచేస్తున్నారు. మట్టి గణపతినే వాడాలంటూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్న ఈ సంస్థ సభ్యులు తాజాగా వినాయకచవితిని పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు. నెల రోజులుగా మట్టి గణపతినే వాడాలంటూ నగరంలో వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుంచి బెంజ్‌సర్కిల్ వద్ద సుమారు రెండు వేల మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. మట్టి గణపతిని పూజించాలని, పత్రి వాడకంలోనూ పొదుపు పాటించాలని ప్రచారం చేపట్టారు. పత్రి కోసం చెట్లకు హాని తలపెట్టవద్దని. భావితరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణాన్ని కాపాడేదిశగా ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని కోరుతోంది ప్రయోజ్ యువ సేవా వాహిని. నగరంలోని పలు కూడళ్లు, షాపింగ్‌మాల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్ల ఎదుట పర్యావరణ హిత పండుగ ఆవశ్యకతను చాటుతూ నెల రోజులుగా అవగాహన ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు. కాలనీలు, ప్రధాన కూడళ్లలో నిర్వహించే భారీ వినాయక చవితి ఉత్సవాలను సైతం మట్టి విగ్రహాలతోనే చేయాలంటూ ఆయా ప్రాంతాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. 35 ప్రాంతాల్లో మట్టి వినాయకుడితోనే ఉత్సవాలను నిర్వహించేలా ఒప్పించామని సంస్థ వ్యవస్థాపకుడు మణి పోలవరపు ఆంధ్రజ్యోతికి తెలిపారు.

పర్యావరణ సంక్షోభాలు, ప్రకృతి విపత్తులకు మానవతప్పిదాలే కారణమంటూ విద్యార్థులు, యువతను జాగృతం చేస్తున్నారు. ప్రయోజ్ వలంటీర్లు తపస్విని తాతినేని, సూర్యతేజ కొట్టె, శిరీష, శ్యామ్ మారేపల్లి, సిద్ధార్థ్ గరికపాటి, కస్తూరి అనుమోలు, డి.ఎస్.వినోద్‌కుమార్, చందు కొండపల్లి, అంజలి బుద్ధ తదితరులు నగరం వ్యాప్తంగా బృందాలుగా విడిపోయి ఇంటింటికీ తిరిగి మట్టి వినాయకుడి ప్రాశస్త్యాన్ని వివరిస్తున్నారు.

మొక్క కుదుటిలోనే నిమజ్జనం చేయాలి

నివాసగృహాల్లో నిర్వహించే గణపతి పూజకు నూరుశాతం మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. మొక్కలోనే మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయవచ్చని చైతన్యం చేస్తున్నారు. మొక్కలకు పోషకాలు పెరిగి వేడుక ప్రయోజనవంతం అవుతుందని అంటున్నారు. పూజ పూర్తయిన తర్వాత పూజా సామగ్రిని చెరువులు, కాలువలు, నదుల్లో కలపకుండా, మొక్క కుదురులోనే మట్టిలో పూడ్చి పెట్టాలని కోరుతున్నారు. ఇది కొద్ది రోజుల్లోనే ఎరువుగా మారిపోతుందని వివరిస్తున్నారు.

పరిరక్షించుకోకుంటే మనుగడకే ముప్పు

ప్రకృతిని పరిరక్షించుకోకుంటే మన తర్వాతి తరాలకు మనుగడే ఉండదు. మన వేడుక ఇతర జీవరాశులకు ప్రాణసంకటం కాకూడదు. ఇది అందరూ గుర్తించాలి. అందరిలో అవగాహన కల్పించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తున్నాం.

మణి పోలవరపు, వ్యవస్థాపకుడు, ప్రయోజ్


మట్టి గణపతిని పూజించాలని ప్రచారం చేస్తున్న ప్రయోజ్ వలంటీర్లు

మట్టి వినాయకుడికి ఫేస్‌బుక్‌లో ప్రత్యేక పేజి

మట్టి వినాయకుడికి మద్దతు ఇచ్చేవారిని కూడగట్టేందుకు ఫేస్‌బుక్‌లో దీని కోసం ప్రత్యేక స్థలం కేటాయించారు ప్రయోజ్ సభ్యులు. మద్దతు ఇచ్చేవారి సెల్ఫీ తీసి ఫేస్‌బుక్‌లో ఉంచి ప్రోత్సహించడం వీరిని ప్రత్యేకంగా నిలుపుతోంది. నగరంలోని రహదారుల వెంట మట్టిగణపతులతో కౌంటర్లు ఏర్పాటుచేసి సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల్లో ఉంచుతున్నారు.

ఇది మనందరి బాధ్యత

పండుగల పేరిట ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తిస్తే దుష్ఫలితాలు ఎదురవుతాయి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత.

వల్లభనేని ప్రత్యూష, ఉపాధ్యక్షురాలు, ప్రయోజ్

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్




అందం ఆరోగ్యం

పట్టణాలు, నగరాల్లో కాలుష్య భూతం కోరలు చాస్తోంది. గాలిలో ధూళి కణాలు ధారాళంగా పేరుకుపోతున్నాయి. విషపూరితమైన గాలిని పీల్చడంతో చుట్టుముట్టే వ్యాధులూ నానాటికీ పెరిగిపోతున్నాయి. కుండీల్లో అందమైన మొక్కలు పెంచడం మీకు ఇష్టమైతే ఇంటిలోని గదులను రకరకాల మొక్కలతో అలంకరించుకోవాలని సూచిస్తోంది నాసా (నేషనల్ ఏరోస్పేస్ ఏజెన్సీ, అమెరికా). సహజంగా నగరంలో చాలా ఇళ్లల్లో అలంకరణకు వినియోగించే మొక్కల్లోనే గాలిలోని విషపూరిత పదార్థాలను శుద్ధి చేసే గుణాలున్నాయనేది వారు ఇటీవల నిర్వహించిన క్లీన్ ఎయిర్ సర్వే నివేదిక సారాంశం. సహజ సిద్ధంగా గాలిని శుద్ధి చేసే మొక్కలతోనే కాలుష్యాన్ని దరి చేరకుండా చూసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఆ మొక్కల గురించి మీరూ తెలుసుకోవాలని ఉందా... అయితే ఇది చదవండి.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్


● గాలిని శుద్ధి చేసే మొక్కలతో కాలుష్యం బలాదూర్
● విష పూరితాలను పరిహరించే మొక్కలివే
● శ్వాసకోశ వ్యాధులను దూరం చేసే కుండీ మొక్కలు
● నాసా అధ్యయనంలో వెల్లడి


కలబంద మొక్క

● సుగుణాల సమాహారం కలబంద

ప్రస్తుత తరుణంలో పట్టణాల నుంచి మహానగరాల వరకూ గాలి కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ధారాళంగా గాలి, వెలుతురు వచ్చే ఇళ్ల సంఖ్య నానాటికీ తగ్గుతోంది. గాలిలో ఆక్సిజన్ తగ్గడం, విషపూరిత రసాయనాల చేరిక పెరిగిపోతోంది. ఇలాంటి ఇళ్లలో గాలిని శుద్ధి చేసే మొక్కలు పెంచుకోవడంతో గృహాల్లో ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఇనుమడింప చేసుకోవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. అసోసియేట్ ల్యాండ్ స్కేప్ కాంట్రాక్టర్ ఆఫ్ అమెరికాతో కలసి నాసా అధ్యయనం చేసి గాలిని శుద్ధి చేసే మొక్కల జాబితా ప్రకటించింది. ప్రతి వంద చదరపు గజాల నిడివికి ఈ తరహా మొక్క ఒకటి ఉంటే చాలంటోంది. గాలిని శుద్ధి చేసే మొక్కల్లో మనం అలంకరణ కోసం పెంచుకునే క్రోటన్ మొక్కలకూ స్థానం దక్కడం విశేషం. అందమైన పుష్పాలు విరిసే మొక్కలు సైతం గాలిని వడకట్టే గుణాన్ని కలిగి ఉంటాయట. ఒక్కో మొక్క ఒక్కో రసాయనాన్ని హరించే సామర్థ్యం సంతరించుకున్నాయి. అలోవెరాగా మనం ముద్దుగా పిల్చుకునే మనదైన కలబంద మొక్క గాలిలోని హానికారక ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి పదార్థాలను శుద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కొత్తగా రంగులు వేసిన ఇంటిలోని పర్యావరణాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలోనూ ఈ మొక్కే కీలకపాత్ర పోషిస్తుంది. సాధారణ మొక్కలకు భిన్నంగా ఇది రాత్రి పూట కార్బన్ డై ఆక్సైడ్‌ను తీసుకుని అధిక మొత్తంలో ఆక్సిజన్ విడుదల చేస్తుంది. అందువల్ల ఈ మొక్కను పడకగదిలో ఉంచుకోవాలనేది నిపుణుల మాట.


గెర్బరా


పీస్‌లిల్లీ

● పూల మొక్కలతోనూ ప్రయోజనమే

చిట్టి కుండీల్లో పెరుగుతూ తెల్లటి పువ్వులతో ఫ్యాషనబుల్‌గా కనపించే పీస్ లిల్లీ కూడా ఈ తరహా మొక్కల్లో ముందంజలో ఉంది. శ్వాస ఇబ్బందులను కలిగించే ట్రైక్లోరో ఇథిలీన్, అమ్మోనియాలను గాలి నుంచి తొలగించేందుకు ఇవి తోడ్పడతాయి. ఎరుపు, తెలుపు, నీలం, ఇలా రకరకాల రంగుల్లో చెట్టు నిండా పూలతో మనకు కనిపించే క్రిస్మస్ కాక్టస్ చెట్టు గాలిలోని విషపూరితాలను తొలగిస్తుంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో అలంకరణాల్లో ఆకట్టుకునే గెర్బెరా, డైసీ మొక్కలు గాలిలోని బెంజీన్‌ను తొలగించి స్వచ్ఛమైన గాలి ఇస్తాయి. ఈ రెండు రకాల మొక్కలు రాత్రిపూట అధిక మొత్తంలో ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసేవే. ఆఫ్రికన్ వయొలెట్‌గా పిలుచుకునే నీలి రంగు పువ్వుల చిన్ని మొక్కలు, ఎర్రటి హృదయాకారంలో ఉండే ఆకులతో ఆకట్టుకునే అంథూరియంలూ ఇంటి లోపలి గాలిని శుద్ధి చేయడంలో ప్రభావశీలంగా పనిచేస్తాయి.

ఆరోగ్యానికి అలంకరణ

ఇంగ్లీష్ ఇవీగా పిలవబడే ఓ రకం క్రోటన్ కేవలం ఆరు గంటల్లో గాలిలోని బెంజీన్ వంటి హానికార వ్యర్థాలను సుమారు 60 శాతం శుద్ధి చేస్తాయట. ఇక మనకు సాధారణంగా కనిపించే అరేకా పామ్, బాంబూ పామ్ చెట్లను ఇంటిలోని గదుల్లో అలంకరించుకుంటే మంచిదనేది నిపుణుల సూచన. సన్నటి రెబ్బలతో పచ్చగా కళకళలాడుతూ మన వాతావరణంలో హాయిగా పెరిగే ఈ మొక్కలు గాలిలోని తేమ నిల్వ ఉండేలా చేస్తూ వాతావరణాన్ని చల్లబరచడమే కాక వాతావరణంలోని జైలీన్ వంటి విషాలను దూరం చేస్తాయి. ఇవే కాకుండా మొక్కల ప్రేమికుల ఇళ్లలో సహజంగా కనిపించే బోస్టన్ ఫెర్న్, చైనీస్ ఎవర్ గ్రీన్, స్నేక్ ట్రీ ప్లాంట్ వంటి మొక్కలు గాలిని శుద్ధి చేయడంలో ఎయిర్‌ప్యూరిఫైయర్‌కు ధీటుగా పనిచేస్తాయని తేల్చారు. ఒక్క ఎయిర్ ప్యూరిఫైయర్‌కు పెట్టే ఖర్చుతో మనం వీటిలో చాలా మొక్కలను సొంతం చేసుకోవచ్చు. మరి మనమూ సహజ సిద్ధంగా గాలిని శుద్ధి చేసే మొక్కలను పెంచుకుందామా...!

● అందరికీ అందుబాటు ధరల్లోనే..

గాలిని శుద్ధి చేసే ఆక్సిజన్ ప్లాంట్‌లు ఎప్పటి నుంచో అందుబాటులో ఉంటున్నాయి. ఆన్‌లైన్‌లోనే విదేశాలకు చెందిన చాలా మంది కొనుక్కుంటారు. మన రాష్ట్రంలో కూడా సంపన్నులే కాకుండా మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, రైతు కుటుంబాలకు చెందిన వారికి చాలా మందికి గాలిని శద్ధి చేసే ఈ మొక్కలన్నీ సుపరిచితమే. అందరికీ అందుబాటు ధరలో ఉంటాయి. రూ.100 నుంచి రూ.500లోపుగానే ఈ తరహా మొక్కలు కొనుగోలు చేయవచ్చు.

పల్ల వెంకటేష్, నర్సరీ నిర్వాహకుడు, కడియపులంక


చైనీస్ ఎవర్ గ్రీన్ ప్లాంట్


క్రిస్మస్ కాక్టస్


బోస్టన్ ఫెర్న్


అంథూరియం


డైసీప్లాంట్

ప్రతి పల్లెను అభివృద్ధి చేస్తాం

జొన్నలగడ్డలో కలెక్టర్ పల్లెనిద్ర

నందిగామ రూరల్: జిల్లాలో ప్రతి పల్లెను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేసి దాని సాధన కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. బుధవారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామానికి పల్లెనిద్రకు వచ్చిన ఆయన గ్రామస్థులతో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 970 పంచాయతీల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. జొన్నలగడ్డలో త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 'నీరు-ప్రగతి' ద్వారా ప్రతి గ్రామంలోనూ పెద్దఎత్తున పంట కుంటలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం కుంటలకు అదనంగా మరో ఐదు కుంటలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పంచాయతీతో పాటు ప్రజలు సహకారం అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. శ్మశాన వాటికకు రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఆట స్థలానికి నిధులు



హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

అందిస్తానన్నారు. జడ్పీ పాఠశాలలో రెండు అదనపు గదుల నిర్మాణానికి నిధులు అందిస్తానన్నారు. 50 మంది విద్యార్థులు ఉంటే తక్షణమే ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడతానన్నారు. రైతుల కోసం మీసేవా కేంద్రం ఏర్పాటు చేశామని, గ్రామంలోనే అడంగల్, పాస్‌పుస్తకాలు పొందే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యపై స్పందించిన కలెక్టర్ ట్రాన్స్‌కో అధికారులను ప్రశ్నించి సమస్య తెలుసుకున్నారు. తక్షణమే ప్రత్యేక టవర్ ఏర్పాటు చేసి వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఎస్సీ కాలనీకి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. సబ్ కలెక్టర్ హరీష్‌బాబు, ప్రత్యేక అధికారి పెంటోజీరావు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని, లగడపాటి బాబి, మాజీ ఎంపీపీ మన్నెం కళావతి, పుల్లారావు, నాగమణి, చెరుకూరి హైమారావు, తోట నాగమల్లేశ్వరరావు, సీడీపీవో లక్ష్మీభార్గవి, డివైఈవో చంద్రకళ పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకే..

ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేర్చి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు పల్లెనిద్ర కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. బుధవారం జొన్నలగడ్డకు పల్లె నిద్రకు వచ్చిన కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి పథకాలు చేపడుతుందని, అవి సద్వినియోగం కావాలంటే ఉన్నతాధికారులు పల్లెలను పరిశీలించాల్సి ఉందన్నారు. పల్లెనిద్ర చేసిన గ్రామంలో పరిష్కారమైన సమస్యలు పక్క గ్రామాలలో కూడా సత్వర పరిష్కారం పొందుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల వద్ద కూరగాయల గార్డెన్ ఏర్పాటు చేసి కేవలం వర్మికంపోస్టుతో పండించి పంటను చిన్నారులకు అందజేయాల్సి ఉందన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలన్నారు. వీధి దీపాల ఏర్పాటు, నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. ఆహారజ్యోతి పథకం అమలు చేసి ప్రజలు పౌష్టికాహారం తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. రైతులకు మంచి విత్తనాలు అందించడంతో పాటు సాగు సమయంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసి మెరుగైన దిగుబడుల సాధనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామాలలో నిద్ర చేయడం పల్లె ప్రజలు నేరుగా తనతో సమస్యలు చెప్పుకొనే అవకాశం లభిస్తుందన్నారు.

విద్యార్థుల మధ్యనే కలెక్టర్ నిద్ర

జొన్నలగడ్డ బీసీ వసతి గృహంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర చేపట్టారు. బుధవారం రాత్రి వసతి గృహానికి చేరుకున్న కలెక్టర్ తొలుత హాస్టల్ రికార్డులు పరిశీలించారు. విద్యా సంబందిత విషయాలతో పాటు మెను వివరాలను వార్డెన్ శ్రీనివాసరావునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై పలు ప్రశ్నలు వేశారు. విద్యాభోధన.. వసతి గృహంలో ట్యూషన్ తీరును అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదవి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు బస చేసే గదిలోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బెడ్‌పై ఆయన పిల్లల మధ్యనే నిద్రించారు.

చోరీలకు పాల్పడుతున్న తల్లీకొడుకుల అరెస్టు



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ దుర్గారావు

గుడివాడ టౌన్: చోరీలకు పాల్పడుతున్న కొడుకును, అతడికి సహకరిస్తూ చోరీ సొత్తు వడ్డీలకు తిప్పుతున్న తల్లిని పోలీసులు అరెస్టు చేసి చోరీసొత్తును స్వాధీనం చేసుకున్న సంఘటన ఇది. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం.వి. దుర్గారావు వివరాలు వెల్లడించారు. బేతవోలు సాయిబాబా గుడి సమీపంలో నివశిస్తున్న సిరపు సాయిబాబు జూలై 7న బైపాస్ రోడ్డులో బ్యాంక్ పక్కనే ఉన్న ఇంట్లో ఇంటి యజమానులు నిద్రిస్తున్న సమయంలో బీరువాలో బంగారు వస్తువులు చోరీ చేశాడన్నారు. అదే విధంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ఏలూరు రోడ్డులో ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో బంగారు, వెండి నగలు చోరీచేశాడన్నారు. సుమారు రూ. 2 లక్షల విలువైన 10 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. చోరీలకు కొడుకును ప్రోత్స హించి చోరీసొత్తును అతడి తల్లి సిరపు వెంకటరలక్ష్మి వడ్డీలకు తిప్పుతుందన్నారు. ఆమెను కూడా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్టు సీఐ చెప్పారు.

విద్యుదాఘాతానికి ఓ వ్యక్తి, గేదె మృతి

కృత్తివెన్ను: వర్షానికి తెగిపడ్డ విద్యుత్ తీగను తాకటం వల్ల ఒక వ్యక్తి, గేదె మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున చినగొల్లపాలెం గౌడపాలెంలో చోటుచేసుకొంది. ఎస్సై లోవరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాటూరి బాబూరావు (47) బుధవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో ఇంటి నుంచి పొలం బయల్దేరి వెళ్లాడు. మార్గం మధ్యలో రహదారిపై రాత్రి కురిసిన వర్షానికి తెగిపడ్డ విద్యుత్‌తీగ కాలికి తగిలి, షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటికే బత్రాజు పండుబాబుకు చెందిన సూడి గేదె ఇదే ప్రమాదంలో మృతి చెంది ఉంది. మృతుడి భార్య వెంకట నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం బాబూరావు మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





ఆర్ఎంపీ, పీఎంపీల చట్టబద్ధతపై

న్యాయపోరాటానికి వెనుకాడం

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గంగాధరరావు



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధరరావు

గుడివాడ: వైద్యరంగంపై అంతగా పరిజ్ఞానంలేని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తామనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై న్యాయ పోరాటానికి ఐఎంఏ సిద్ధమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు వైద్యశాస్త్రం చదివితే ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తుందని, మెడికల్ కళాశాలల్లో ఎక్కడా శిక్షణ పొందని గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం చట్టబద్ధత ఎలా కల్పిస్తుందని ఆయన ప్రశ్నించారు. వైఎస్ హయాంలో ప్రభుత్వం పారామెడికల్ సిబ్బంది అవసరమని వారికి శిక్షణ సర్టిఫికెట్‌లు ఇవ్వాలని జీవో జారి చేసిందని చాలామందికి శిక్షణ ఇవ్వలేదన్నారు. ఆరునెలలు మెడికల్ కళాశాల లో, మూడు నెలల గవర్నమెంట్ ఆసుపత్రిలో, మరో మూడు నెలలపాటు అంబులెన్స్‌లలో శిక్షణ పొందాల్సి ఉందని, ఆ శిక్షణ కూడా ఇవ్వకుండా గ్రామీణ వైద్యులకు సర్టిఫికెట్‌లు ఇవ్వడం సాధ్యంకాదన్నారు. పారా మెడికల్ అంటే మెడిసిన్ రాయడానికి కూడా వీలులేదన్నారు. గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందించడానికి పరిజ్ఞానం కావాలన్నారు. కనీసం టెన్త్‌క్లాస్ చదువుకున్న వారికి రెండేళ్లు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌లు ఇస్తారని, అలాంటి పరిజ్ఞానం కూడా లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లు ఇస్తే ప్రజారోగ్య దెబ్బతింటుందన్నారు. ఆరు నెలలపాటు మెడికల్ కళాశాలలో గ్రామీణ వైద్యులు శిక్షణ తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ న్యాయపోరాటానికి వెనుకాడదని చెప్పారు.

జడ్పీ సీఈవోగా శ్రీదేవి

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

జిల్లా పరిషత్ సీఈవోగా కె. శ్రీదేవిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు జిల్లాల్లో జడ్పీ సీఈవోల నియామకాలు జరిగాయి. దానిలో భాగంగా కృష్ణా జడ్పీ సీఈవోగా బాపట్లలో పంచాయతీరాజ్ ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీదేవిని నియమించారు. 2007 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన ఈమె గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో డీపీవోగా పనిచేశారు. శ్రీకాళహస్తిలో పంచాయతీ ఉద్యోగుల శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. ఈ ఏడాది మే నుంచి బాపట్లలో పనిచేస్తున్న ఆమె బదిలీపై రానున్నారు.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడా చేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జాలులో ఉన్నా కానీ జాన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

మండవల్లి మాజీ సర్పంచ్ కృష్ణారావు

దారుణ హత్య

● చేపల చెరువు కాపలాదారుడిపై అనుమానం?

మండవల్లి : మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావు (60) మంగళవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. మండవల్లి సమీపంలోని అయ్యావారిరుద్రవరం రోడ్డులోని చేపల చెరువు గట్టుపై కృష్ణారావును హత్య చేశారు. చెరువుపై కాపలాదారు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈసంఘటన తీవ్ర సంచలనాన్ని కలిగించింది. కృష్ణారావు మోటార్ సైకిల్ అయ్యవారిరుద్రవరం సమీపంలోని కొర్లపాడు డొంక రోడ్డులో మంగళవారం తెల్లవారు జామున రక్తపు మరకలతో ఉంది. అటుగా వెళ్తున్నవారు దీనిని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఉదయం 8 గంటలకు కృష్ణారావు మృతదేహం అయ్యవారి రుద్రవరం రోడ్డు సమీపంలోని చెరువు గట్టుపై కన్పించింది.

మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావుకు అయ్యావారిరుద్రవరం రోడ్డులో ఐదెకరాల రొయ్యలచెరువు ఉంది. వారంరోజులు కిందట రొయ్యలను పట్టేశారు. రొయ్యల సాగులో ఉన్న తరుణంలో చెరువుపై దుర్గారావు అనే వ్యక్తిని చెరువుపై కాపలాకు పెట్టాడు. దుర్గారావు భార్యకు కొందరు ఆటో డ్రైవర్లతో అక్రమ సంబంధం కలిగి ఉండడం, వారు నేరుగా చెరువుగట్టుపైకి వస్తుండడంతో దుర్గారావు, ఆమె భార్యపై కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు అక్కడ నుంచి వెళ్లిపోవాలని చెప్పాడని తెలిసింది. చెరువుపై ఉండే గొర్రె పోతును సైతం వాచ్‌మన్ అమ్మేసుకోవడంతో కృష్ణారావు మండిపడ్డాడు. దానికితోడు చెరువును కూడా లీజుకు ఇచ్చేయడంతో వాచ్‌మన్ అక్కడి నుంచి ఖాళీ చేయాల్సి ఉంది. కృష్ణారావుకు చెల్లించాల్సిన బాకీ బుధవారం చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వాచ్‌మన్ దుర్గారావు మంగళవారం అర్ధరాత్రి 1గంట సమయంలో మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావుకు ఫోన్ చేసి చెరువు గట్టుపై మోటార్లను దొంగలు ఎత్తుకుపోతున్నారని చెప్పాడు. దీంతో కృష్ణారావు హడావిడిగా తన మోటార్ సైకిల్‌పై ఒంటరిగా చెరువు వద్దకు బయలుదేరి వెళ్లాడు. తన చెరువు వద్దకు కృష్ణారావు వెళ్లకుండానే దారిలోనే వేరొకరి చేపల చెరువు గోడౌన్ వద్ద ఆపగా, వెనుకనుంచి ఇనుపరాడ్లతో దాడి చేయడంతో కృష్ణారావు మృతి చెందాడు. కృష్ణారావు మృతదేహాన్ని దుండగులు పొదల్లోకి నెట్టేశారు. మోటార్ సైకిల్‌ను అయ్యవారి రుద్రవరం సమీపంలోని చేపల చెరువు గట్టుపై వదిలేశారు. అర్ధరాత్రి భర్త చెరువు వద్దకు బయలుదేరి వెళ్లడాన్ని గమనించిన కృష్ణారావు ఇంటి వద్ద ఉన్న ఇద్దరు యువకులను రాత్రి 2 గంటల సమయంలో చెరువు వద్దకు పంపించింది. వారక్కడికి వెళ్లేసరికి వాచ్‌మన్ భార్య, మరో వ్యక్తి కంగారుగా కన్పించారు. కృష్ణారావుగారు ఏరీ అని ప్రశ్నించగా, రుద్రవరం వైపు వెళ్లారని తప్పుడు సమాచారం ఇచ్చారు. వాచ్‌మన్, అతని భార్య మరికొంత మంది ప్రణాళిక ప్రకారం హత్య చేశారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



చెరువు వద్దఉన్న మోటార్‌సైకిల్‌పై రక్తపు మరకలు



హత్యకు గురైన మాజీ సర్పంచ్ కృష్ణారావు

వాచ్‌మన్, అతని భార్య పరారీలో ఉన్నారు. కృష్ణారావు భార్య ఫిర్యాదు మేరకు సీఐ రవి కుమార్ ఆధ్వర్యంలో మండవల్లి ఎస్సై మణి కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

వివాదరహితుడు

మండవల్లి మేజర్ పంచాయతీకి కృష్ణారావు 2007 నుంచి 2012 వరకు గ్రామసర్పంచ్‌గా పనిచేశారు. వివాదరహితుడిగా కృష్ణారావు పేరొందారు. ఎవ్వరితో వ్యక్తిగతంగా, రాజకీయంగా విభేదాల్లేవు. గతంలో టీడీపీలో కీలక పాత్ర పోషించినప్పటికీ, సర్పంచ్ పదవి ముగిసిన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ చేపల చెరువులు చూసుకుంటున్నారు. కృష్ణారావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. కృష్ణారావు హత్య మండవల్లి పరిసర ప్రాంతంలో తీవ్ర సంచలనాన్నిరేకెత్తింది.

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్టు

● నకిలీ విలేకరుల బాగోతం బట్టబయలు ● రూ. 27 వేల నగదు స్వాధీనం

గుడివాడ టౌన్ : వ్యభిచార గృహ నిర్వాహకులతో కుమ్మక్కైన నకిలీ విలేకరులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నకిలీ విలేకరులను అడ్డుపెట్టుకొని వ్యభిచారం నిర్వహిస్తున్న వ్యభిచార గృహ నిర్వాహకులను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 27 వేలు స్వాధీనం చేసుకున్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇన్‌చార్జి సీఐ దుర్గారావు మాట్లాడుతూ పట్టణంలోని బొగ్గు బజారులో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్న వారిని గతంలో అరెస్టు చేశామన్నారు. వారు కొంత కాలం మానివేసి తిరిగి నూతన పద్ధతిలో వ్యభిచార గృహం నిర్వహించడమే కాకుండా సరికొత్త దందాకు తెర తీశారని ఆయన తెలిపారు. కొంతమంది యువకులతో కుమ్మక్కై వ్యభిచార గృహానికి వచ్చే విటులను రహస్యంగా సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి తదనంతరం విలేకరులమంటూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారు. వీరివల్ల నష్టపోయిన ఒక వ్యక్తి టూటౌన్ పోలీసులను ఆశ్రయించడంతో నకిలీ విలేకరుల అసలు బండారం బయటపడిందన్నారు. మొత్తం 8 మంది ఈ వ్యవహారంలో ఉన్నారని, ఏడుగురిను అదుపులోకి తీసుకోగా ఓ వ్యక్తి పరారీలో ఉన్నాడు. 70 ఏళ్ళ వయస్సు వున్న ఓ వ్యక్తిని వ్యభిచార గృహానికి రప్పించి సెల్‌ఫోన్‌తో చిత్రీకరించి అతడిని బెదిరించి రూ. 80 వేలు డిమాండ్ చేశారు. పరువు పోతుందనే భయంతో ఆ వ్యక్తి రూ. 30 వేలు ముట్టచెప్పగా మరో రూ. 50 వేలు ఇవ్వాలని లేకపోతే చిత్రీకరించిన ఫొటోలు, వీడియోలు బయట పెడతామని బెదిరించడంతో ఆ వ్యక్తి టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని సీఐ తెలిపారు. టూటౌన్ ఎస్సై శ్రీహరిబాబు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా గతంలో వ్యభిచారం నిర్వహించి అరెస్టు అయిన బొగ్గు బజారుకు చెందిన అర్జా అనిల్, అర్జా నాగమణిలతోపాటు మోసెట్టి మంగ తాయారు, చల్లా కృష్ణ, కొణతం రవికుమార్, తమ్మిశెట్టి కుమారి, ఎస్‌కె ఆశాబేగంలను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారని చెప్పారు. మరో వ్యక్తి అర్జా లీలాకుమార్‌ను అదుపులోకి తీసుకోవాల్సి ఉందన్నారు. వీరి వద్ద నుంచి రూ. 27 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో టూటౌన్ ఎస్సై శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులు, నకిలీ విలేకరులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన సీఐ దుర్గారావు, ఎస్సై

కుక్కల దాడి.. 12 గొర్రెలు మృతి

చాట్రాయి: మండలంలోని చీపురుగూడెం శివారు మంగపేటలో బుధవారం పొన్నబోయిన చెన్నారావుకు చెందిన గొర్రెల దొడ్డిపై కుక్కల మంద దాడిచేసి 12 గొర్రెలను చంపివేశాయి. తమ జీవనాధారమైన గొర్రెలు చనిపోవడంతో పెంపకందారు చెన్నారావు కంటనీరు పెట్టాడు. గతంలో కూడా 1,2 చొప్పున పలువురు గొర్రెల పెంపకందారులకు చెందిన 20 గొర్రెలను కుక్కల మంద చంపి వేశాయని గ్రామస్థులు చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.



మృతి చెందిన గొర్రెలు

రక్షణ కల్పించండి..



డీఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట

నూజివీడు టౌన్: పెద్దల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ప్రేమ జంట నూజివీడు డీఎస్పీని ఆశ్రయించింది. వివరాల్లోకి వెళితే విస్సన్నపేటకు చెందిన పి.భార్గవ్ కూనపరాజుపర్వకు చెందిన తోటకూర వాణిలు గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించు కుంటున్నారు. ఈ విషయం ఇద్దరి కుటుంబ సభ్యులకు తెలిపినా వారు వేర్వేరు కులాలకు చెందినవారు కావడంతో ఇరువురి వివాహానికి అంగీకరించలేదు. దీంతో భార్గవ్, వాణిలు బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం అంబర్‌పేట చర్చిలో వివాహం చేసుకున్నారు. పెద్దల నుంచి రక్షణ కోరుతూ నూజివీడు డీఎస్పీని ఆశ్రయించారు. ఇరువురు కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని డీఎస్పీ తెలిపారు.

మహిళా స్వీపర్‌పై గార్డు దాడి

తిరువూరు: స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో విధులు ముగించుకొని వెళుతున్న మహిళా స్వీపర్‌పై ఆర్టీసీ గ్యారేజీ గార్డు దాడిచేసి గాయపర్చిన సంఘటన బుధవారం జరిగింది. సంబంధిత వివరాల ప్రకారం ఆర్టీసీ గ్యారేజీలో స్వీపర్‌గా పనిచేస్తున్న రమణ మధ్యాహ్నం గ్యారేజీలో విధులు నిర్వహించి సాయంత్రం ఇంటికి వెళుతుండగా గార్డు డ్యూటీలో ఉన్న రమేష్ నీ డ్యూటీ టైం ఇంకా ఉందని వాదించాడు. తాను మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 వరకు పనిచేశాని ఆమె తెలపడంతో ఆగ్రహించిన గార్డు ఆమెను గాయపర్చాడు బాధితురాలిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 50 మందికి జరిమానా

● ఒక్కొక్కరికి రూ. 2 వేలు

కైకలూరు: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి రూ. 2 వేలు చొప్పున కైకలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి జరిమానా విధించారు. ఇటీవల కైకలూరు నియోజకవర్గంలోని ఐదు పోలీస్‌స్టేషన్ పరిధిల్లో పోలీసులు ఒక్కొక్క స్టేషన్ నుంచి 10 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈమేరకు న్యాయమూర్తి బుధవారం ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున 50 మం దికి రూ. లక్ష జరిమానా విధించినట్లు కోర్టు గుమస్తా రమేష్‌రాజు తెలిపారు.

నిధుల దుర్వినియోగంలో కార్యదర్శికి మూడేళ్లు జైలు

అవనిగడ్డ : చల్లపల్లి మండలం లక్ష్మీపురం సొసైటీలో 2003లో నిధులు దుర్వినియోగం చేసిన అభియోగంపై పంచకర్ల కన్యా నాగేశ్వరరావుతోపాటు మరో 17 మందిపై కేసు నమోదు చేశారు. కార్యదర్శి కన్యా నాగేశ్వరరావుకు నిధులు దుర్వినియోగం చేసినందుకు మూడు సంవత్సరాలు, రికార్డులు తారుమారు చేసినందుకు రెండేళ్లు, సంస్థను మోసం చేసినందుకు మరో రెండు సంవత్సరాలు జైలుశిక్ష విధిస్తూ ఏజేఎఫ్‌సీఎం హెచ్.అమరరంగేశ్వరరావు బుధవారం తీర్పు చెప్పారు. ఏకకాలంలోనే ఈ శిక్షలు అనుభవించేలాగా తీర్పులో పేర్కొనగా, రూ.10 వేలు జరిమానా విధించారు. నేరం రుజువు కానందున 17 మందిపై కేసును కొట్టివేశారు. ఏపీపీలు కృష్ణకిషోర్, కె.శ్యామలు 33 మంది సాక్షులను ప్రవేశపెట్టి విచారించగా, నాగేశ్వరరావుపై నేరం రుజువైంది. అప్పటి సీఐ ఆర్.జే.డేవిడ్ కేసు దర్యాప్తు చేసి ఛార్జిషీట్ ఫైల్ చేశారు.

అనుమతుల పేరిట అధిక వసూళ్లు

మచిలీపట్నం-టౌన్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పందిళ్ళ అనుమతులకు పోలీసుశాఖ అధిక మొత్తంలో వసూళ్ళు చేస్తున్నారని కలెక్టరేట్ ఏపీ మూర్తికి విశ్వహిందూ పరిషత్ తూర్పుకృష్ణా కార్యదర్శి అట్లూరి లక్ష్మీకాంతరావు బుధవారం వినతిపత్రం సమర్పించారు. చిన్న చిన్న పందిళ్ళు వేసుకునే భక్తుల వద్ద అనుమతులు అంటూ అధిక మొత్తంలో వసూలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ వినతిపత్రాల ప్రతులను జిల్లా ఎస్పీ త్రిపాఠికి, డీఎస్పీ హుస్సేన్‌కు అందజేశారు. ఎన్‌హెచ్‌పీ నాయకులు తాతినేని శ్రీరామకుమారి, చేవూరి రమేష్, ఎం.ప్రభాకర్ తదితరులు అందజేసిన వారిలో వున్నారు.

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ఠ సేవలందించినందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్జిమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వానిమిర్ డుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెందర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్ధిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జౌ(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హింపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుద్‌షెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మివిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాఫ్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా వర్గీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరాని ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) చత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్' 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యాన

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపిచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరయి టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజరా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్‌ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఏ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్‌ఎల్‌బి/ ఎల్‌ఎల్‌ఎం / బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏఐ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్‌ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి
2) డి	7) సి	12) ఎ
3) బి	8) బి	13) సి
4) ఎ	9) ఎ	14) సి
5) బి	10) డి	15) ఎ

16) సి	23) ఎ	30) బి
17) బి	24) డి	31) ఎ
18) బి	25) సి	32) డి
19) సి	26) సి	33) డి
20) ఎ	27) సి	34) డి
21) డి	28) ఎ	35) సి
22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌కాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

రహదారులు అధ్వానం

- బీటలు వారిన రోడ్లు
- ప్రజల ఇక్కట్లు

మచిలీపట్నం-టౌన్ : కలెక్టర్ కార్యాలయానికి, బంగ్లాకు మధ్య బ్రహ్మపురంలోని సిమెంటు రోడ్లు కొన్ని బీట్లు వారాయి. కొన్ని కుంగిపోయాయి. నాణ్యతా లోపం కారణంగా ఈ రోడ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు నిర్మించిన మూడు నాలుగేళ్ళకే ఇలా ధ్వంసమవుతున్నాయి. నిత్యం జిల్లా అధికారులు ఈ మార్గంలోనే పర్యటిస్తారు. ఈ ప్రాంతంలోని రోడ్ల దుస్థితిపై పట్టించుకోవాలని బ్రహ్మపురం, గాంధీనగరం ప్రజలు కోరుతున్నారు.




బ్రహ్మపురంలో అధ్వానంగా రహదారులు



దోమల నివారణకు మందును పిచికారి చేయిస్తున్న సర్పంచ్

పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

మచిలీపట్నం-రూరల్ : పరిసరాల శుభ్రతతోనే దోమలను నివారించవచ్చునని ఎస్.ఎన్.గొల్లపాలెం సర్పంచ్ మట్టా మోహన నాంచారయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్.ఎన్. గొల్లపాలెం పంచాయతీలోని పలు కాలనీల్లో మురుగు కాల్వల్లో మందు లను స్ప్రే చేయించారు. ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని గ్రామస్థులకు సూచనలు చేశారు.

మట్టి వినాయకుని పూజించండి

మచిలీపట్నం-టౌన్ : పట్టణ ప్రజలు మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ సెంటర్‌లోని విఘ్నేశ్వరునికి చైర్మన్ బుధవారం మంగళం పూజలు నిర్వహించారు. వినాయకుని కొలిస్తే శుభకార్యాలకు ఏవిధమైన విఘ్నాలు కలుగవన్నారు. గత మూడేళ్ళుగా పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసందర్భంగా చైర్మన్ పుర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలమలశెట్టి రమేష్, తాడికొండ బసవ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ లీగల్ ఇన్‌చార్జిగా కల్యాణ్

మచిలీపట్నం-టౌన్ : మునిసిపల్ లీగల్‌సెల్ ఇన్‌చార్జిగా బొర్రా వెంకట కల్యాణ్‌ను నియమించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కమ్మగంటి రామస్వామి పెడన మునిసిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎ-2లో ఉన్న కల్యాణ్ లీగల్ అంశాలకు ఇన్‌చార్జిగా నియమించారు.

పేదలకు 'చంద్రన్న బీమా' వరం

మచిలీపట్నం-టౌన్ : పేదలకు చంద్రన్న బీమా ఒక వరమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక 29వ వార్డులో ఇటీవల మృతి చెందిన అల్లాభక్షు కుటుంబ సభ్యులకు బుధవారం చైర్మన్ చంద్రన్న బీమా సొమ్ము అంద జేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇలియాస్‌పాషా, సనకా నాగలు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్థానిక 29వ వార్డులో గుండెపోటుతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త అడపాల కాశీ మృతికి చైర్మన్ సంతాపం వ్యక్తం చేశారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీపీఎస్ సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ

మచిలీపట్నం-టౌన్ : సర్వీసు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ, సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో జరగనున్న మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సత్య నారాయణ కోరారు. స్థానిక ట్రెజరీ కార్యాలయం సమావేశపు హాలులో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం 107, 121 జీవోలు మంజూరు చేసిందన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య పాఠశాల మైదానం వరకు జరగనున్న ర్యాలీలో వివిధ జిల్లాలకు చెందిన సీపీఎస్ ఉద్యోగులు, ఏపీ జేఏసీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, శోభన్‌బాబు, రవి, నాంచారయ్య, రఘురాం, హరీష్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఆంధ్రకేసరి 'టంగుటూరి'

మచిలీపట్నం-రూరల్ : తెలుగుజాతికి ఆదర్శనీయుడు టంగుటూరి ప్రకాశ పంతులని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ మచిలీపట్నం నియోజకవర్గ కో- ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. బుధవారం రామానాయుడు పేటలోని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో జరిగిన ప్రకాశం పంతులు 146వ జయంతి కార్యక్రమంలో ఫణికుమార్ మాట్లాడారు. ఈసందర్భంగా పలువురు నాయకులు టంగుటూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువత టంగుటూరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్యం, బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ వాడపల్లి బాలాజీ సువర్ణకుమార్, వలంటీర్ బొడవరపు ప్రసూన, కైలాసపతి, గాదె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో టంగుటూరి ప్రకాశ పంతులుకి నివాళులర్పిస్తున్న నాయకులు ఫణికుమార్, తదితరులు

'టంగుటూరి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి

నేటి సమాజం టంగుటూరి ప్రకాశం పంతులుని స్ఫూర్తిగా తీసుకొని నడుచుకోవాలని ఎంపీడీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తన గురువు చూపించిన బాటలో ఉన్నత విద్యను అభ్యసించి, న్యాయవాదిగా, సంఘ సేవకుడుగా, రచయితగా, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ఎదిగిన వైనం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఏపీవో అశోక్, పంచాయతీరాజ్ ఏఈ జవహర్‌లాల్, సర్పంచులు అంగడాల రామకృష్ణ, శ్రీపతి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



నూతన బైక్‌ను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ షేక్ హుస్సేన్

మార్కెట్లోకి బజాజ్ సిటి 100 అల్లాయ్

మచిలీపట్నం-టౌన్ : బజాజ్ కంపెనీ విడుదల చేసిన సిటి 100 అల్లాయ్ బైక్ మైలేజిని ఇస్తుందని ట్రాఫిక్ డీఎస్పీ షేక్ హుస్సేన్ అన్నారు. వరుణ్‌బజాజ్ షోరూంలో బుధవారం డీఎస్పీ సిటి 100 నూతన బైక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫ్ స్టార్టర్‌తో కష్టమర్లకు అదనపు సౌకర్యం కలుగుతుందన్నారు. బజాజ్ తూర్పుకృష్ణా ఏజీఎం ఎం.బి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ కొత్త సిటి 100 పొడవాటి 28 అంగుళాల సీటును అమర్చారన్నారు. ఎలాంటి రోడ్లపైన అయినా సౌకర్యవంతమైన రైడింగ్ చేసేవిధంగా బైక్‌ను అమర్చారన్నారు.

బీచ్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

మచిలీపట్నం-టౌన్ : మంగినపూడి బీచ్‌కు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.13 కోట్లతో 14 కి.మీ ఈరోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు పథకాలు రూపొందించారు. అయితే మొదట విడతగా 4 కి.మీ రోడ్డు నిర్మాణానికి మాత్రమే ఆమోదముద్ర పడింది. చిలకలపూడి రైల్వేగేటు నుంచి కొత్త డాబాల సెంటర్ వరకు, బీచ్ మూల మలుపు నుంచి కొత్తూరు టర్నింగ్ వరకు మరో బీటీ రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచారు. దీంతో సర్వే చేసి రోడ్డు పక్కల ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ నాలుగు లైన్ల రోడ్డు మధ్యలో గ్రీనరీ పెంచేందుకు పథకాలు రూపొందించారు. మంగినపూడి బీచ్ అభివృద్ధిలో భాగంగా యాత్రికులకు ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా నాలుగులైన్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం ఒక శుభ సూచకం. ఇందులో భాగంగా మొదటి విడతగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణం కోసం ముమ్మరంగా రోడ్ల పక్కన ఉన్న చెట్లు తొలగించే పనులు ప్రారంభించారు. రోడ్డుకు ముందు భాగాన, చివరి భాగాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించనుండగా రెండవ విడతగా మిగిలిన 10 కి.మీ రోడ్డు పనులకు ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఏదిఏమైనా రోడ్ల విస్తరణతో బీచ్‌కు వెళ్ళే యాత్రికులు ప్రమాదాల బారి నుంచి బయటపడే అవకాశాలు ఏర్పడనున్నాయి.

గ్రామీణ డాక్ సేవక్ సమ్మె విరమణ

మచిలీపట్నం-టౌన్ : గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు బుధవారం సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు. మంగళ వారం వరకు ఉద్యోగులు ఏడు రోజుల పాటు సమ్మె నిర్వహించారు. సంఘ నాయకులతో డైరెక్టర్ జనరల్ జరిపిన చర్చల్లో కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలుచేస్తామని అం గీకరించడంతో సమ్మె విరమించినట్లు బందరు డివిజన్ గ్రామీణ తపాలా సంఘ నాయకులు వి.వినోదరావు, కార్యదర్శి టి.ఎన్.ఆర్. ప్రకాష్‌లు తెలిపారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం నాయకత్వం వహించిన పులి వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	176
చికెన్ స్కిన్‌లెస్	186

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,00,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

జిల్లా ఏఎస్పీగా సాయికృష్ణ



మచిలీపట్నం-టౌన్ : జిల్లా అడిషనల్ ఎస్పీగా ఎస్.సాయికృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు అర్బన్ ఎస్పీగా ఉంటున్న సాయికృష్ణ ఇక్కడకు బదిలీపై వచ్చారు. 1985లో ఎస్సైగా ఉద్యోగంలో చేరిన సాయికృష్ణ అంచెలంచెలుగా ఎదిగి ఎస్పీ స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం ఇక్కడ ఏఎస్పీగా పనిచేస్తున్న ఎ.డి.వి.సాగర్‌ను తెలంగాణా రాష్ట్ర పోలీసుశాఖకు బదిలీ చేశారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్టీయూ ధర్నా 29న

మచిలీపట్నం-టౌన్ : కంట్రిబ్యూటరీ పింఛను స్కీంను రద్దు చేసి ఫ్యామిలీ పెన్షన్ స్కీంను అమలు చేయాలంటూ ఈనెల 29న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులతో పాటు ఓపీఎస్ ఉద్యోగులు టీచర్లు ఈ ధర్నాలో పాల్గొనాలని ప్రసాద్ కోరారు.

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు సెప్టెంబర్ 21 నుంచి

కైకలూరు: శ్యామలాంబ ఆలయంలో చండీయాగ మహాసహిత దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆలయ సిద్ధాంతి నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ తేదీలను వెల్లడించారు. ఈనెల 31వ తేదీన స్తంభ ముహూర్తం, సెప్టెంబర్ 21న కలశస్థాపన, చండీ హోమ పూజలతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అక్టోబర్ 1వ తేదీతో ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 5న వేదసభ, 7న అమ్మవారి గ్రామోత్సవం, 11న అఖండ అన్నసమారాధన చేయనున్నట్లు మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఉత్సవాల రోజుల్లో అమ్మవారు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

మిర్చికి మరింత మంచి ధర



మిర్చి కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు

నందిగామ : యార్డులో 2500 టిక్కీల మిర్చిని కొనుగోలు చేశారు. బుధవారం జరిగిన కొనుగోళ్లలో అత్యధికంగా రూ.8200 ధర లభించింది. కొనుగోళ్లను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, మిర్చి కొనుగోళ్లకు బయ్యర్ల సంఖ్య పెరుగుతున్నందున రానున్న రోజుల్లో రైతులకు మంచి ధర లభించే అవకాశం ఉందన్నారు. రైతులు బయట మార్కెట్‌లో మిర్చి అమ్మకుండా యార్డుకు రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కార్య దర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో సౌకర్యాలు కల్పించాలి



తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కంచికచర్లరూరల్ : హాస్టల్స్, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, విద్యార్థులకు సకాలంలో దుప్పట్లు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంచికచర్ల మండల శాఖ అధ్యక్షుడు హరీష్, నంది గామ డివిజన్ కార్యదర్శి నాగ అనిల్, ఎస్‌కె అనీఫ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం

- స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ గంగయ్య



కూచిపూడిలో ఇంటింటికి నీటికుళాయి ప్రారంభిస్తున్న గంగయ్య, ఆనంద్ తదితరులు

కూచిపూడి : కూచిపూడి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ గంగయ్య అన్నారు. సిలికానాంధ్ర సంస్థ కూచిపూడి గ్రామాన్ని దత్తత తీసుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా దుర్గానగర్‌లో ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి గంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కూచిపూడిలో నిర్మించనున్న సంజీవని వైద్యశాల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. వైద్యశాల నిర్మాణానికి విరాళాలిచ్చిన దాతలకు ట్యాక్స్ మినహాయింపు ఉంటుందన్నారు. జిల్లాకు రెండు మోడల్ గ్రామాలను తీర్చిదిద్ది అదే తరహాలో రాష్ట్రంలో అన్ని గ్రామాలను స్మార్ట్ గ్రామాలుగా అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు. 110 మున్సిపాలిటీల్లో వార్డులను కూడా ఆదర్శవార్డులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్, ఏపీ స్మార్ట్ విలేజ్ కన్సల్టెంట్ దీపక్, ఏపీ ఫౌండేషన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కృష్ణ, యునిసెఫ్ అధికారి డాక్టర్ జానకి రామ్, మాజీ సర్పంచ్ పెనుమూడి కాశీవిశ్వనాథం, పామర్తి శివకుమార్, తాతినేని పూర్ణచంద్రరావు, అన్నె రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ పోటీలు

జగ్గయ్యపేట: ఎస్జీఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ గణపతి విగ్రహ తయారీపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు మట్టి, పిండి, కూరగాయలు, పత్రాలు, పుష్పాలను ఉపయోగించి బొమ్మలు తయారు చేశారు. పి.విజయలక్ష్మి, ఆర్.గోపికుమార్, శ్రీకళలు తయారు చేసిన బొమ్మలకు తొలి మూడు బహుమతులు గెలుచుకున్నారు. ఎస్.ఈశ్వరయ్య శెట్టి, పి.రవిలు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన పర్యావరణ గణపతులు

ఇంటికి నిబంధనల కళ్లెం

● అడుగడుగునా అవాంతరాలు ● ఆరు దశల్లో జియో ట్యాగింగ్‌తో అవస్థలు

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం నత్తనడకన సాగుతోంది.ఈ పథకంలో లబ్ధిదారులుగా నమోదు అయిన దగ్గరనుంచి ఆశాఖ విధించిన నిబంధనలు పాటించాలంటే ఇళ్ల నిర్మాణాలు అడుగు కూడా ముందుకుపడని పరిస్థితి అని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ పథకం క్రింద ప్రయోజనం పొందేకంటే సొంతసొమ్ముతో ఇల్లు కట్టుకుంటేనే మేలన్న నిస్పృహ పేదలను ఆవరిస్తోంది. నిర్దిష్ట చదరపు గజాల్లోపు నిర్మాణంచేస్తేనే ప్రయోజనం. పథకం ప్రారంభానికి ముందు ఇంటి నిర్మాణ విస్తీర్ణంపై స్పష్టతలేకపోవడంతో పెద్ద కుటుంబాలవారు రెండు, మూడు కుటుంబాలు నివాసం ఉండేలా నిర్మాణాన్ని ప్రారంభించారు. మొదటి విడత వీరికి బిల్లులు చెల్లించి ఆ తరువాత ప్లింత్ ఏరియా ఎక్కువైందన్న కారణంతో వారిని అనర్హులుగా ప్రకటిస్తున్నారు.



నెక్కలం గొల్లగూడెంలో నత్తనడకన ఇంటి నిర్మాణం

నిరుపేదలు ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టింది. లబ్ధిదారులు ఎంపిక నుంచి నిర్మాణం చేసుకునే వరకు అనేక నిబంధనలు పెట్టారు. అవి తమకు తలనొప్పిగా ఉన్నాయంటూ పలువురు అంటున్నారు. ఇన్ని నిబంధనల నడుమ ఇంటిని నిర్మించుకోవడం కంటే సొంత సొమ్ముతో నిర్మాణం చేసుకుంటే మేలన్న భావాన్ని వారు వ్యక్తంచేస్తున్నారు..

-ఆగిరిపల్లి

జియోట్యాగింగ్‌తో ఇబ్బందులు

పునాదులకు గోతులు తీసిన దగ్గరనుంచి లింక్‌లెవల్ కు శ్లాబులెవల్‌కు శ్లాబు పూర్తిఅయ్యాక? ప్లాస్టింగ్ పూర్తిఅయ్యాక? రంగులు వేసిన తరువాత, ఒక్కో ఇంటిని ఆరు విడతలుగా జియో ట్యాగ్ చేయాలి. గృహనిర్మాణశాఖ సిబ్బంది కొరతతో సకాలంలోవారు అందుబాటులోలేక నిర్మాణాలు మందకొడిగా జరుగుతున్నాయి. నీటిలో ఏ స్థాయిలో జియోట్యాగ్ చేయకపోయినా బిల్లుకు బ్రేక్ పడినట్లే.. జియోట్యాగ్ అయ్యేవరకు నిర్మాణాలు నిలిపివేయాల్సి వస్తోంది. ఒక్కోమండలంలో 500ఇళ్లు నిర్మాణంలో ఉంటే వాటిని 3వేల సార్లు జియోట్యాగ్ చేయాలి. గృహనిర్మాణశాఖలో మండలానికి ఒకరిద్దరుకు మించి సిబ్బంది లేరు. దీంతో జియోట్యాగ్ ఇబ్బందికరంగా మారింది.

నిబంధనలు సడలించాలి..

ఆగిరిపల్లి మండలంలో 362మందికి పీఎంఏవై ఇళ్లు మంజూరయ్యాయి. వాటిలో 249 మందికి మంజూరు పత్రం కూడా అందజేశారు. వీరిలో 92మంది లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల నిర్మాణం చేస్తున్నారు. పథకంలోవున్న నిబంధనలు సడలించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరగడానికి సహకరించాలని అధికారులను లబ్ధిదారులు కోరుతున్నారు.

బ్యాంకు ద్వారా చెల్లింపులతో అవస్థలు

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు కూడా బ్యాంకు ఖాతా ద్వారానే చేస్తున్నారు. లబ్ధిదారుల్లో ఎక్కువ మంది పేదలే. వారికి జన్‌దన్ ఖాతాలే ఉన్నాయి. దాని నుంచి నెలకు రూ.5వేల నుంచి రూ.10వేలలోపు మాత్రమే నగదు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. దాంతో లబ్ధిదారుడు బ్యాంకు అకౌంట్‌లను కూడా మార్చుకోవాల్సి వస్తోంది. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులకు రూ.1.5 లక్షలు మంజూరు చేస్తుండగా, ప్రధానమంత్రి ఆవాస యోజన క్రింద రూ.2లక్షల వరకు లబ్ధి అందజేస్తున్నారు. 2011లో జరిగిన సోషల్ ఎకనామిక్ క్యాస్ట్‌ఎనలైజస్ ద్వారా ఎంపికచేసిన లబ్ధిదారులకు పీఎంఏవై ఇళ్ళు కేటాయించగా, వీరిలో అధిక శాతం మంది నిరుపేదలే కావడంతో ఈ ఇళ్ళనిర్మాణం పూర్తిగా మందకొడిగా సాగుతోంది.

అమ్మవారిగూడెంలో బోరుబావి మూసివేత



పూడ్చివేయిస్తున్న ఎస్సై ఎం.లక్ష్మణ్

ఆగిరిపల్లి: మండల పరిధిలోని అమ్మవారిగూడెంలో నిరుపయోగంగావున్న బోరు బావిని మంగళవారం రాత్రి ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్ మూసివేయించారు. గ్రామంలో బోరువేసి ఎటువంటి రక్షణచర్యలు లేకుండా బోరుబావిని పూడ్చకుండా విడిచిపెట్టినట్లుగా అందిన సమాచారం మేరకు ఎస్సై గ్రామానికి చేరుకుని గ్రామస్థుల సహకారంతో బోరుబావిని పూడ్చివేశారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు నిరుపయోగంగావున్న బోరుబావిని పూడ్చివేశామని, ఎక్కడైనా ఇటువంటి బావులు ఉన్నట్లుగా తమకు సమాచారమిస్తే ప్రమాదాలు జరగకుండా వాటిని పూడ్చివేసేందుకు చర్యలు చేపడతామని ఎస్సై చెప్పారు. బోరుబావి పూడ్చివేతకు స్పందించి చర్యలు చేపట్టిన ఎస్సైని గ్రామస్థులు అభినందించారు.

పాలకవర్గం మార్పుపై పావులు కదుపుతున్న ఆశావహులు

● నేడు విజయవాడలో జరిగే జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో తేలనున్న భవితవ్యం
● తిరువూరు మునిసిపల్ పాలకవర్గం ఒప్పందం ముగియడంతో మార్పుచేయాలని డిమాండ్

తిరువూరు: స్థానిక మునిసిపల్ పాలకవర్గాన్ని గత ఒప్పందం ప్రకారం మార్పుచెయ్యాలనే డిమాండ్‌తో ఆశావహులు ఒత్తిడి తెస్తున్నారు. విజయవాడలో గురువారం జరిగే జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఈ సమస్యను చర్చించి మార్పుపై తుది నిర్ణయం తీసుకునేందుకు స్థానిక అధిష్టానం సిద్ధం అవుతోంది. పాలకవర్గం మార్పుపై తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బుధవారం అశావాహులు స్థానిక నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 19న మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశంలో ఆశావహులతో పాటుగా కొందరు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాలకవర్గం మార్పుపై ప్రశ్నించారు. నాయకుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో కార్యకర్తలు సమావేశంలో బైఠాయించారు. 2014లో మునిసిపల్ ఎన్నికల అనంతరం తిరువూరు మునిసిపాలిటిలో 20 వార్డులకు గాను 12 వార్డులు టీడీపీ గెలుపొందడంతో మునిసిపల్ పాలన టీడీపీ వశం అయ్యింది. దీంతో పాలకవర్గం ఎంపికపై ప్రతిష్టంభన నెలకొంది. విజయవాడలో క్యాంప్ నిర్వహించి తొలి రెండున్నర సంవత్సరాలు చైర్‌పర్సన్‌గా కృష్ణకుమారి, వైస్‌చైర్మన్‌గా నరసింహారావు బాధ్యతలు నిర్వహించేలా, తదుపరి రాజకుమారి చైర్‌పర్సన్‌గా విజయకుమార్ వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించేలా పార్టీ పెద్దల సాక్షిగా ఒప్పందాలపై సంతకాలు చేశారు, గడువు పూర్తయిరా ఒప్పందం ప్రకారం పాలకవర్గం పదవులకు రాజీనామాలు ఇవ్వకపోవడంతో, మార్పుపై ఎన్నిసార్లు ప్రస్తావించినా నాయకుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో సమన్వయ కమిటీ సమావేశంలో కార్యకర్తలు ఆందోళనకు దిగారు. సమస్య తేలే వరకు ఇక్కడనుంచి కదలం అంటూ భీష్మించారు. స్థానిక పార్టీ పెద్దలు జిల్లా కమిటీ నాయకత్వంతో ఫోన్‌లో చర్చించి విజయవాడలో 24న జరిగే జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించి మార్పుపై నిర్ణయం ప్రకటిస్తామని బుజ్జగించారు. 'ఇప్పటి వరకు మీరు చెప్పినట్లు నడుచుకున్నాం, పార్టీకి మేము వ్యతిరేకం కాదు, పెద్దలు నాడు చేసిప ఒప్పందం అమలు చెయ్యాలని కోరుతున్నాం' అంటూ ఆశావహులు, కార్యకర్తలు సమావేశం నుంచి వెళ్ళిపోయారు. నేడు విజయవాడలో జరిగే జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో నాటి ఒప్పందంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



సమన్వయ సమావేశంలో ఆందోళన చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



కొల్లేటికోటలో హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

పెద్దింటమ్మ ఆదాయం రూ. 9.5 లక్షలు

కైకలూరు: కొల్లేటికోట పెద్దింటి అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకల, హుండీల మొక్కుబడుల లెక్కింపు చేశారు. బుధవారం గుడివాడ దేవాదాయశాఖ తనిఖీ అధికారి సురేష్ పర్యవేక్షణలో హుండీలను తెరిచారు. 92 రోజుల్లో అమ్మవారికి రూ. 9,56,611 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ లెక్కింపులో కైకలూరు రూరల్ పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్వయంభువు చిట్టి పిళ్ళారయ్యస్వామి

● రెండున్నర శతాబ్దాల నాటి ఆలయం ● 18 రోజుల పాటు స్వామి ఉత్సవాలు



బందరులో బుట్టాయిపేటలోని చిట్టి పిళ్ళారయ్య స్వామి దేవాలయం , (ఇన్‌సెట్‌లో స్వయంభువుగా వెలసిన స్వామి)

మచిలీపట్నం-టౌన్ : భక్తులు పిలిస్తే పలికే దైవంగా పేరు పొందిన చిట్టి పిళ్ళారయ్య స్వామి ఆలయంలో స్వయంభువుగా గణపతి వెలిసాడని ప్రతీతి. బందరు బుట్టాయిపేటలో 1773లో స్వామి స్వయంభువుగా వినాయక చవితినాడు వెలిసారు. రాజా కాండ్రేగుల జమిందార్ 1773లో ఆలయాన్ని స్థాపించారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌పై తమిళ సంప్రదాయ ప్రభావం ఉండటం వల్ల స్వామికి చిట్టి పిళ్ళారయ్య స్వామిగా నామకరణం చేశారు. తదాదిగా 244 ఏళ్లుగా ఆలయంలో వినాయక చవితి సందర్భంగా 18 రోజుల పాటు స్వామికి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆలయానికి ఏవిధమైన ఆస్తులు లేకపోయినప్పటికీ భక్తుల విరాళాలతో ఆలయం అభివృద్ధి చెందుతోంది.

1984లో వల్లభాంబా సమేత మహాగణపతి పంచాయతన క్షేత్రంగా రూపుదిద్దుకుంది. భక్త వల్లభుడుగా పేరు పొందిన మహాగణపతి ఆలయంలో అర్ధనారీశ్వర ఆలయం, సూర్యనారాయణస్వామి ఆలయం, బాలాత్రిపుర సుందరి ఆలయం, మహావిష్ణు ఆలయాలను నిర్మించారు. 2015లో ఆలయాన్ని పునరుద్ధరించారు. శిలాధ్వజప్రతిష్ఠ, నూతన నవగ్రహాలయ ప్రతిష్ఠలు జరిగాయి. కంచి కామకోటి పీఠానికి చెందిన జయేంద్ర సరస్వతి, విజయేంద్ర సరస్వతీ స్వాములు, హంపి విరూపాక్ష పీఠానికి చెందిన గోవిందానంద సరస్వతీ స్వామి ఆలయ మహాకుంభాభిషేక కార్యక్రమం జరిగింది. ప్రతి ఏటా మార్చిలో వైభవోత్సవాలు నిర్వహిస్తున్నారు.

25 నుంచి ఉత్సవాలు....

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఈనెల 25 నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు చిట్టి పిళ్ళారయ్య స్వామి దేవస్థానంలో విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం లక్ష్మీగణపతి హోమం, పూర్ణాహుతి, సాయంత్రం చతుర్వేద పారాయణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వెళ్లే రహదారిని పురపాలక సంఘం సీసీ రోడ్డుగా నిర్మించింది.

స్వామి లీలలు అనేకం



గణపతి 32 రూపాల్లో వల్లభాంబ రూపానికి ఒక ప్రత్యేకత. వల్లభాంబా సమేత మహాగణపతి స్వామి లీలలు ఎన్నో. ఈ గణపతిని మొక్కిన విద్యార్థులకు చదువులు బాగా వస్తున్నాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో శృతి సౌరభం నిర్మించాం. ప్రముఖుల ప్రవచనాలు ఏర్పాటు చేస్తున్నాం. స్వామిని స్తుతిస్తూ గాయకులు గానం చేస్తారు. లక్ష్మీగణపతి హోమంలో పాల్గొనడం ఒక అదృష్టంగా భావిస్తారు.

- విష్ణుభొట్ల సూర్యనారాయణశర్మ, ఆస్థాన విద్వాంసులు

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం



నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం. స్వామికి మొక్కుబడులు సమర్పించుకునే భక్తులు ఎక్కువగా వస్తున్నారు. వినాయకునికి ప్రీతికరమైన ఉండ్రాళ్లను వచ్చిన వారందరికీ అందిస్తాం.

- ఘంటసాల మురళీమోహనశర్మ

సరదా సాయంత్రం

● ఎమ్మెల్యే కల్పన పుట్టినరోజు సందడి
● పామర్రులో యువత కేరింత



నృత్యంలో జత కలసిన ఎమ్మెల్యే కల్పన



డ్యాన్స్ చేస్తున్న బాలలు, యువత

పామర్రు : నాలుగురోడ్ల కూడలిలో అమరాంధ్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సరదా సాయంత్రం సందడి నెలకొంది. యువతను ఉర్రూతలూగించేలా డీజేతో పాటలు, నృత్యాలు హోరెత్తించారు. అహో... ఒక మనసుకు నేడే పుట్టినరోజంటూ గాయకులు గీతాన్ని ఆలపించి ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా పేలుళ్ల మిరుమిట్లుగొలిపాయి. కూచిపూడి యువ యూత్ క్లబ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత నృత్యాలు స్థానికులను ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ యాంకర్ మల్లిక, అమరాంధ్ర యూత్ క్లబ్, తెలుగు విద్యార్థి సంఘం అధ్యక్షుడు కర్రి వెంకటభాస్కర్ యాంకరింగ్ సందడి చేశారు. కార్యక్రమ నిర్వహణకు ప్రముఖ వ్యాపారవేత్త కాట్రగడ్డ రమేష్ సహకరించగా ప్రసన్న జూనియర్ కళాశాల విద్యార్థులు, కురుమద్దాలి ఫ్రెండ్స్ సర్కిల్, యూత్ క్లబ్ సభ్యులు సేవలు అందించారు. యువతతో కలసి కల్పన స్టెప్స్ వేసి సందడి చేశారు.

వైభవంగా ముత్యాలమ్మ రథోత్సవం



ముత్యాలమ్మ రథోత్సవం

జగ్గయ్యపేట: పట్టణంలో ముత్యాలమ్మ రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ఉత్సవాలు ముగింపు సందర్భంగా ప్రతి ఏడాది రథోత్సవం నిర్వహించటం ఆనవాయితీ. దేవస్థానం నుంచి ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించిన రథంపై అమ్మవారిని ఉంచి పట్టణంలో ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మహిళా భక్తులు కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాలతో ఉత్సవ కమిటీ సభ్యులు అప్పన మణికుమార్, కొత్తా రమేష్, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీలకు సాలెంపాలెం విద్యార్థులు



సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీ తదితరులు

సాలెంపాలెం (కోడూరు): ఒంగోలులో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని సాలెంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన ఆర్.నాగలక్ష్మి, కె.నవీన, కె.కనకదుర్గ, లిఖిత, తనూజలు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి తెలిపారు. మంగళవారం విజయవాడలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ఈ విద్యార్థినులు ఎంపికయ్యారని, వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీ గాజుల లక్ష్మీప్రసాద్‌ను, విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

పెనమకూరు విద్యార్థి ఎంపిక



సుబ్రహ్మణ్యంను అభినందిస్తున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు, సీతారెడ్డి ఉపాధ్యాయులు

పెనమకూరు(తోట్లవల్లూరు) : మండలంలోని పెనమకూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎం.ఎస్.ఎన్.ఎం. సుబ్రహ్మణ్యం రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికవటం గర్వకారణమని సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడలో ఈ నెల 22న జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికలో సుబ్రహ్మణ్యం చక్కటి ప్రతిభ కనపరచి ఎంపికవటంతో బుధవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుంచి ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో సుబ్రహ్మణ్యం ప్రాతినిధ్యం వహించనున్నాడని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మున్నంగి సీతారెడ్డి తెలిపారు.

సినిమాలు

నటరాజ్	రతీమన్మధులు
రేవతి	గౌతమ్‌నంద
మినీ రేవతి	నిన్నుకోరి
వినాయక్	జయజానకినాయక
సిరికృష్ణ	లై
సిరి వెంకట్	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	నక్షత్రం
బృందావన్	దువ్వాడ జగన్నాధం
రామరాజు	టాయ్‌లెట్

రహదారులు అధ్వానం

- బీటలు వారిన రోడ్లు
- ప్రజల ఇక్కట్లు

మచిలీపట్నం-టౌన్ : కలెక్టర్ కార్యాలయానికి, బంగ్లాకు మధ్య బ్రహ్మపురంలోని సిమెంటు రోడ్లు కొన్ని బీట్లు వారాయి. కొన్ని కుంగిపోయాయి. నాణ్యతా లోపం కారణంగా ఈ రోడ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు నిర్మించిన మూడు నాలుగేళ్ళకే ఇలా ధ్వంసమవుతున్నాయి. నిత్యం జిల్లా అధికారులు ఈ మార్గంలోనే పర్యటిస్తారు. ఈ ప్రాంతంలోని రోడ్ల దుస్థితిపై పట్టించుకోవాలని బ్రహ్మపురం, గాంధీనగరం ప్రజలు కోరుతున్నారు.



బ్రహ్మపురంలో అధ్వానంగా రహదారులు



దోమల నివారణకు మందును పిచికారి చేయిస్తున్న సర్పంచ్

పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

మచిలీపట్నం-రూరల్ : పరిసరాల శుభ్రతతోనే దోమలను నివారించవచ్చునని ఎస్.ఎన్.గొల్లపాలెం సర్పంచ్ మట్టా మోహన నాంచారయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎస్.ఎన్. గొల్లపాలెం పంచాయతీలోని పలు కాలనీల్లో మురుగు కాల్వల్లో మందు లను స్ప్రే చేయించారు. ప్రతిఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని గ్రామస్థులకు సూచనలు చేశారు.

మట్టి వినాయకుని పూజించండి

మచిలీపట్నం-టౌన్ : పట్టణ ప్రజలు మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ సెంటర్‌లోని విఘ్నేశ్వరునికి ఛైర్మన్ బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. వినాయకుని కొలిస్తే శుభకార్యాలకు ఏవిధమైన విఘ్నాలు కలుగవన్నారు. గత మూడేళ్ళుగా పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసందర్భంగా ఛైర్మన్ పురప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చలమలశెట్టి రమేష్, తాడికొండ బసవ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ లీగల్ ఇన్‌చార్జిగా కల్యాణ్

మచిలీపట్నం-టౌన్ : మునిసిపల్ లీగల్‌సెల్ ఇన్‌చార్జిగా బొర్రా వెంకట కల్యాణ్‌ను నియమించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కమ్మగంటి రామస్వామి పెడన మునిసిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎ-2లో ఉన్న కల్యాణ్ లీగల్ అంశాలకు ఇన్‌చార్జిగా నియమించారు.

పేదలకు 'చంద్రన్న బీమా' వరం

మచిలీపట్నం-టౌన్ : పేదలకు చంద్రన్న బీమా ఒక వరమని మునిసిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్థానిక 29వ వార్డులో ఇటీవల మృతి చెందిన అల్లాభక్షు కుటుంబ సభ్యులకు బుధవారం ఛైర్మన్ చంద్రన్న బీమా సొమ్ము అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇలియాస్‌పాషా, సనకా నాగులు, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు. కాగా, స్థానిక 29వ వార్డులో గుండెపోటుతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త అడపాల కాళీ మృతికి ఛైర్మన్ సంతాపం వ్యక్తం చేశారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీపీఎస్ సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ

మచిలీపట్నం-టౌన్ : సర్వీసు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ, సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో జరగనున్న మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సత్య నారాయణ కోరారు. స్థానిక ట్రజరీ కార్యాలయం సమావేశపు హాలులో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం 107, 121 జీవోలు మంజూరు చేసిందన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య పాఠశాల మైదానం వరకు జరగనున్న ర్యాలీలో వివిధ జిల్లాలకు చెందిన సీపీఎస్ ఉద్యోగులు, ఏపీ జేఏసీ నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, శోభన్‌బాబు, రవి, నాంచారయ్య, రఘురాం, హరీష్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు ఆంధ్రకేసరి 'టంగుటూరి'

మచిలీపట్నం-రూరల్ : తెలుగుజాతికి ఆదర్శనీయుడు టంగుటూరి ప్రకాశ పంతులని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ మచిలీపట్నం నియోజకవర్గ కో- ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. బుధవారం రామానాయుడు పేటలోని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో జరిగిన ప్రకాశం పంతులు 146వ జయంతి కార్యక్రమంలో ఫణికుమార్ మాట్లాడారు. ఈసందర్భంగా పలువురు నాయకులు టంగుటూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువత టంగుటూరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్యం, బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ వాడపల్లి బాలాజీ సువర్ణకుమార్, వలంటీర్ బొడవరపు ప్రసూన, కైలాసపతి, గాదె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో టంగుటూరి ప్రకాశ పంతులుకి నివాళులర్పిస్తున్న నాయకులు ఫణికుమార్, తదితరులు

'టంగుటూరి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి

నేటి సమాజం టంగుటూరి ప్రకాశం పంతులుని స్ఫూర్తిగా తీసుకొని నడుచుకోవాలని ఎంపీడీవో జి.వి.సూర్యనారాయణ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన తన గురువు చూపించిన బాటలో ఉన్నత విద్యను అభ్యసించి, న్యాయవాదిగా, సంఘ సేవకుడుగా, రచయితగా, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ఎదిగిన వైనం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఏపీవో అశోక్, పంచాయతీరాజ్ ఏఈ జవహర్‌లాల్, సర్పంచులు అంగడాల రామకృష్ణ, శ్రీపతి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



నూతన బైక్‌ను ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ షేక్ హుస్సేన్

మార్కెట్లోకి బజాజ్ సిటి 100 అల్లాయ్

మచిలీపట్నం-టౌన్ : బజాజ్ కంపెనీ విడుదల చేసిన సిటి 100 అల్లాయ్ బైక్ మైలేజిని ఇస్తుందని ట్రాఫిక్ డీఎస్పీ షేక్ హుస్సేన్ అన్నారు. వరుణ్‌బజాజ్ షోరూంలో బుధవారం డీఎస్పీ సిటి 100 నూతన బైక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫ్ స్టార్టర్‌తో కస్టమర్లకు అదనపు సౌకర్యం కలుగుతుందన్నారు. బజాజ్ తూర్పుకృష్ణా ఏజీఎం ఎం.బి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ కొత్త సిటి 100 పొడవాటి 28 అంగుళాల సీటును అమర్చారన్నారు. ఎలాంటి రోడ్లపైన అయినా సౌకర్యవంతమైన రైడింగ్ చేసేవిధంగా బైక్‌ను అమర్చారన్నారు.

బీచ్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

మచిలీపట్నం-టౌన్ : మంగినపూడి బీచ్‌కు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.13 కోట్లతో 14 కి.మీ ఈరోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు పథకాలు రూపొందించారు. అయితే మొదట విడతగా 4 కి.మీ రోడ్డు నిర్మాణానికి మాత్రమే ఆమోదముద్ర పడింది. చిలకలపూడి రైల్వేగేటు నుంచి కొత్త డాబాల సెంటర్ వరకు, బీచ్ మూల మలుపు నుంచి కొత్తూరు టర్నింగ్ వరకు మరో బీటీ రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచారు. దీంతో సర్వే చేసి రోడ్డు పక్కల ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ నాలుగు లైన్ల రోడ్డు మధ్యలో గ్రీనరీ పెంచేందుకు పథకాలు రూపొందించారు. మంగినపూడి బీచ్ అభివృద్ధిలో భాగంగా యాత్రికులకు ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా నాలుగులైన్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం ఒక శుభ సూచకం. ఇందులో భాగంగా మొదటి విడతగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణం కోసం ముమ్మరంగా రోడ్ల పక్కన ఉన్న చెట్లు తొలగించే పనులు ప్రారంభించారు. రోడ్డుకు ముందు భాగాన, చివరి భాగాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించనుండగా రెండవ విడతగా మిగిలిన 10 కి.మీ రోడ్డు పనులకు ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఏదిఏమైనా రోడ్ల విస్తరణతో బీచ్‌కు వెళ్ళే యాత్రికులు ప్రమాదాల బారి నుంచి బయటపడే అవకాశాలు ఏర్పడనున్నాయి.

గ్రామీణ డాక్ సేవక్ సమ్మె విరమణ

మచిలీపట్నం-టౌన్ : గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు బుధవారం సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు. మంగళ వారం వరకు ఉద్యోగులు ఏడు రోజుల పాటు సమ్మె నిర్వహించారు. సంఘ నాయకులతో డైరెక్టర్ జనరల్ జరిపిన చర్చల్లో కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలుచేస్తామని అం గీకరించడంతో సమ్మె విరమించినట్టు బందరు డివిజన్ గ్రామీణ తపాలా సంఘ నాయకులు వి.వినోదరావు, కార్యదర్శి టి.ఎన్.ఆర్. ప్రకాష్‌లు తెలిపారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు బి.సుబ్రహ్మణ్యం నాయకత్వం వహించిన పులి వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సరైన శిక్షణ లేని వారితో వైద్యమా?

మచిలీపట్నం-టౌన్ : సరైన శిక్షణ లేని ఆర్ఎంపీలకు వైద్యులకు ఇచ్చే సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల సమాజ ఆరోగ్యానికి ప్రమాదం సంభవిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బందరు పట్టణ శాఖ అధ్యక్షుడు డాక్టర్ బి.శ్రీనివాసాచార్య అన్నారు. ఐఎంఏ హాలులో బుధవారం జరిగిన వైద్యుల సమా వేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ప్రభుత్వ ఎంసీఐ నిబంధనలకు వ్యతిరేకంగా వైద్య ఆరోగ్య నియా మకాలను జరుపుతోందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె.వి.ఆర్.కుమార్, డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ వీరంకి రామ మోహనరావు, డా.యోగ లింగేశ్వరరావు, డా. బాల సుబ్ర హ్మణ్యేశ్వరరావు తదితరులు మాట్లాడారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్, ఆర్డీవో సాయిబాబు, చిత్రంలో తహసీల్దార్ నారదముని



బందరు కోనేరుసెంటర్‌లో టంగుటూరి జయంతి సభకు హాజరైన విద్యార్థులు

'టంగుటూరి' త్యాగాలు ఆదర్శం

మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్ : మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం రేవతి టాకీసు సెంటర్ నుంచి కోనేరుసెంటర్ వరకు జరిగిన విద్యార్థుల ర్యాలీని చైర్మన్ బాబాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోనేరుసెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సైమన్ గో బ్యాక్ అంటూ ప్రకాశం పంతులు చూపిన చొరవను దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించారన్నారు. యావదాస్తిపాస్తులు స్వాతంత్ర్య ఉద్యమానికి ఖర్చు పెట్టారన్నారు. అవసాన దశలో సరైన దుస్తులు, భోజనానికి డబ్బులేని పరిస్థితిని చవి చూశారన్నారు. ఆర్డీవో సాయిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నా ప్రకాశం పంతులు ఒక సామాన్యుడిలా ప్రజల వద్దకు వచ్చే వారన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో గిరికుమారి, ఎంఈవో ప్రసాద్, తహసీల్దార్ నారదముని, యు.శ్రీనివాసరావు, నాయకులు ఫణికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

మునిసిపల్ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం జరిగింది. ప్రకాశం పంతులు చిత్రపటానికి చైర్మన్ బాబాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటేష్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ కళాశాలలో....

హిందూ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌బాబు, రవితేజ, సత్యలత, రజని తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో...

జిల్లా గ్రంథాలయంలో జరిగిన ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాల్లో ఉప గ్రంథాలయ అధికారి నగేష్ పాల్గొన్నారు.



బందరు రామానాయుడుపేట సెంటర్‌లో సిద్ధమవుతున్న వినాయకుని పందిరి

'చవితి'కి ఏర్పాట్లు పూర్తి

మచిలీపట్నం-టౌన్ : వినాయక చవితి సందర్భంగా పట్టణంలో వివిధ దేవా లయాలు, కూడలి ప్రాంతాల వద్ద చలువ పందిళ్ళు వేస్తున్నారు. స్థానిక రామా నాయుడుపేటలోని సిద్ధిబుద్ధి సమేత మహా గణపతి దేవాలయం వద్ద నిలువెత్తు పం దిరి వేశారు. పెద్ద పెద్ద లారీలు, బస్సులు పందిరిలో నుంచి వెళ్ళే విధంగా ఇనుప రాడ్లతో పందిరి వేశారు. పందిరిని అంగ రంగ వైభవంగా అలంకరించారు. జిల్లా పరిషత్ సెంటర్, మూడుస్తంబాల సెంటర్‌లోని వినాయకుని ఆలయాలను అంగరంగ వైభ వంగా అలంకరించారు. బైపాస్ రోడ్డులో యువభక్త బృందం అందమైన వేదికను అమరుస్తున్నారు. పట్టణంలో దాదాపు 80 వరకు చిన్న, పెద్ద పందిళ్ళు వేస్తున్నారు. సంతోష్ హోటల్ వద్ద నిలువెత్తు వినాయక ప్రతిమను ఏర్పాటుచేస్తున్నారు. కోనేరుసెంటర్, గిలకలదిండి, వలందపాలెం, శారదానగర్, తదితర ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా పందిళ్ళు వేశారు.



బందరు ఐదు రోడ్ల సెంటర్‌లో ...

సుప్రీంకోర్టు తీర్పుపై బీజేపీ హర్షం

మచిలీపట్నం-టౌన్ : ముస్లిం మహిళలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల న్యాయవాది, బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కూనపరెడ్డి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాది సోడిశెట్టి బాలాజీ ఆధ్వ ర్యంలో బుధవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. యూపీ ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ చేసిన వాగ్దానం మేరకు సుప్రీం కోర్టు తీర్పు రావడం ముదావహమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ పంతం గజేంద్ర, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తోట రంగనాథ్, నూకల శేషయ్యానాయుడు, నల్లూరి మురళీకృష్ణ, చలమలశెట్టి రామకృష్ణ, హరికృష్ణ తది తరులు పాల్గొన్నారు.



ఆక్రమణలను తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

మచిలీ పట్నం- టౌన్ : పట్టణంలో ఆక్రమణలు తొలగించే కార్యక్రమం కొనసాగుతోంది. టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు మార్జిన్లలో ఆక్రమణలను తొల గించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం-రూరల్ : ప్రభుత్వం రైతు సమస్య లను పరిష్కరించ టానికి ఏర్పాటు చేసిన సదావ కాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తహసీల్దార్ నారద ముని అన్నారు. బుధ వారం మండల పరిధిలోని గోక వరం, తపశిపూడి గ్రామాల్లో జరిగిన మీఇంటికి-మీభూమిలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ శాఖ అధికారులంతా రైతు సమస్యలు పరిష్కరించడానికి గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ తమ పొలాలకు సంబంధించి ఏవైనా సమస్యలు అర్జీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గరాటరాజు, ఆర్ఐ బొర్రా అనురాధ, సర్వేయర్ గొవాడ రాజబాబు, వీఆర్వో చూడమణి, తదితరులు పాల్గొన్నారు.



మీ ఇంటికి మీ భూమిలో అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ నారదముని తదితరులు



పర్యావరణాన్ని పరిరక్షించాలి

- మట్టి గణపతి ప్రతిమలు పంచిన విద్యార్థులు

పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బుధవారం మట్టి వినాయక ప్రతిమలు పంచారు. ఎకో ఫ్రెండ్లీ కార్యక్రమం కింద విద్యార్థులు స్వయంగా మట్టి వినాయక ప్రతిమలు తయారుచేసి ఇంటింటికీ పంపిణీ చేశారు. గత 15 ఏళ్ళుగా నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి ఇంటింటికీ తిరిగి పంచుతున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు విద్యాసంస్థ అధినేత వి.సుందరరాం బహుమతులు అందజేశారు. **- మచిలీపట్నం-టౌన్**

ముగిసిన ఆదిభొట్ల ఆరాధనోత్సవాలు

మచిలీపట్నం-కల్చరల్ తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న హరికథా పితామహుడు ఆదిభొట్ల నారాయణ దాసు ఆరాధనోత్సవాలు బుధవారం వైభవంగా ముగిసాయి. స్థానిక ఈడేపల్లి ప్రసన్నాంజనేయ స్వామి కల్యాణ మండపంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రముఖ హరి కథాకళారులను సత్కరించారు. ముగింపు సభకు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. తెలుగు వారు గర్వంతో చెప్పుకునే హరికథకు పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు కళాకారులు కృషి చేయాలన్నారు. మడమల రాంబాబు సహకారంతో నిర్వహించిన ఈ ఉత్సవాలలో హంసా అవార్డు గ్రహీత చందు భాస్కర రావును సత్కరించారు. ఈ కార్యక్రమాలలో భవిష్య, అప్పినేతి పోతురాజు, దత్తాత్రేయ శర్మ, రాధికారాణి, ప్రమీల, శిరీష, మహాలక్ష్మి తదితరులు ప్రసంగించారు. అనంతరం అన్నమయ్య హరికథను నేమాని మహాలక్ష్మి గానం చేశారు. ఈ కథకు దక్షిణామూర్తి వయొలిన్‌పై సహకరించారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝూన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి
2) డి	7) సి	12) ఎ
3) బి	8) బి	13) సి
4) ఎ	9) ఎ	14) సి
5) బి	10) డి	15) ఎ

16) సి	23) ఎ	30) బి
17) బి	24) డి	31) ఎ
18) బి	25) సి	32) డి
19) సి	26) సి	33) డి
20) ఎ	27) సి	34) డి
21) డి	28) ఎ	35) సి
22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: **28** **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: **23**
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఎ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఎ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఎ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: **19**
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** **6**
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర

గూడూరు: మండలంలోని ఆకుమర్రు గ్రామంలో జిల్లా సర్వేయర్ విజయకుమార్ మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు విజయకుమార్ పేర్కొన్నారు. సర్పంచ్ బొల్లా అంకబాబుతో సమస్యలపై చర్చించారు. అనంతరం స్థానిక పాఠశాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రసన్నలక్ష్మి, వీఆర్వో కాకుళేశ్వర రావు, మండల సర్వేయర్ నారాయణరావు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

- సమాచార లోపంతో సుమారు 250 మంది గైర్హాజరు
- జి.కొండూరులో ఆలస్యంగా ప్రారంభం
- దరఖాస్తుదారుల పడిగాపులు


హాలు బయట వేచి చూస్తున్న అభ్యర్థులు

కృత్తివెన్ను: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించి నిరుద్యోగ యువతకు ఆర్థిక భరోస కల్పించేందుకు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలు తూతూమంత్రంగా సాగుతున్నాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్‌ల పరిధిలో కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఎక్కువ మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలు హాజరు కాలేకపోయారు. ఆలస్యంగా సమాచారం అందుకున్న అభ్యర్థులు హడావిడిగా ఇంటర్వ్యూలకు హాజరైనప్పటికీ కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను తీసుకు రాలేకపోయారు. ఏదోలా వచ్చిన వారికి కూడా పాట్లు తప్పలేదు. ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని అధికారులు తెలియ జేయడంతో అభ్యర్థులంతా ఆ సమయానికి కార్యాలయానికి చేరుకున్నారు. కానీ అధికారులు మాత్రం 12 గంటల వరకు రాకపోవటంతో అప్పటివరకు అభ్యర్థులకు పడిగాపులు తప్పలేదు. ఇంటర్వ్యూలకు స్టీరింగ్ కమిటీ సభ్యులు కూడా చాలా వరకు గైర్హాజరయ్యారు. దీంతో వారు లేకుండానే ఇంటర్వ్యూలు జరిగాయి. కార్యదర్శులు, కార్యాలయ ఉద్యోగులు లేకపోవటంతో ఉన్న సిబ్బందితోనే ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు అధికారులకు తిప్పలు తప్పలేదు. ఆలస్యంగా ఇంటర్వ్యూలు ప్రారంభమవడంతో సాయంత్రం 6.30 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు తిండితిప్పలు మానుకుని అభ్యర్థులు పాట్లు పడ్డారు. అధికారులకు సైతం ఇబ్బందులు తప్పలేదు. కార్యక్రమంలో ఎంపీపీ వలవల సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎండీవో కళావతి, సర్పంచ్ జోసఫ్, కూనసాని శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు మూసివేయాలంటూ ధర్నా

పెడన: స్థానిక కొత్తపేట రైల్వేగేటు సమీపంలో పునఃప్రారంభించిన మద్యం దుకాణం ఎదుట మహిళలు బుధవారం నిరసన తెలిపారు. గతంలో ఈ దుకాణం ఎదుట మహిళలు ధర్నా చేయడంతో నిర్వాహకులు అప్పట్లో షాపును మూసి వేశారు. కోర్టు అనుమతి ఇచ్చిందంటూ నిర్వాహకులు బుధవారం నుంచి దుకాణం తెరచి మద్యం విక్రయాలు ప్రారంభించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు షాపు తెరిచామని వారు షాపు ఎదుట బోర్డు కూడా పెట్టారు. తిరిగి మద్యం విక్రయిస్తుండటంతో మహిళలు షాపు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మద్యం షాపు ఎదుట మహిళలు నిరసన వ్యక్తం చేస్తున్నారన్న సమాచారం అందుకున్న ఎస్సై గణేష్‌కుమార్ అక్కడకు వెళ్లి నిరసన కార్యక్రమాన్ని ఉపసంహరింప చేశారు. మద్యం విక్రయాలకు కోర్టు అనుమతి ఇచ్చినందున కోర్టులోనే తేల్చుకోవాలని ఆయన మహిళలకు సూచించారు. కార్యక్రమానికి సీపీఎం నాయకులు సజ్జా మూర్తిరాజు, గోరు రాజు మద్దతుగా నిలిచారు.గ

ఉపాధి నిధులతో శ్మశానాల అభివృద్ధి

పెడన రూరల్: శ్మశానాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం నిధులు దోహదపడుతున్నాయని పుల్లపాడు సర్పంచ్ గరికముక్కు జోజిబాబు పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లోని శ్మశానాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించినట్లు టెక్నికల్ అసిస్టెంట్ దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. పుల్లపాడు, మడక, అచ్చయ్యవారిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్మశానాభివృద్ధి పనులను బుధవారం వారు పరిశీలించారు. ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల నిధులతో దహనవాటిక, విశ్రాంతి మందిరం, నీటి సౌకర్యం, ప్రహరీ, గేటు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్ర కేసరి టంగుటూరికి ఘన నివాళి


పెడన మునిసిపల్ కార్యాలయంలో...


గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో..

పెడన: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ప్రకాశం పంతులును తెలుగువారు ఆంధ్ర కేసరిగా గౌరవించారని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బండారు ఆనందప్రసాద్, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, గరికముక్కు చంద్రబాబు, మునిసిపల్ ఉద్యోగులు వెంకటేశ్వరరావు, మీనాకుమార్, వేణు, గిరిప్రసాద్, ఆదిలున్నీసా, ఇలియాస్ పాల్గొన్నారు.

గూడూరులో భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు కల్పించేందుకు పోరాటం చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు ధీరోదత్తుడు అని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించారన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, దేవిక, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో క్యూ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటు

పెడన రూరల్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాదారుల సౌకర్యార్థం క్యూ మేనేజ్‌మెంట్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు బ్రాంచి మేనేజర్ ఎస్ శ్యాంబాబు తెలిపారు. స్టేట్ బ్యాంక్‌లో ఖాతాదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా నగదు లావాదేవీలు, లోను పేమెంట్లు, గోల్డ్ లోను, పాస్‌బుక్‌పై ఖాతా ఎంట్రీ తదితర సేవలు పొందే వారు ఆయా కౌంటర్ల వద్ద నిలబడి సమయం వృథా చేసుకోకుండా క్యూ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా టోకెన్లు పొందాలన్నారు. టోకెన్ పొందిన ఖాతాదారుడి నెంబర్ స్క్రీన్ పై కనబడిన తర్వాత సంబంధిత కౌంటర్ వద్దకు సేవలు పొందాలన్నారు. ఖాతాదారులకు అంజలి, నాగబాబులు క్యూ ఎంఎస్ సేవలు ఏ విధంగా వినియోగించుకోవాలో తెలియజేశారు.



టోకెన్ తీసుకుంటున్న ఖాతాదారులు

కోడిగుడ్లను ఉచితంగా సరఫరా చేయాలి


సమావేశంలో పాల్గొన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

పెడన: మండల పరిధిలోని మధ్యాహ్న భోజనం కార్మికుల యూనియన్ సమావేశం బుధవారం పట్టణంలో నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కోడిగుడ్లు పేరుతో రూ.2.35 కోత విధించడంపై సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోడిగుడ్లను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ ప్రతినిధులు హేమసుందరరావు, భాగ్యలక్ష్మి, చేవూరి ఉదయలక్ష్మి, రాజకుమారి, ఎం.రాజారత్నం, పృధ్వీ, కోటయ్య పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన

కృత్తివెన్ను: మానవ అక్రమ రవాణాలను అడ్డుకోవడంపై క్రాసా, మైచాయిస్ సంస్థల ప్రతినిధులు విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించారు. మండలంలోని నీలిపూడిలో మానవ అక్రమ రవాణపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మానవ అక్రమ రవాణ, గృహహింస, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అక్రమ రవాణా జరగకుండా బాలబాలికలను, స్త్రీలను ఏవిధంగా సంరక్షించుకోవాలన్న అంశంపై చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల వెంకట సూర్య నర్సింహారావు, క్రాసా డైరెక్టర్ ఏసుపాదం, రజిని తదితరులు పాల్గొన్నారు.

వీవీఆర్‌కు బీజేపీ ఇన్‌చార్జి పదవిపై హర్షం


నియామకపత్రం అందుకుంటున్న వీవీఆర్

గూడూరు: వీవీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం అవుతుందని పార్టీ మండల అధ్యక్షుడు తలుపుల కృష్ణారావు పేర్కొన్నారు. బీజేపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జిగా వాకా వాసుదేవరావు నియమిస్తూ ఉత్తర్వులు అందజేయడంపై మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, బి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆముదాలపల్లిలో 'పొలం పిలుస్తోంది'

బంటుమిల్లి: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆముదాలపల్లి గ్రామంలో బుధవారం రైతులకు ఏవో అనంతలక్ష్మి అవగాహన కల్పించారు. రైతులు పొలాల్లో కలుపు నివారణ మందులు వాడకుండా కూలీలతో కలుపు తీయించాలన్నారు. దుబ్బు, అంకురం ఏర్పడే సమయంలో కాంప్లెక్స్ ఎరువులు వాడకూడదన్నారు. ఎకరానికి 50 కిలోల యూరియా వాడితే అన్ని విధాలా మంచిదన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

హోమియో వైద్య శిబిరం వాయిదా

బంటుమిల్లి: బంటుమిల్లి కాంతి కేంద్రం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెలా నాలుగో శుక్రవారం నిర్వహించే ఉచిత హోమియో వైద్య శిబిరం వినాయక చవితి సందర్భంగా వాయిదా పడింది. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సేవాట్రస్టు సభ్యులు వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

బంటుమిల్లిలో ప్రతి బుధవారం నేత్ర పరీక్షలు

బంటుమిల్లి: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి బుధవారం నేత్ర వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి శ్యాంబాబు తెలిపారు. ప్రతి మంగళవారం కృత్తివెన్నులోను, ప్రతి బుధవారం బంటుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పంపిస్తామని తెలిపారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

గుడ్లవల్లేరు: ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్‌ల రుణాల కోసం బుధవారం వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 182 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిని ఎంపీడీవో ఎ.వి. రమణ, మండల రుణ కమిటీ సభ్యులు ఇంటర్వ్యూ చేశారు. కార్యక్రమంలో కూరాడ ఎంపీటీసీ సభ్యురాలు పులి సునీత, ఎస్. వెంకటేశ్వరరావు, కరీం, రెడ్డిపాలెం బెల్లకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో రమణ

ప్రకాశం జీవితం ఆదర్శనీయం

గుడివాడ (రాజేంద్రనగర్): టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి మహోన్నత నేతల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంకర్ అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమం, ప్రకాశం పంతులు జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత ఆశయాలతో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమాజహితం కోసం పనిచేసిన నేతలను మరువరాదన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డి.జె.ఎస్. కుమార్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శివనాథ్ పాల్గొన్నారు.

షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన ప్రకాశం పంతులు తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభలో గ్రంథాలయ అధికారిణి రమాదేవి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి. ప్రసాద్, సిబ్బంది రవిచంద్ర పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్. శంకర్


నందివాడలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో సువర్ణరాజు


కొత్తవరం ఎంపిపిఎస్ స్పెషల్ పాఠశాలలో...

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు బుధవారం కౌతవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శశికళ, మోకా మాధవరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఆకుల అరుణ పాల్గొన్నారు.

నందివాడలో...

నందివాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి ఎంపీడీవో సువర్ణరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి, అభివృద్ధికి టంగుటూరి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...

గుడివాడ రూరల్: స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషనర్‌కు ఎదురొడ్డి నిల్చిన ధీశాలి అని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌లు మదన్‌మోహన్‌రావు, ప్రసాద్‌బాబు, ఏఎస్లై ఎన్. వెంకటేశ్వరరావు, ఎంఆర్ఐ కృష్ణ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ అవార్డు గ్రహీత లస్కర్ రామకృష్ణను సత్కరిస్తున్న గుత్తా చంటి

విధి నిర్వహణలో నిబద్ధత అవసరం

గుడివాడ టౌన్: విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తే అవార్డులు వాటంతటవే వస్తాయని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) అన్నారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించిన కొమరవోలు రామకృష్ణస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ లస్కర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో గుత్తా చంటి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు మేలు జరిగేలా కృషి చేయడం వల్లే రామకృష్ణకు అవార్డు వచ్చిందన్నారు. రామకృష్ణను తోటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకొని పేరు తెచ్చుకోవాలని శివరామకృష్ణ కోరారు. డీఈ కొడాలి బాబు, ఏఈలు సరోజ, అబ్దుల్ మస్తాన్‌బేగ్, ఫ్రాన్సిస్, నారాయణరావు, లస్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రమణకుమార్, శ్రీనివాసరావు, రైతు మిత్ర సభ్యులు పాల్గొన్నారు.


హైస్కూల్ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో భవిరి శంకరనాథ్‌బాబు

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

గుడ్లవల్లేరు: ఎస్ఈఆర్ఎం హైస్కూల్‌లో 150 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కోసం ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ భోజన ప్లేట్లను ఆ హైస్కూలు ఉపాధ్యాయిని భానుమతి స్పాన్సర్ చేశారు. ఎంపీడీవో శంకర్‌నాథ్‌బాబు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం. రమణ, సుధాకర్, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

నందివాడ: ఐక్యరాజ్య సమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేలా అందరూ కృషి చేయాలని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. జిల్లా పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాజా రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక స్త్రీశక్తి భవనంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అంశంపై ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రపంచ ప్రజల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యతరాల సంక్షేమం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఐక్యరాజ్య సమితి 2015 ప్రకటించిందన్నారు. ఈ లక్ష్యాలను 2030లోగా సాధించేలా దిశ నిర్దేశాలను నిర్ధారించిందన్నారు. ఏరియా కోఆర్డినేటర్ రంగారావు మాట్లాడుతూ ఎజెండాలో నిర్దేశించిన విధంగా 17 లక్ష్యాలు, 16 ఉప లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్. లంకపల్లి పురుషోత్తం, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిటీ మేనేజర్ డి. సాంబశివరావు, టి. మధుసూదనరావు, కె. రాజేష్, పి. ఏసురత్నం, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు మంజూరు

మున్సిపల్ చైర్మన్ యలవర్తి, మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ టౌన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ తదితర కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన అందరికి ప్రభుత్వం రుణాలు అందజేస్తుందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. స్థానిక కమ్మవారి సత్రంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం లక్ష్యం 782 యూనిట్లు కాగా క్రిస్టియన్ మైనారిటీకి 8 యూనిట్లు, ఎస్సీకి 408, బీసీకి 134, కాపుకు 175, మైనారిటీలకు 43 యూనిట్లని చెప్పారు. కాగా మొత్తం 2,586 దరఖాస్తులు వచ్చాయన్నారు. బిసి కార్పొరేషన్‌కు 846 మంది, ఎస్సీ కార్పొరేషన్‌కు 520, కాపు కార్పొరేషన్‌కు 550, ఎస్టీకి 27, మైనారిటీకి 638 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, 2,151 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. మొత్తం 16 బ్యాంక్‌లకు సంబంధించి అధికారులు,


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి, పక్కన మాజీ ఎమ్మెల్యే రావి

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా

గుడివాడ టౌన్: అసంఘటిత కార్మికులకు, పేదలకు చంద్రన్న బీమా ధీమా అవుతుందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. స్థానిక నాగవరప్పాడులో లారీ ప్రమాదంలో మృతిచెందిన తోట ప్రభుదాస్ కుటుంబానికి చంద్రన్న బీమా పథకంలో మట్టిఖర్చుల క్రింద రూ. 5 వేలను బుధవారం అతని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం వల్ల పేదలకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, టీడీపీ నేతలు అంగడాల సతీష్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38	క్యారెట్	46	దోస	10	కంద	24
వంకాయ	24	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	బీట్‌రూట్	22
బీర	14	ఉల్లిపాయలు	21	చేమదుంప	25	కీరదోస	20
బెండ	18	గోరుచిక్కుడు	20	క్యాబేజీ	20	బీన్స్	58
దొండ	22					కాప్సికం	49
కాకర	10						
మిర్చి	20						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	ప్రతిక్షణం
శ్రీలక్ష్మి :	ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజి :	ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఆనందోబ్రహ్మో
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

గుంతలతో బాధలు ఇంకెన్నాళ్లు?

గుడివాడ రూరల్: గుడివాడ రూరల్ మండలం సిద్దాంతం, శెరీవేల్పూరు వెళ్ళే రహదారి గుంతలమయంగా ఉండి వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. రోడ్డు మధ్య భాగం మలుపులలో పెద్ద పెద్దగుంతలు ఏర్పడి వర్షపునీరు రోడ్డులోనే నిల్వ ఉండడం వల్ల కనిపించక నానా అవస్థగా ఉంది. సిద్దాంతం, శెరీవేల్పూరు, శెరీదింటకుర్రు గ్రామాల ప్రజలు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మలుపులుగా ఉండడం వల్ల రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలలో పడి ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ రోడ్డు నుంచే మోటూరు, కైకలూరు తదితర ప్రాంతాలకు గుడివాడ నుంచి వెళ్ళకుండా బైపాస్‌రోడ్డుపై వెళుతున్నారు. ప్రతిరోజు వందలాది మంది ఈ రహదారి వెంట ప్రయాణం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంతలను పూడ్చాలని, ఆ మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



గోతులమయంగా ఉన్న సిద్దాంతం వెళ్లే ప్రధాన రహదారి

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ కనకదుర్గ

గుడివాడ రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సమన్వయంతో కృషి చేద్దామని ఎంపీపీ బోయిన కనకదుర్గ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఆమె అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయరావు ప్రసంగిస్తుండగా కొంతమంది ఎంపీటీసీ సభ్యులు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివరాలు ప్రజాప్రతినిధులకు తెలియచేయాలని కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతున్నప్పుడు గ్రామాలలో తాగునీరు సరఫరా చేసేటప్పుడు మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని దొండపాడు ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి కోరారు. గ్రామాలలో జరుగుతున్న మెడికల్ క్యాంప్‌ల సమాచారాన్ని స్థానిక ప్రజాప్రతినిధులకు అందించాలని కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్ పశువైద్యాధికారి జి. రామకృష్ణను కోరారు. ఆటోనగర్ డ్రైనేజి మొత్తం చౌటపల్లి, గుడివాడ పంటకాలువలకు పైపుల ద్వారా కలుపుతున్నారని, గత పది సంవత్సరాల నుంచి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇరిగేషన్ అధికారులు ఏమి చేస్తున్నారని శెరీదింటకుర్రు సహకారం సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు. మండలంలో ప్రతి గృహానికి మొక్కలు పంపిణీ చేస్తున్నామని వెలుగు అధికారులు చెబుతున్న సమయంలో మోటూరు సహకార సంఘం అధ్యక్షుడు గంటా పాలసులోచనరావు కల్పించుకొని తమ గ్రామంలో ఒక్క ఇంటికి కూడా మొక్కలు అందించలేదని చెప్పారు. వలివర్తిపాడు ఎంపీటీసీ సభ్యుడు కళ్ళేపల్లి శంకరరావు, లింగవరం సర్పంచ్ నర్సారెడ్డి పంపిణీ చేసిన మొక్కలను పంచాయతీ కార్యాలయం వద్ద పడేశారని, ఇప్పటివరకు వాటిని ఎవరికి పంపిణీ చేయలేదని విమర్శించారు. ఎంపీడీవో కల్పించుకొని వాటిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ బోయిన కనకదుర్గ

అజెండాపై సభ్యుల అభ్యంతరం

అజెండాలోని అంశాలపై ఎంపీటీసీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆమోదించలేదు. మల్లాయిపాలెం ఎంపీటీసీ సభ్యుడు నేతలు సుబ్బారావు, వలివర్తిపాడు సభ్యుడు కళ్ళేపల్లి శంకరరావు తదితరులు తమకు తెలియకుండా అజెండా తయారు చేశారని, ఇది ఆమోదించడం లేదని ఎంపిపి బోయిన కనకదుర్గతో సహా అజెండాను తిరస్కరించారు. ఎంపీడీవో కె. జ్యోతి మాట్లాడుతూ సభ్యులందరికీ సమాన నిష్పత్తిలోనే నిధులను అందజేశామన్నారు. తహసీల్దార్ అబ్దుల్‌రెహమాన్ మస్తాన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత అంశాలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం: రావి

గుడివాడ రూరల్: కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గుడివాడ మార్కెట్‌యార్డులో ఆటో వర్కర్స్ యూనియన్ ఎన్నిక జరిగింది. గౌరీశంకరపురంలో ఉండే ఆటో వర్కర్లు నూతన కమిటీని రావి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షుడు, ఎం ఏలియంకు, ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు అంగడాల సతీష్‌కు అభినందనలు తెలిపారు. గుడివాడ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరీశంకరపురం దగ్గర ఖాళీగా ఉన్న పోలీస్ ఔట్‌పోస్టును తొలగించి యూనియన్‌కు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, నందివాడ టీడీపీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రులు, ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు అంగడాల సతీష్ తదితరులు ప్రసంగించారు.

మన్నికైన వాహనం సిటి-100 బైక్

గుడివాడ టౌన్: అత్యధిక మైలేజి ఇచ్చే మన్నికైన వాహనం ఎలక్ట్రికల్ స్మార్ట్ సిటి -100 బైక్ అని ప్రాంతీయ రవాణాశాఖాధికారి సురేష్‌కుమార్ అన్నారు. స్థానిక పంచవటి కాలనీలో వరుణ్ బజాజ్ షోరూమ్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ స్మార్ట్ సిటి-100 మోటారు సైకిల్‌ను బుధవారం ఆయన మార్కెట్‌లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువధర, అత్యధిక మైలేజి ఇచ్చే సిటి -100ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చన్నారు. నూతన టెక్నాలజితో ఎలక్ట్రిక్ స్టార్ట్‌ను ప్రవేశపెట్టిడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో వరుణ్ బజాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌టివో సురేష్‌కుమార్

వండర్ కిడ్స్‌లో దంత వైద్య శిబిరం

గుడివాడ (రాజేంద్రనగర్): చిన్నారులు చాక్లెట్‌లు, మిఠాయిలు, బిస్కెట్‌లు లాంటి తినుబండారాలు అధికంగా తింటారు కాబట్టి దంత సంరక్షణపై తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని స్టార్ డెంటల్ ఎక్స్‌పర్ట్స్ వైద్యులు డాక్టర్ సంతోష్, డాక్టర్ చంద్రపూర్ణిమలు అన్నారు. స్థానిక వండర్ కిడ్స్ పాఠశాలలో స్టార్ డెంటల్ ఎక్స్‌పర్ట్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యులు దంత పరీక్షలు నిర్వహించి వారి కుటుంబంలోని నలుగురు సభ్యులకు ఫీజు రాయితీని ఇచ్చే ప్రివిలేజ్ కార్డును అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎండి విష్ణుచైతన్య, ప్రిన్సిపాల్ వడ్డాది కృష్ణకుమారి, పులపా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగికి రూ. 5 వేల ఆర్థిక సాయం

గుడివాడ టౌన్: పక్షవాతంతో బాధపడే వారి కోసం ప్రభుత్వం అసుపత్రులలో ప్రత్యేక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని జనసేన నేత బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. స్థానిక పెద ఎరుకపాడులో శుభంకర మానవ మహోదయ క్షేత్రం ఆధ్వర్యంలో నిర్వాహకులు రామిశెట్టి మురళి తండ్రి రామిశెట్టి వెంకటసుబ్బారావు వర్ధంతిని పురస్కరించుకొని కోలగాని బసవజ్యోతికి రూ. 5 వేల నగదును బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, సోమేశ్వరరావు, కె.ఎల్. రాజ, శ్రీనివాస్‌మూర్తి, బోగాది ఎర్రబాబు తదితరులు మాట్లాడారు.

సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయం

గుడివాడ టౌన్: ముస్లిం మహిళల తలాక్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురుషుల దయాదాక్షిణ్యాలపై ముస్లిం మహిళలు ఈ కాలంలో కూడా జీవించడం అనాగరిక చర్య అన్నారు. ప్రగతిశీల మేధావులతో తక్షణమే కేంద్రం ప్రభుత్వం చర్చించి శాసనాల ప్రక్షాళనకు నడుం భిగించాలన్నారు. సమావేశంలో బీజేపీ మహిళా విభాగం నేతలు శలంక్కాయల లీలావతి, నందివాడ రాధారాణి, గుత్తికొండ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

పాత పైప్‌లైన్‌లకు మోక్షం

నందివాడ: పోలుకొండలో పాత పైపులైన్‌లకు మోక్షం లభించింది. సర్పంచ్ బోయిన నాగశ్రీనివాసరావు చొరవతో గ్రామంలోని అన్ని కాలనీ ల్లోనూ పాత పైపుల స్థానంలో కొత్త పైపులు నిర్మిస్తున్నారు. అదనంగా ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం పనిచేయడం ప్రారంభించ డంతో కొత్త పైపులైన్‌లు నిర్మిం చడం వల్ల గ్రామంలో తాగునీరు సక్రమంగా అందేందుకు మార్గం సులువైంది. కొత్త కనెక్షన్లకు సైతం పంచాయతీ వారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ నాగశ్రీనివాసరావు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

గుడివాడ (రాజేంద్రనగర్): రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం 2012కు ముందు ఉన్న కేసులను రోజువారి పద్ధతిలో సత్వరమే పరిష్కరించాలని ఉత్తర్వులు జారీ చేయడం వల్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర ఒత్తిడికి గురవుతారని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ రహంతుల్లా షరీఫ్, కార్యదర్శి కె. మురళి అన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఉత్తర్వులకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బుధవారం బహిష్కరించారు. తక్షణం ఉత్తర్వులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ నాయకులు డి. వీరయ్య, ఎస్.వి. సుబ్బారావు, కుటుంబరావు, దస్తగిరి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గంటా రమేష్ మనోహర్ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో సత్ఫలితాలు

గుడివాడ రూరల్: రైతులు ఆధునిక పద్ధతులు ఉపయోగించుకొని వ్యవసాయం చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని ఏడీఏ పాపయ్యనాయుడు అన్నారు. శుక్రవారం కల్వపూడి అగ్రహారం గ్రామంలో క్షేత్ర సందర్శన జరిగింది. వ్యవసాయ శాఖ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలాల్లో ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వి. సరళ, మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావు తదితరులు పాల్గొన్నారు.

దొండపాడులో మీ ఇంటికే మీ భూమి

గుడివాడ రూరల్: మండలంలో పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్‌డీల్‌లు దరఖాస్తులు చేసుకున్న వారందరికి అందజేశామని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. బుధవారం దొండపాడు పంచాయతీ కార్యాలయంలో మీ ఇంటికే మీ భూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదమ్ములు వ్యవసాయ భూమిని వాటాలు పంచుకున్నప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా పంచుకోవాలని చెప్పారు. అలా పంచుకోవడం వల్ల వారి హక్కులు లబిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దె వెంకటరామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి రైతులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ ఆజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూపిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపుర

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపుర
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నారు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. ఆజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) ఆజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.సెహగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరఫున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి	
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ	
3) బి	8) బి	13) సి	18) బి	25) బి	32) డి	
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి	
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి	
			21) డి	28) ఎ	35) సి	
			22) సి	29) డి	36) డి	

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - గ్రౌండ్ డ్యూటీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి : జయ జానకీ నాయక
మాగంటి : నేనే రాజు నేనే మంత్రి

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకీ నాయక

పట్టిసీమ వల్లే సార్వాకు సాగునీరు

టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో జయమంగళ

మండవల్లి(లోకుమూడి): డెల్టా దిగువ ప్రాంతానికి సైతం జూన్ నెలా ఖారు కల్లా సార్వా సాగుకు పుష్కలంగా నీరు సరఫరా చేసేందుకు పట్టిసీమ ప్రాజెక్టు దోహదపడిందని కైకలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండవల్లి మండలం లోకుమూడిలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన కైకలూరు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులకు సాగు, తాగునీరు సరఫరా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రయోగాత్మకమైన రీతిలో పట్టిసీమ ప్రాజెక్టును ప్రారంభించారని, ఇదే డెల్టాకు వరంగా మారిందన్నారు. గ్రామాల్లో టీడీపీ ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జయమంగళ కోరారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు మాట్లాడుతూ, రైతుల సంక్షేమం టీడీపీ వల్లే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కైకలూరు, కలిదిండి జడ్పీటీసీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, నున్న రమాదేవి, కలిదిండి ఎంపీపీ బండి లక్ష్మి, కలిదిండి మార్కెటింగ్ యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్‌చౌదరి, కలిదిండి,ముదినేపల్లి, మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, చలగళ్ళ శోభనాద్రిచౌదరి, తలారి వెంకటస్వామి, జిల్లా తెలుగురైతు నాయకుడు చలసాని జగమోహనరావు, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, రవికుమార్, పళ్లెం వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, కొత్తూరు విఠల్, బండి తులసీరావు, ఘంటసాల శ్రీనివాసరావు, వీరబత్తిన సుధా, కైకలూరు మండల వైస్ ఎంపీపీ అధ్యక్షుడు ఎండీ రహీమ్, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, చిత్రంలో కమ్మిలి, విజయలక్ష్మి

కరాటే ఛాంపియన్ ముదినేపల్లి విద్యార్థులు



పతకాలు సాధించిన ముదినేపల్లి సహాయమాత విద్యార్థులు



కరాటే పోటీల్లో ప్రతిభ చూపించిన ముదినేపల్లి లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు

ముదినేపల్లి: విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఈ నెల 20న జిల్లాస్థాయిలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలో ముదినేపల్లి విద్యార్థులు ఆరు స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలను కైవసం చేసుకొని ఛాంపియన్‌లుగా నిలిచారు. పోటీల ఫలితాలను బుధవారం నిర్వాహకులు ప్రకటించారు. స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్‌కు చెందిన చందుశ్రీ, సాయిభాస్కర్, నిఖిల స్వర్ణ పతకాలు సాధించగా, నిశ్చేశ్వరిముగ్ధ, కోటప్రోలు ధనుష్‌సాయి వెండి పతకాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ బి. రఘురామయ్య తెలిపారు. వీటితో పాటు స్థానిక సహాయమాత విద్యార్థులు నాగమణికంఠ, సాత్విక్, జశ్వంత్ సత్యసాయిరామ్ స్వర్ణ పతకాలు, సాయికుమార్, చిన్ని చైతన్య, ధనుష్‌సాయి, జాన్‌సుందర్‌పాల్, సాయిరామ్, చరణ్ విద్యార్థులు వెండి పతకాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ హనీష్ తెలిపారు. విజేతలను పైరెండు స్కూళల్లో అధ్యాపకులు అభినందించారు.

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

కలిదిండి : గురుపూజోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఎంఈవో నరేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఎంఆర్‌పీ కార్యాలయంలో మండల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ సెప్టెంబరు 5న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు సతీష్, శ్రీనివాస్, అనంతలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ వైద్యుల హర్షం


కైకలూరు: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీ డాక్టర్‌లకు చట్టబద్ధత కల్పిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఆర్‌ఎంపీ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. 40 సంవత్సరాలుగా ఆర్‌ఎంపీ వైద్యులను చట్టబద్ధత కల్పించాలని ఎనలేని పోరాటం చేశామని దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్యఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చట్టబద్ధత కల్పించడం పట్ల కైకలూరు, మండవల్లి మండలాల ఆర్‌ఎంపీ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వి. రమణరావు, ప్రధాన కార్యదర్శి ఎం. విజయ్ కుమార్ కృతజ్ఞతలను తెలిపారు.

‘చవితి’కి ముమ్మరంగా ఏర్పాట్లు





ముదినేపల్లిలో వివిధ ఆకృతులలో వినాయకుడి విగ్రహాలు





విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న శిల్పి పెద్దిరాజులు

ముదినేపల్లి : వినాయక చవితి వస్తుందంటేనే గణనాథుల విగ్రహాల తయారీ సందడి సందడిగా ఉంటుంది. గ్రామాల్లో ఆనవాయితీగా ఆచార సంప్రదాయాల ప్రకారం నిర్వహించే చవితి ఉత్సవాలకు ఒక పక్క నిర్వాహకులు విస్తృతస్థాయిలో ఏర్పాటు చేస్తుండగా మరో పక్క మండపాల్లో ప్రతిష్ఠించేందుకు గణనాథులను శిల్పులు పెద్ద సంఖ్యలో తయారు చేస్తున్నారు. ముదినేపల్లిలో పెదగొన్నూరుకు చెందిన కలిదిండి పెద్దిరాజులు తయారు చేసి రూపొందించిన వివిధ ఆకృతులలోని విగ్రహాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నెమలి వాహనంపై వినాయకుడు, పరమశివుడుతో కలిసి వినాయకుడు ఇలా రకరకాల రూపాల్లో అభయమిచ్చే విధంగా రూపొందించిన వినాయకుడి విగ్రహాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదిలా ఉండగా వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు గ్రామ గ్రామాన మండపాలను నిర్మించి ఏర్పాట్లు చేస్తున్నారు.



బైపాస్‌రోడ్డులో వినాయకచవితి ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్న పందిర్లు

● **కైకలూరు:** వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించేందుకు భారీఎత్తున చవితి పందిర్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో యువకులు వీధివీధిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు వివిధ రకాల పూలతో, విద్యుద్దీపాలతో పందిర్లను అలంకరిస్తున్నారు. కైకలూరు బైపాస్‌రోడ్డు, పండ్ల వర్తక సంఘం, బ్రహ్మంగారి గుడివీధి, కుమ్మరి బజార్, వెలమపేట తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పందిర్లను ఏర్పాటు చేశారు. భారీ విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు.

అన్నసమారాధన

కైకలూరు: గంగానమ్మ ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు తులసీపూర్ణ దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కైకలూరుకు చెందిన కెవిఎన్‌ఎం నాయుడు, జెట్టి శ్యామ్, సింహాద్రి రాంబాబు, పచ్చిగోళ్ళ రాజా ఆర్థిక సహకారంతో చేశారు. పూజా కార్యక్రమాల్లో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దూలం నాగేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

పోలీసుల అనుమతి తప్పనిసరి

కైకలూరు: వినాయక చవితి ఉత్సవాలకు కమిటీ సభ్యులు పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కైకలూరు సీఐ రవికుమార్ హెచ్చరించారు. బుధవారం కైకలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి ఉత్సవాల కమిటీ సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామాల్లో వినాయకచవితి పందిర్లు వేసి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మైక్, పందిర్లకు పోలీస్ అనుమతి పొందాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు తీసుకోకుండా ఎవరైనా ఉత్సవాలు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని, ఫ్లెక్సీలను కాపాడుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని సూచించారు.

‘భక్తి కీర్తన’లో గిన్నీస్ రికార్డుకు తరలిన మహిళలు



గిన్నీస్ రికార్డు కొరకు భక్తికీర్తనలో పాల్గొన్న శ్రీమన్నారాయణగోష్టి మహిళలు

కైకలూరు: భక్తికీర్తనలో గిన్నిస్ రికార్డు కొరకు నిర్వహించిన కార్యక్రమంలో కైకలూరుకు చెందిన 12 మంది మహిళలు పాల్గొన్నారు. ఇటీవల కర్నూల్ జిల్లా మంత్రాలయంలో మొగల్తూరు శాస్త్రి ఆధ్వర్యంలో పురందరదాస్ కీర్తనలు, 108 ఆంజనేయస్వామి కీర్తనలను ఆలపించారు. కైకలూరుకు చెందిన శ్రీ మన్నారాయణగోష్టి అధ్యక్షురాలు సీహెచ్ హేమలత ఆధ్వర్యంలో పలువురు మహిళలు తరలివెళ్లారు. గిన్నిస్ రికార్డు కొరకు నిర్వహించిన పోటీల్లో ఈ ప్రాంత మహిళలు పాల్గొనడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

వాతావరణ సమతుల్యతకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న ఆలయ చైర్మన్ నరసయ్య, ఆలయ మేనేజర్ సింగనపల్లి

కలిదిండి : వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గ్రూపు దేవాలయాల మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా కోరకొల్లులోని సోమేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన తరువాత వాటిని సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పాతాళ భోగేశ్వరస్వామి, నాగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకెం నరసయ్య, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి

కైకలూరు: స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు మహోన్నతమైనవని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. కైకలూరు శాఖా గ్రంథాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ బండి సత్యవతి, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీనునాయక్, బ్రహ్మణ సంఘ రాష్ట్ర నాయకుడు అడవి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ప్రకాశంపంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కైకలూరు వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకాశం పంతులు జయంతి నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, గ్రంథాలయాధికారి ఐ.వి.వి. రామారావు, టీడీపీ నాయకులు వీరబత్తిన సుధ, పంది రాధాకృష్ణ, బ్రహ్మణ సంఘ నాయకులు ఆర్.వి. శేషగిరిరావు, మద్దూరి ప్రసాద్, బందా సత్యనారాయణ ప్రసాద్, శివప్రసాద్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పామర్రు
4
కృష్ణా ●గురువారం 24 ఆగస్టు 2017
పామర్రు । తోట్లవల్లూరు । పమిడిముక్కల । మొవ్వ । పెదపారుపూడి

కార్పొరేషన్ ఏర్పాటుపై ఆర్యవైశ్యుల హర్షం

పామర్రు : ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించడంపై ఆర్యవైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పామర్రులో బుధవారం విలేకర్ల సమావేశంలో సంఘాధ్యక్షుడు బొగ్గరపు జాలయ్య మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో తమలోని పేదలు ఆర్థికంగా అభివృద్ధిచెందే అవకాశం ఏర్పడుతుందన్నారు. తమ సమస్యలపై స్పందించిన సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవుల ఎంపికలో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు మానేపల్లి రఘురాంబాబు, పంచాయతీ సభ్యుడు పరిశ నాంచారయ్య, మానేపల్లి సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన దంపతులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

● నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కిక్కిరిసిన అతిథిగృహం

పామర్రు : ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన జన్మదిన వేడుకలు బుధవారం పామర్రులోని ఆర్అండ్బీ అతిథిగృహంలో కోలాహలంగా జరిగాయి. తొలుత ఆమె కేకు కట్ చేసి తనభర్త దేవీప్రసాద్‌కు తినిపించారు. టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పూలమాలలతో ముంచెత్తారు.

పామర్రు పసుపుమయం..

ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాన రహదారుల్లో ఫ్లెక్సీలను మండల తెలుగుదేశం ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. డివైడర్ల మధ్యలోకూడా వీటిఏర్పాటుతో రహదార్లన్నీ పసుపుగామారాయి. జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, టీడీపీ అధికార ప్రతినిధి పొట్లూరి కృష్ణబాబు దంపతులు అభినందనలు తెలిపారు.

సర్పంచ్‌ల సంఘం...

గుడివాడ డివిజన్ సర్పంచ్‌ల సంఘాధ్యక్షుడు బలుసు హరికిరణ్, పామర్రు సంఘం అధ్యక్షురాలు కొసరాజు స్వప్న, పసుమర్రు, అయినంపూడి, పెరిశేపల్లి సర్పంచ్‌లు బొప్పన కుసుమకుమారి, బొప్పన భరత్‌కుమార్, చాపరాల నాగవల్లి అభినందనలు తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ....

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీలో టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు దగ్గుపాటి ఫణీంద్రనాథ్, కనకదుర్గ దేవస్థాన సభ్యుడు పాముర్తి విజయశేఖర్, టౌన్ టీడీపీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి, తెలుగుయువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు, వీరంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, డీసీ వైస్ చైర్మన్ గొట్టిపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ చెరుకూరి జానకిరామారావు, చాపరాల వెంకటరమణ, పెరిశేపల్లి టీడీపీ అధ్యక్షుడు చెరుకూరి వెంకటబాబూజీ, యార్లగడ్డ వెంకట్రావు, కురుమద్దాలి టీడీపీ అధ్యక్షుడు నూతక్కి శివరామ కృష్ణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జోగి శ్రీనివాస రావు, నీటి సంఘాధ్యక్షుడు కొసరాజు వెంకటేశ్వర రావు, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, ఉప్పలపాటి అనిల్, ఉప్పలపాటి విఘ్నేశ్వరరావు, కనకమేడల వెంకటేశ్వరరావు, బొప్పన కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

ఎంపీపీలు దగ్గుపాటి ఉష, మంగమ్మ, వైస్ ఎంపీపీ లాజరస్, బావురపల్లి పద్మజ, పద్మా రాయుడుతోట, ఎంపీటీసీ సభ్యులు తాతా స్వప్న, పరుచూరి లక్ష్మీప్రసన్న ఎమ్మెల్యే దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. టౌన్ ఆర్యవైశ్య సంఘాధ్యక్షుడు బొగ్గరపు జాలయ్య, వాసవీ క్లబ్ అధ్యక్షుడు మానేపల్లి రఘురాంబాబు, పంచాయతీ సభ్యుడు పరిశ నాంచారయ్య, మానేపల్లి సత్య సాయి, తహసీల్దార్ ఎం. పద్మకుమారి, ఎస్సై బి. అభిమన్యు శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కాగిత కొండజెమ్మీ, పామర్రు మండల నాయకుడు యడ్ల అప్పారావు అభినందనలు తెలిపారు.

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే...

తనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, టీడీపీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం

పెదపారుపూడి : పొలం పిలుస్తోంది ద్వారా రైతులను చైతన్య పరచాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నా ఈ విషయంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. కొర్నిపాడులో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి తెలియచేయకపోవడంతో రైతులు హాజరుకాలేదు. వ్యవసాయాధికారులు పొలాలను పరిశీలించుకుని రోడ్డు వెంట వెళ్లే రైతులను ఆపి వారికి అవగాహన కల్పించారు. పొలం పిలుస్తోందికి హార్టికల్చర్, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధకశాఖ, పాల ఉత్పత్తిదారుల సంఘం, ఫిషరీస్, చెరువు పరిశోధన సంస్థ తదితర శాఖలు హాజరుకావాలని ఆదేశాలున్నాయి. వాటిని తుంగలో తొక్కుతున్నారు. ఉద్యాన, చెరువుల సంబంధిత అధికారులు హాజరుకాకపోవడంపై తమకు సలహాలు, సూచనలు ఇచ్చే వారులేక ఇబ్బందులుపడుతున్నామని రైతులంటున్నారు. గ్రామ సభలకు వస్తున్నా కనీసం అల్పాహారం కూడా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం నిధులిస్తున్నా ఎందుకు ఖర్చు చేయడంలేదని ప్రశ్నిస్తున్నారు. వరినాట్లలో తలమాడు తెగులు ఎక్కువగా కనిపిస్తుందని, దాని నివారణకు మందులు పిచికారి చేయాలని వ్యవసాయాధికారి సమీరజ రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో అపర్ణ, సర్పంచ్ మేకల లక్ష్మీసుభాషిణి పాల్గొన్నారు.

జింకుధాతు లోపాన్ని నివారించాలి : ఏవో

గోపువానిపాలెం (పమిడిముక్కల): రైతులు జింకుధాతులోపాన్ని సత్వరమే నివారించాలని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సౌజన్య అన్నారు. గోపువానిపాలెంలో బుధవారం పొలంపిలుస్తోంది జరిగింది. పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో సమావేశమయ్యారు. అనంతరం క్షేత్ర పరిశీలనలో భాగంగా వరి పొలాన్ని పరిశీలించారు. ఏవో కనుమూరి లక్ష్మణరావు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లిలో పొలం పిలుస్తోంది

పామర్రు: జమీగొల్వేపల్లిలో పొలం పిలుస్తోంది బుధవారం నిర్వహించారు. వ్యవసాయాధికారి బత్తిన రంగనాథ్‌బాబు మాట్లాడుతూ ఊదవంటి కలుపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఏఈవో డి.హరిక, ఎంపీఈవోలు కొమ్మకూరి పావని, చేదుర్తిపాటి ఆమోసు, లక్ష్మీ, దాసు పాల్గొన్నారు.

ఇక ప్రజాసేవకే పూర్తి సమయం

మాజీ ఎమ్మెల్యే డి.వై.దాస్



కూచిపూడి : ప్రజాసేవకే పూర్తి సమయం కేటాయించ నున్నట్లు పామర్రు మాజీ ఎమ్మెల్యే డి.వై.దాస్ తెలిపారు. ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ఓటమి అనంతరం వ్యాపారఅంశాలపై దృష్టి సారించానన్నారు. అవి పూర్తైనట్లు తెలియజేశారు. సెప్టెంబరు ఒకి నుంచి ప్రజాసేవకు పూర్తి సమయం కేటాయించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గతంలో తనకున్న అనుభవం, అధికారులతో ఉన్న పరిచయాల దృష్ట్యా సమస్యల పరిష్కారాలు సులభంగా చేయటానికి ఆస్కారం ఉంటుందన్నారు. మీరు ఏ పార్టీలో చేరబోతున్నారన్న ప్రశ్నకు ప్రస్తుతం ఫలానా పార్టీలో చేరాలన్న ఆలోచన ఏమీ లేదని, ప్రజలకు సేవ చేయటమే తనకు ముఖ్యమన్నారు. రానున్న రోజుల్లో ప్రజల అభిప్రాయాలకనుగుణంగా నడుచుకుంటానని దాస్ తెలిపారు. పామర్రు నియోజకవర్గ ఏర్పాటులో దాస్ ప్రముఖపాత్ర పోషించి 2009ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. డి.వై.దాస్ తాజా ప్రకటనతో రాజకీయంగా నియోజకవర్గ ప్రజలకు దగ్గరై 2019 ఎన్నికలకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

గృహ, దుకాణ యజమానుల ఆందోళన

నిడుమోలు (కూచిపూడి): విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గృహాలు, దుకాణాలు కోల్పోయిన బాధితులు బుధవారం నిడుమోలులో రాస్తారోకో చేశారు. ఒక్కొక్కరికీ ఒక్కో విధమైన నష్టపరిహారం కాకుండా అందరికీ 2013 చట్టప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. నోటీసులు ఇవ్వకుండా భవనాలు కూల్చివేస్తున్నారని ఆరోపించారు. నోటీసులు ఇచ్చిన 60 రోజులకు భవనాలు, దుకాణాలు తొలగించే వెసులుబాటు ఉన్నప్పటికీ త్వరితగతిన కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మద్దుల బసవయ్య, కొండిశెట్టి సత్యనారాయణ, పంది శ్రీనివాసరావు, అద్దెపల్లి ప్రసాద్, అబ్దుల్ అజీజ్, తుళ్లూరి వెంకటేశ్వరరావు, గెల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువు చల్లాలి

పామర్రు : పెదమద్దాలిలో యెర్నేని సీతామహాలక్ష్మి వ్యవసాయ భూమిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేంద్రియ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని బుధవారం వ్యవసాయాధికార్లు పరిశీలించారు. ఇన్‌చార్జి ఏడీఏ ఎన్.రమాదేవి, ఆత్మ బీటీఎం కొడాలి నర్మద, ఎంపీఈవోలు లక్ష్మి, ఆమోసు, రైతు వై. శేషగిరిరావు సందర్శించారు. ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వానపాము ఎరువులో ద్రవ రూప జీవ ఎరువులైన ఫాస్ఫేట్ సాల్యూబులైజింగ్ బాక్టీరియా (పి.ఎస్.బి), అజటోబాక్టర్ (నత్రజని జీవన ఎరువు) కలిపి చల్లాలని సూచించారు.



పెదమద్దాలిలో సేంద్రియ ఎరువుల తయారీ

చవితికి చలువ పందిళ్లు

పమిడిముక్కల: చవితి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతిమలు మట్టితో చేసిన వాటిని వాడాలనే ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. గుర్రాలంకలో బాల గణేష్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మట్టి విగ్రహాలను వాడాలని, వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించారు. వీరంకిలాకుకు చెందిన జైగౌడ్ మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు రామకృష్ణ తెలిపారు. నిర్వాహకులు తగిన అనుమతులు పొందాలని ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

పామర్రు : అడ్డాడలోని శ్రీఅరవింద ఇంటిగ్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పర్యావరణానికి హాని కలుగకుండా మట్టితో వినాయక ప్రతిమలను తయారుచేసి బుధవారం పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ పదలపర్తి సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ అందరూ మట్టి ప్రతిమలనే వినియోగించేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, ఇతరులకు అవగాహన కలిగించాలన్నారు. పాఠశాల ఆవరణలో పందిరి వేసి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రవిశంకర్, శ్రీదేవి, సుధ, ప్రసన్న, కవిత, రమణ, సుధాకర్ పాల్గొన్నారు.



విద్యార్థులు తయారుచేసిన మట్టి ప్రతిమలు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

పామర్రు : అగ్నిప్రమాదాల నివారణపై జయా వైద్యశాలలో బుధవారం పామర్రు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కలిగించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక అధికారి ఇ.వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు వివరించారు. భవనాల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలన్నారు. లేకుంటే షార్ట్‌సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రమాదాలను నివారించే విధానాన్ని ప్రదర్శించారు.

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: పటేల్ ఎసైఆర్
నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

చవితి పందిళ్ల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

పెదపారుపూడి : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో పందిళ్ల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై డి.సందీప్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో నిర్వాహకులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ విగ్రహం పెట్టే స్థల యజమాని అనుమతి పత్రం జతచేయాలన్నారు. విద్యుత్‌శాఖ అనుమతి, అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నిర్వాహకుని ఆధార్ జిరాక్స్ ఇవ్వాలన్నారు.రాత్రివేళ మండపం దగ్గర ఒకరు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనం ప్రదేశం, తేదీ, ఊరేగింపులో పాల్గొనేవారి వివరాలను తెలపాలన్నారు.

లంక భూములను పరిశీలించిన జేసీ

తోట్లవల్లూరు : దేవరపల్లి లంకలో రైతుల పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వటంపై వివాదం ఏర్పడగా బుధవారం జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు భూములను పరిశీలించారు. పట్టా భూముల్లో ఇసుక మేట వేయటంతో ఇసుక తొలగింపుకి కొందరు రైతులు అనుమతులు పొందారు. ఇక్కడ ఇసుక తవ్వకాలు జరిపితే పక్క పొలాలు కోతకు గురై తమ భూములు ఏటిపాలవుతాయని రైతులు కె.శివప్రసాద్, ఎ.వీరయ్య, అంజయ్య, వెంకటేశ్వరరావు, శివన్నారాయణ, డి.వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులను కలెక్టర్ రద్దు చేశారు. బుధవారం జాయింట్ కలెక్టర్ అక్కడ భూములను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని జేసీ తెలిపారు. తహసీల్దార్ జి.భద్రు, మైనింగ్ అధికారులు ఉన్నారు.


దేవరపల్లిలంకలో భూములను పరిశీలిస్తున్న జేసీ గంధం చంద్రుడు

ఇంటర్వ్యూలకు 800 మంది హాజరు

తోట్లవల్లూరు : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 800 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఎంపీడీవో ఎస్‌ఈ పద్మసుధ తెలిపారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల నుంచి రుణాలు పొందేందుకు 889 మంది దరఖాస్తు చేసుకున్నారు. జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి, ఈవోపీఆర్డీ అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు బొమ్మారెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ (కూచిపూడి) : అభ్యర్థులకు బుధవారం మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగుల కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శర్మ, ఎంపీటీసీ సభ్యులు చిగులూరి నాగేశ్వరరావు, షరీఫ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మొవ్వలో ఫిజిక్స్ వర్క్‌షాపు

మొవ్వ (కూచిపూడి): భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మొవ్వ వీఎస్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ప్రాక్టికల్ ఫిజిక్స్ వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో నోబెల్ బహుమతులు పొందిన శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. కాంతి ధర్మాలు, విద్యుత్, విద్యుదైస్కాంతం, గురుత్వాకర్షణ, ధ్వని అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. మొవ్వ జూనియర్ కళాశాల, కూచిపూడి, మొవ్వ, కొడాలి, జడ్పీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాకటర్ రమా జ్యోత్స్నకుమారి, భౌతికశాస్త్ర అధ్యాపకులు నిరంజనరావు, డాక్టర్ లక్ష్మణరావు, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


వర్క్‌షాపులో అంశాలను విద్యార్థులకు వివరిస్తున్న అధ్యాపకులు


మొవ్వలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు


తోట్లవల్లూరులో..


పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో

‘టంగుటూరి’ అడుగుజాడల్లో నడుద్దాం

మొవ్వ (కూచిపూడి): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నేటి యువత ఆయన అడుగుజాడల్లో పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ, ఎంపీడీవో వి.ఆనందరావు, సూపరింటెండెంట్ భాస్కరరావు, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఎంఈవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

శాఖా గ్రంథాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి గ్రంథాలయాధికారి పరసా సంపత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరి పట్టుదల, కృషి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. గణపతిరెడ్డి, రొంపిచర్ల సీతారామశాస్త్రి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

నార్తువల్లూరు పీఏసీఎస్ అధ్యక్షుడు గుత్తా రామకృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను నిర్వహించారు. కేసీపీ ప్రాంతీయ కార్యాలయం అధికారి విక్రంరాజ్ ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేశారు. వేలములపల్లి వెంకటేశ్వరరావు, కోలుకొండ పాపారవు, జాస్తి వెంకట్రామయ్య పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

ప్రకాశం పంతులు లాంటి మహోన్నత నేతల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఎంపీపీ కాజ విజయలక్ష్మి, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, తహసీల్దార్ ఆదిల్, సర్పంచ్ మాయ సత్యనారాయణ, సూపరింటెండెంట్ జానకిదేవి, కార్యదర్శి రాధిక, ఆర్ఐ రాజేశ్వరి పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ టంగుటూరి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దివాకర్

పశువులకు సరైన వైద్యం అందించాలి

● పశువైద్య సంచాలకుడు దివాకర్

పెదపారుపూడి : పశువుల్లో గాలికుంటువ్యాధి రాకుండా సరైన వైద్యం అందించాలని యలమర్రు పశువైద్య సంచాలకుడు ఎం.ఎస్.ఎ.దివాకర్ అన్నారు. యలమర్రు పశువైద్య కేంద్రంలో బుధవారం పశువైద్యాధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దివాకర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. పశుపోషకులు ప్రతి పశువుకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. గాలికుంటువ్యాధి రహిత రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఇప్పటి వరకు 22 సార్లు టీకాలు వేయడం జరిగిందన్నారు. వెంట్రప్రగడ పశువైద్యాధికారి క్రాంతి కిరణ్, వైద్యులు పాల్గొన్నారు.

వర్మీతో పంచాయతీలకు ఆదాయం

పెదపారుపూడి : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పంచాయతీలకు అదాయాన్ని సమకూర్చుకోవచ్చునని రీసోర్స్ పర్సన్ రాఘవులు అన్నారు. పెదపారుపూడిలోని చెత్త నుంచి సంపద తయారీకేంద్రంలో బుధవారం పామర్రు మండల పరిషత్ అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాఘవులు మాట్లాడుతూ వర్మికంపోస్టు తయారయ్యే విధానాన్ని తెలియజేశారు. కార్యదర్శి రాధిక, గంటా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కల్పన

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

● ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

పెదపారుపూడి: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కల్పన కోరారు. పెదపారుపూడి జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని విద్యార్థులకు, ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. సుమారు 1000 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. అనంతరం మండల నాయకులు ఏర్పాటుచేసిన కేక్‌నుకట్‌చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపీపీ కాజ విజయలక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షులు సూరపనేని రమణబాబు, వెంట్రప్రగడ నీటి సంఘం అధ్యక్షుడు చలసాని రమేష్‌చౌదరి, ఎంపీటీసీ సభ్యురాలు కూచిపూడి జ్యోతి, కూచిపూడి సుబ్బయ్య, పునుకొల్లు ప్రసాద్, చప్పిడి కిషోర్ పాల్గొన్నారు.

కూచిపూడిలో..

ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన జన్మదిన వేడుకలను కూచిపూడిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, గొట్టిపాటి వెంకట్రావ్, తాతా దుర్గాప్రసాద్, పెనుమూడి కాశీవిశ్వనాథం, తాతినేని పూర్ణచంద్రరావు, యనమదల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
   ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
   సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
   ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
   ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
   సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
   ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూపిన జాతీయోద్యమ నేత?
   ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
   సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
   ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
   సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
   ఎ) చంపారన్ సత్యాగ్రహం
   బి) ఖిలాఫత్ ఉద్యమం
   సి) సహాయనిరాకరణ ఉద్యమం
   డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
   ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
   బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
   డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
   ఎ) గాంధీజీ బి) నెహ్రూ
   సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
    ఎ) కలకత్తా బి) లక్నో
    సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
    ఎ) గాంధీజీ
    బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
    సి) సుభాష్ చంద్రబోస్
    డి) నెహ్రూ



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
    ఎ) త్రిపురి బి) హరిపురి
    సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
    ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
    ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
    ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
    ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
    ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
    ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
    సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
    ఎ) జర్మనీ బి) జపాన్
    సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
    ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
    బి) రాజ్‌బిహారీ బోస్
    సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
    ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
    సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
    ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
    ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
    బి) దుర్గావతి రెజిమెంట్
    సి) రాణి అబ్బక్క రెజిమెంట్
    డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
    ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
    ఎ) టోక్యో బి) రంగూన్
    సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
    ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
    ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
    సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
    ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
    సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
    ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
    సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
    ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
    ఎ) మౌఢక్ బి) మయన్మార్
    సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
    ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
    ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
    బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
    సి) జపాన్ సైనికుల తిరోగమనం
    డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
    ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
    సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
    ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
    సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
    ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
    సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

గుడ్లవల్లేరు: ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటి కార్పొరేషన్ల రుణాల కోసం బుధవారం వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ వారు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 182 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారిని ఎంపీడీవో ఎ.వి. రమణ, మండల రుణ కమిటీ సభ్యులు ఇంటర్వ్యూ చేశారు. కార్యక్రమంలో కూరాడ ఎంపీటీసీ సభ్యురాలు పులి సునీత, ఎస్. వెంకటేశ్వరరావు, కరీం, రెడ్డిపాలెం బెల్లకొండ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో రమణ


ఉత్తమ అవార్డు గ్రహీత లస్కర్ రామకృష్ణను సత్కరిస్తున్న గుత్తా చంటి

విధి నిర్వహణలో నిబద్ధత అవసరం

గుడివాడ టౌన్: విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయని తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ(చంటి) అన్నారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్‌గా పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించిన కొమరవోలు రామకృష్ణస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ లస్కర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో గుత్తా చంటి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు మేలు జరిగేలా కృషి చేయడం వల్లే రామకృష్ణకు అవార్డు వచ్చిందన్నారు. రామకృష్ణను తోటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకొని పేరు తెచ్చుకోవాలని శివరామకృష్ణ కోరారు. డీఈ కొడాలి బాబు, ఏఈలు సరోజ, అబ్దుల్ మస్తాన్‌బేగ్, ఫ్రాన్సిస్, నారాయణరావు, లస్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రమణకుమార్, శ్రీనివాసరావు, రైతు మిత్ర సభ్యులు పాల్గొన్నారు.


హైస్కూల్ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో భవిరి శంకరనాథ్‌బాబు

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

గుడ్లవల్లేరు: ఎస్ఈఆర్ఎం హైస్కూల్‌లో 150 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కోసం ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ భోజన ప్లేట్లను ఆ హైస్కూలు ఉపాధ్యాయిని భానుమతి స్పాన్సర్ చేశారు. ఎంపీడీవో శంకర్‌నాథ్‌బాబు చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం. రమణ, సుధాకర్, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

నందివాడ: ఐక్యరాజ్య సమితి సూచించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేలా అందరూ కృషి చేయాలని ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. జిల్లా పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాజా రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక స్త్రీశక్తి భవనంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన అంశంపై ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో మాట్లాడుతూ ప్రపంచ ప్రజల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యతరాల సంక్షేమం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ఐక్యరాజ్య సమితి 2015 ప్రకటించిందన్నారు. ఈ లక్ష్యాలను 2030లోగా సాధించేలా దిశ నిర్దేశాలను నిర్ధారించిందన్నారు. ఏరియా కోఆర్డినేటర్ రంగారావు మాట్లాడుతూ ఎజెండాలో నిర్దేశించిన విధంగా 17 లక్ష్యాలు, 16 ఉప లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్. లంకపల్లి పురుషోత్తం, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిటీ మేనేజర్ డి. సాంబశివరావు, టి. మధుసూదనరావు, కె. రాజేష్, పి. ఏసురత్నం, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జీవితం ఆదర్శనీయం

గుడివాడ (రాజేంద్రనగర్): టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి మహోన్నత నేతల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంకర్ అన్నారు. స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమం, ప్రకాశం పంతులు జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత ఆశయాలతో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమాజహితం కోసం పనిచేసిన నేతలను మరువరాదన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డి.జె.ఎస్. కుమార్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శివనాథ్ పాల్గొన్నారు.

షా గులాచ్ చంద్ ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన ప్రకాశం పంఉతులు తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సభలో గ్రంధాలయ అధికారిణి రమాదేవి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి. ప్రసాద్, సిబ్బంది రవిచంద్ర పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్. శంకర్


నందివాడలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీవో సువర్ణరాజు


కొత్తవరం ఎంపిపిఎస్ స్పెషల్ పాఠశాలలో...

గుడ్లవల్లేరులో...

గుడ్లవల్లేరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు బుధవారం కౌతవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయని శశికళ, మోకా మాధవరావు, ఎస్ఎంసీ చైర్మన్ ఆకుల అరుణ పాల్గొన్నారు.

నందివాడలో...

నందివాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్ర పటానికి ఎంపీడీవో సువర్ణరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి, అభివృద్ధికి టంగుటూరి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగిరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...

గుడివాడ రూరల్: స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషనర్‌కు ఎదురొడ్డి నిల్చిన ధీశాలి అని తహసీల్దర్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌లు మదన్‌మోహన్‌రావు, ప్రసాద్‌బాబు, ఏఎస్వో ఎన్. వెంకటేశ్వరరావు, ఎంఆర్ఐ కృష్ణ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు మంజూరు

మున్సిపల్ చైర్మన్ యలవర్తి, మాజీ ఎమ్మెల్యే రావి

గుడివాడ టౌన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ తదితర కార్పోరేషన్ల ద్వారా అర్హులైన అందరికి ప్రభుత్వం రుణాలు అందజేస్తుందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. స్థానిక కమ్మవారి సత్రంలో కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం లక్ష్యం 782 యూనిట్‌లు కాగా క్రిస్టియన్ మైనారిటీకి 8 యూనిట్లు, ఎస్సీకి 408, బీసీకి 134, కాపుకు 175, మైనార్టీలకు 43 యూనిట్లని చెప్పారు. కాగా మొత్తం 2,586 దరఖాస్తులు వచ్చాయన్నారు. బిసి కార్పోరేషన్‌కు 846 మంది, ఎస్సీ కార్పోరేషన్‌కు 520, కాపు కార్పోరేషన్‌కు 550, ఎస్టీకి 27, మైనారిటికి 638 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని, 2,151 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు. మొత్తం 16 బ్యాంక్‌లకు సంబంధించి అధికారులు,


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి, పక్కన మాజీ ఎమ్మెల్యే రావి

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా

గుడివాడ టౌన్: అసంఘటిత కార్మికులకు, పేదలకు చంద్రన్న బీమా ధీమా అవుతుందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులు అన్నారు. స్థానిక నాగవరప్పాడులో లారీ ప్రమాదంలో మృతిచెందిన తోట ప్రభుదాస్ కుటుంబానికి చంద్రన్న బీమా పథకంలో మట్టిఖర్చుల క్రింద రూ. 5 వేలను బుధవారం అతని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం వల్ల పేదలకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, టీడీపీ నేతలు అంగడాల సతీష్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	14					కీరదోస	20
బెండ	18	క్యారెట్	46	దోస	10	బీన్స్	58
దొండ	22	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28	కాప్సికం	49
కాకర	10	ఉల్లిపాయలు	21	చేమదుంప	25		
మిర్చి	20	గోరుచిక్కుడు	20	క్యాబేజి	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల : జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ : లై
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,900 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,508 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,000 (కేజీ)

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్, ఎంపీడీవో

జగ్గయ్యపేటరూరల్: చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, కాపు, ఎస్టీ, మైనార్టీ రుణాల కోసం నిర్వహించిన బ్యాంకర్ల కార్యక్రమంలో 211 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 85, బీసీ 55, ఎస్టీ 38, కాపు 15, మైనార్టీకి చెందిన 18 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, సప్తగిరి, కేడీసీసీ, ఇండియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ భరోడా మేనేజర్‌లు నాగబాబు, ప్రసాద్, సత్యనారాయణ, రామిరెడ్డి, తారిఫ్, ప్రకాష్, విక్రం, అరుణ్‌రాజ్ పాల్గొన్నారు. మండల కమిటీ సభ్యులు తాటి రామారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండ్రాయిలో ‘వనం-మనం’

జగ్గయ్యపేటరూరల్: వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండ్రాయిలో టీడీపీ జిల్లా నేత కొటారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగొల్లు, గండ్రాయి గ్రామాల్లో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మొక్కలు నాటారు.

బూదవాడలో రెవెన్యూ గ్రామ సభలు



సదస్సులో ప్రసంగిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

జగ్గయ్యపేటరూరల్: రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని బూదవాడలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను సరిచూసుకుని తప్పు ఒప్పులు, చేర్పులు, మార్పులు ఉంటే అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టపొంగు బాబూరావు, వీఆర్వో నారాయణరావు పాల్గొన్నారు.

● **వత్సవాయి:** రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ‘మీ ఇంటికి-మీ భూమి’ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. బుధవారం మండలంలోని పాతవేమవరం, కొత్తవేమవరం, ఆళ్లూరుపాడులో మీ ఇంటికి మీ భూమి సదస్సులు నిర్వహించారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులు దీర్ఘకాలంగా ఉన్న పలు భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అర్జీ రూపంలో సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మూడు గ్రామాల నుంచి 24 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, సర్పంచ్‌లు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ అప్పారావు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

‘చవితి’కి సర్వం సిద్ధం

◆ పేటలో పలు కూడళ్లలో ముస్తాబవుతున్న మండపాలు

◆ స్వయం భూవిఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు



శాంతినగర్ వద్ద వినాయక విగ్రహ విక్రయశాలలో ...



జగ్గయ్యపేట: వినాయక చవితి సమీపిస్తుండటంతో పట్టణంలో పలు చోట్ల ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. పట్టణంలో ప్రధాన దేవాలయం బంగారపుకొట్ల సెంటర్‌లోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాలకు షరాబు వర్తకసంఘం ఏర్పాట్లు చేస్తుంది. అదే విధంగా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని వినాయక దేవస్థానంలోను చవితికి ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో పలు కూడళ్లలో వినాయక నవరాత్రోత్సవాలకు ఉత్సవ కమిటీలు, భక్త మండళ్లు ఏర్పాట్లు చేస్తున్నాయి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పర్యావరణ హితమైన మట్టి ప్రతిమలను పూజించాలని ప్రచారం చేస్తున్నాయి. పట్టణ పోలీసులు తమ అనుమతులు లేకుండా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని ఉత్సవ కమిటీలను కోరారు.

● **జగ్గయ్యపేటరూరల్:** వినాయకచవితిని పురస్కరించుకుని చిల్లకల్లులో వినాయక విగ్రహాలను భారీఎత్తున తయారుచేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని చెబుతున్నా ఎక్కువ మంది ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాన్ని మండపాలలో ఏర్పాటు చేసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. మట్టి విగ్రహాలలో మోడల్స్ రావడం లేదని, దాని కోసమనే ఈ పాస్టర్ ఆఫ్ ప్యారీస్ వైపు మొగ్గుచూపుతున్నారు. చిల్లకల్లులో తయారు చేసిన విగ్రహాలలో హైదరాబాద్ దూల్‌పేట మోడల్స్‌తో పాటు సాయిబాబా నరసింహాస్వామి, వినాయక విగ్రహాలు సరికొత్త హంగులు కలిపించారు. వెయ్యి నుంచి రూ. 13వేల వరకు విగ్రహం సైజును బట్టి అమ్ము తున్నారు.



చిల్లకల్లులో విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారులు

పోలీసుల అనుమతి తీసుకోవాలి



ఎస్సై జేవీ రమణ

వత్సవాయి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు విగ్రహాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని వత్సవాయి ఎస్సై జేవీ రమణ తెలిపారు. ఉత్సవాల పందిళ్ల వద్ద రాజకీయ పార్టీల జెండాలు, అసభ్యకరమైన నృత్యాలతో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తే ఉత్సవ కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందిళ్లవద్ద మైక్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఉత్సవాలను ఎన్ని రోజులు నిర్వహించేది, కమిటీ సభ్యుల పేర్లతో సహా ముందుగా తెలియజేయాలన్నారు. నిమజ్జనం రోజు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో తరలివెళ్లాలన్నారు. పోలీసులతో సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని వీలున్నంతవరకు సాయంత్రం ఆరుగంటలకే ముగించాలని ఆయన కోరారు.

ఉత్సవ కమిటీ సభ్యులకు సమావేశం

వత్సవాయి: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక కమిటీ ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు గురువారం ఉదయం పదిగంటలకు తహసీల్దార్ కార్యాలయంలో జరుగు సమావేశానికి హాజరు కావాలని తహసీల్దార్ ప్రసాదరావు కోరారు. సమావేశానికి పంచాయతీ రాజ్, హోంశాఖ, రెవెన్యూలతోపాటు తదితర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

వైద్యులతో టాటా ట్రస్ట్ సమావేశం



వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న టాటా ట్రస్ట్ ప్రతినిధి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ టాటా ట్రస్ట్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌ల సంయుక్తంగా బుధవారం మెప్మా కార్యాలయంలో స్థానిక వైద్యులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు వైద్యుల నుంచి స్వీకరించారు. ట్రస్ట్ తరపున రమేష్, అభినవ్, స్టార్ హెల్త్ ఏపీ డైరెక్టర్ బాపూజీ, ప్రాజెక్టు ఆఫీసర్ ఈశ్వరరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగరాజు, డాక్టర్లు వజ్రమాల, జయశ్రీ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై పోరు: సైదులు



జగ్గయ్యపేట: మద్యం దుకాణాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ కౌన్సిలర్ కొత్రకూటి సైదులు ఆరోపించారు. జనావాసాలమధ్య ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. మద్యం సేవించి అనేకమంది మృత్యువాత పడుతున్నారని, పట్టణంలో అనేకమంది మహిళలు 25-30 సంవత్సరాల మధ్య వయస్కులు భర్తలను కోల్పోయారని అన్నారు. తాను తన తండ్రిని పోగొట్టుకున్నానని, మద్యం దుకాణాలపై ఉద్యమిస్తానని చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో
డిగ్రీ విద్యార్థులకు శిక్షణ



శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించి ప్రసంగిస్తున్న కళాశాల సెక్రటరీ సాయిబాబు

జగ్గయ్యపేట: స్థానిక ఎస్జీఎస్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులను బుధవారం కళాశాల సెక్రటరీ కె.సాయిబాబు ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి సీహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. తొలిరోజు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. తదుపరి నైపుణ్యశిక్షణకు పేర్లు నమోదు చేసుకునే విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. పీజీ విద్యార్థులకు గురువారం శిక్షణ ఇస్తున్నట్టు పీజీ ఇన్‌చార్జ్ ప్రసాదరావు తెలిపారు.

అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు

జగ్గయ్యపేటరూరల్: అజాగ్రత్తల మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చిల్లకల్లు టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్ అన్నారు. గౌరవరం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహనపై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాచారం ఎలా అందించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది శ్రీనివాసరెడ్డి, మణికందన్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు

కేవీఆర్ జడ్పీ పాఠశాలలో టెలీ కాన్ఫరెన్స్

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులోని కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు అభ్యసన నైపుణ్యాల వెలికితీత, బోధనాపద్ధతుల మూల్యాంఖనంపై రిసోర్స్ పర్సన్లు హరిప్రసాద్, రమేష్, రాజ్యలక్ష్మీ తదితరులు వివరించారు. తెలుగు, గణితం, సైన్స్, సోషల్ బోధనా పద్ధతుల గురించి చర్చ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఆళ్ల రాంబాబు, క్లష్టర్ రిసోర్స్ పర్సన్ గోపాలరావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్, రాఘవ, చిన్నా తదితరులు


మక్కపేట సాయి సెంచరీ స్కూల్‌లో నివాళులర్పిస్తున్న కేఆర్ భరద్వాజ్, విద్యార్థులు


పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతల శ్రీలక్ష్మీ తదితరులు ...

టంగుటూరికి ఘన నివాళి

జగ్గయ్యపేట: స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి సందర్భంగా పురపాలకసంఘ కార్యాలయంలో ఇన్‌చార్జి చైర్మన్ మహ్మద్ అక్బర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, ఇంటూరి చిన్నా, చారుగుండ్ల కొండా, చౌడవరపు జగదీష్, తుమ్మల ప్రభాకర్, శౌరి, ఇన్‌చార్జి కమిషనర్ ఎస్.ఎస్.వి.అప్పారావు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సెంట్రల్ స్కూల్‌లో ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం స్కూల్‌లో నిర్వహించారు. చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం కుమార్, బి.రామారావు, సుభాషిణి, రామారావు, నవీనా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

● **వత్సవాయి:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంగా మక్కపేట సాయిసెంచరీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బ్రాహ్మణ ఓంకార యువ జన సేవా సంఘం అధ్యక్షుడు కొమరగిరి భరద్వాజ్ మాట్లాడు తూ స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు ఎదురొడ్డి ముందు నిలబడిన ధీరుడన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహానుబావుడని కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలు:** ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె. నాగేశ్వరరావు, ఎంపీడీవో వై.శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గోనెల శివ, మండల పరిషత్ కోఅప్షన్ సభ్యుడు షేక్ సోంద్‌మియా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వెల్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతల శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎంవైదాస్, టీడీపీ ప్రముఖుడు నల్లపునేని పూర్ణచంద్రరావు, రాయల రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్లోకి బజాజ్ సీటీ 100 సెల్ఫ్‌స్టార్ట్ బైక్

జగ్గయ్యపేట: బజాజ్ సీటీ 100 ఈఎస్ సెల్ఫ్ స్టార్ట్ బైక్‌ను జగ్గయ్యపేటలో బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి మేనేజర్ అరుణ్ లాంఛనంగా మార్కెట్లోకి విడుదల చేశారు. కార్యక్రమంలో బజాజ్ షోరూమ్ ప్రొప్రయిటర్ చౌడవరపు జగదీష్, రిటైర్డ్ మేనేజర్ శామ్యూల్‌లు పాల్గొన్నారు.


బైక్‌ను విడుదల చేస్తున్న బీఓబీ మేనేజర్ అరుణ్

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 38, వంగ 25, వంగ (గుండ్రం)18, బెండ 17, పచ్చిమిర్చి 15, బజ్జిమిర్చి 24, కాకర 13, బీర 14, క్యాబేజి 20, క్యారెట్ 46, దొండ 16, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు, 22, దోస 10, సొర 7/6, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 40/28, చామదుంప 25, మునగ 4/3, ఆకుకూరలు2.50, కంద 25, బీట్‌రూట్ 22, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 54, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర 130, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

హైవోల్టేజ్‌తో విద్యుత్ ఉపకరణాలు దగ్ధం

జగ్గయ్యపేట: పట్టణంలో మిట్టగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు 40 ఇళ్లలో గృహోపకరణాలు కాలిపోయాయి. మధ్యాహ్న సమయంలో కరెంట్ పోయి ఒక్కసారిగా ఫ్రిజ్‌లు, టీవీల నుంచి పొగలు రావటంతో ప్రజలు కలవరపడ్డారు. ఆ ప్రాంత టీడీపీ నేత షేక్ ఇజాజ్ ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేయగా ఏఈ బాబురావు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో న్యూట్రల్ వైర్లు కాలిపోవటంతో హైవోల్టేజ్ విద్యుత్ సరఫరా జరగటంతో ఉపకరణాలు కాలిపోయినట్లు ఏఈ బాబరావు చెప్పారు. సంఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. కాలిపోయిన ఉపకరణాలకు ట్రాన్స్‌కో అధికారులు పరిహారం ఇవ్వాలని కౌన్సిలర్ ఆశ్యా డిమాండ్ చేశారు.

కలెక్టర్ పల్లెనిద్ర..జొన్నలగడ్డలో హడావిడి

నందిగామరూరల్ : మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లె నిద్రకు రావడంతో గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధుల హడావిడి కనిపించింది. సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో గ్రామానికి చేరుకున్న కలెక్టర్‌కు సర్పంచ్ లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సువర్చల స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో కలెక్టర్‌కు స్వాగతం పలికి గ్రామంలోకి తీసుకువెళ్లారు. కలెక్టర్ లక్ష్మీకాంతం తొలుత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, వర్మీకంపోస్టు ప్లాంట్‌ను పరిశీలించారు. ఎన్‌టీఆర్ సృజల స్రవంతి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. మీసేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన వీఆర్‌వో కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను సర్పంచ్ పుష్పరేణి కలెక్టర్‌కు వివరించారు. సబ్ కలెక్టర్ హరీష్‌బాబు, తహసీల్దార్ రామకృష్ణ, స్పెషలాఫీసర్ పెంటోజిరావు, ఎంపీడీఓ సుమమాలిని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● జయసంతోషి (ఇండేన్)	17.8.17వరకు	222359, 223492	9848824365
● అన్నపూర్ణ(హెచ్‌పీ)	18.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య(ఇండేన్)	19.8.17 వరకు	225666	9848824365

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు


రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

పెనుగంచిప్రోలు: మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుద్యోగులకు కార్పొరేషన్ రుణాల కొరకు బ్యాంకు అధికారులు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనిగండ్లపాడు సిండికేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్ పెనుగంచిప్రోలులోని ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రసన్నకుమార్‌లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, కార్పొరేషన్ రుణాల మంజూరు కొరకు అభ్యర్థుల దరఖాస్తులతోపాటు సర్టిఫికెట్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ కె. నాగేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ క్షేత్రయ్య, పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేట :** బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలు ధరఖాస్తు దారుల ఇంటర్వ్యూలు బుధవారం స్థానిక ఎస్వీఎస్, వీవీకే కల్యాణ మండపంలో నిర్వహించారు. వివిధ బ్యాంకుల ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్, టీడీపీ నేత మైనేని రాధాకృష్ణ, తుమ్మల ప్రభాకర్, చారుగుండ్ల కొండలు ఇంటర్వ్యూలను పరిశీలించారు.

నిందితులకు జరిమానా

వత్సవాయి : మండలంలోని మాచినేనిపాలెం, కన్నెవీడు, దబ్బాకుపల్లి గ్రామాల్లో బుధవారం రాత్రి అక్రమంగా మద్యం అమ్ముతున్న ముగ్గురు నిందితులకు తహసీల్దార్ ప్రసాదరావు ఒకొక్కరికి 30వేల రూపాయల జరిమానా విధించారు. ఆయా గ్రామాల్లో మద్యం అమ్ముతున్నట్లు తెలిసిన సమాచారంతో జగ్గయ్యపేట సీఐ రాధాకృష్ణ తన సిబ్బందితో దాడిచేసి నిందితులను, మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరు పరుచగా మొదటి తప్పుగా ఒకొక్కరికి 30వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా సొమ్మును 15 రోజులలో చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నిందితులను హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అక్రమంగా మద్యం అమ్మిన, మునేరు నుంచి ఇసుకను తరలించినా కఠిన చర్యలు తప్పవన్నారు.


తహసీల్దార్ ఎదుట నిందితులను హాజరు పరిచిన దృశ్యం

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు

పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1

వయసు: 21 ఏళ్లు

అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి

దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31

చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016

వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 23

పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1

అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి

వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 19

మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.

సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి

సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.

ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5

వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010

వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.

వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.

వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000

ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29

వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016

వెబ్‌సైట్: www.ncert.nic.in

ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతులకు నష్టం కలగకుండా చూడాలి

చందర్లపాడు : ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతుల సాగుకు నష్టం కలిగించేలా జల రవాణాకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం దారుణమని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు వై.కేశవరావు అన్నారు. చందర్లపాడులో ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతుల సమస్యలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నడిచేందుకు అవసరమైన నీటి వనరులను ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం జలరవాణా పేరుతో కాలువలు తవ్వించడం సరికాదన్నారు. ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నీటిని అందించే ఏర్పాట్లు చేసిన తరువాత జలరవాణా పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా కార్యదర్శి టి.వి.ఆంజనేయులు, రైతు సంఘం నాయకురాలు యార్లగడ్డ జోయ, మండల కమిటీ అధ్యక్షుడు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పథకాలు సక్రమంగా అందాలి

చందర్లపాడు : ప్రభుత్వం గర్భిణీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార పథకాలను అందరికీ చేర వేసే బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ప్రభాకర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాలకు బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన న్యాయమూర్తి ప్రభాకర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్త విధులు తల్లిపాత్రతో సమానమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత వారి దేనన్నారు. పథకాలు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారి దేనన్నారు. సర్పంచ్ పాటి రంగారావు, ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, లీగల్ సర్వీసెస్ సభ్యులు పి.ప్రకాష్, నాయాఆవదులు ఎస్.కె.దాదాహుస్సేన్, డి. అర్జున్, వి. పరమేశ్వరరావు, ఎస్‌కె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

యువతకు ఉపాధికి ప్రాధాన్యం

వీరులపాడు : ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ కింద నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీడీవో కె. రామకృష్ణ పేర్కొన్నారు. వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో పెద్దాపురం కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని గూడెంమాధవరం, జయంతి, పెద్దాపురం, గ్రామాల లబ్ధిదారులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తుందన్నారు. జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదనరావు, జిల్లా కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజేంద్ర, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, గ్రామసర్పంచ్ గువ్వల సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి

నిరంతరం రైతు సేవలో రెవెన్యూ

వీరులపాడు : రైతు సేవలో రెవెన్యూ శాఖ నిరంతరం పనిచేస్తుందని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. చట్టన్నవరంలో బుధవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిరైతు ఈ కార్యక్రమం ద్వారా ఒన్‌బి అడంగల్‌లో ఉన్న కొద్దిపాటి తప్పులను సవరించుకోవచ్చునన్నారు. రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాలను తలపెట్టిందన్నారు. సర్పంచ్ మాతంగి విజయకుమారి, టీడీపీ నాయకులు గురజాల హరికృష్ణ, గ్రామపెద్దలు కొమ్మినేని వెంకటపతిరావు, మాజీ సర్పంచ్ చలమాల దుర్గారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

మండల సమావేశం నేడు

వీరులపాడు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం రెండుగంటలకు జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ బుధవారం తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

ఆంధ్రకేసరికి ఘననివాళి



కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో...పల్లగిరి పాఠశాలలో... నందిగామలో..

కంచికచర్లరూరల్ : స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొడ్డి పోరాడిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారని ఎండీవో వైపీరెడ్డి, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఎంఈవో చిట్టిబాబు, వేల్పుల రమేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామరూరల్ మండలంలో

మండలంలోని లచ్చపాలెం ప్రాథమిక పాఠశాల, పల్లగిరి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పల్లగిరి పాఠశాలలో విద్యార్థులు టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై చేసిన నృత్యరూపకం ఎంతగానో ఆకట్టుకుంది. హెచ్‌ఎంలు కొంగర దుర్గాప్రసాద్, శ్రీలత ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భవ్య క్లబ్ అధ్యక్షుడు ఆర్‌ఎల్ నరసింహారావు, ఉపాధ్యాయులు, జడ శ్రీనివాసరావు, జానిమియ, సత్యప్రియ, శేఖర్, రత్నకుమారి, రజనీకాంత్ గాంధీ, కొడాలి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం

నందిగామ: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నందిగామ బ్రాహ్మణ సంఘం ఘనంగా నిర్వహిం చింది. బుధవారం సంఘం సభ్యులు పెండ్యాల సుబ్బారావు, ప్రకాష్ నందిరాజు, అక్షయ లింగం, యడవల్లి ప్రసాద్, రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కిషోర్‌కు పితృవియోగం

నందిగామరూరల్ : కమ్మవారిపాలెం సర్పంచ్ వేల్పుల కిషోర్‌కు పితృవియోగం కలిగింది. కిషోర్ తండ్రి ఆదాం కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆదాం భౌతిక కాయాన్ని గ్రామ నాయకులతో పాటు వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు, మంగునూరి కొండారెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల అశోక్, పరిమి కిషోర్‌లు సందర్శించి నివాళులర్పించారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

కంచికచర్ల : బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న పది మందిని తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎక్సైజ్ సీఐ రామశివ బుధవారం తెలిపారు. గతంలో బెల్ట్‌షాపులు నిర్వహించిన పది మందిని గుర్తించి తహసీల్దార్ ఎదుట బైండవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్‌షాపులునిర్వహిస్తే రేషన్ కార్డు రద్దు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

తిరువూరు హాస్టల్ వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

నందిగామ : ఎస్ఎఫ్ఐ నాయకులపై అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించిన తిరువూరు బీసీ హాస్టల్ వార్డెన్ రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధ వారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మెనూ సరిగా అమలు చేయకపోగా అడిగిన వారిపై కేసులు పెడతానని బెదిరించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు లాల్ సలామ్, అనిఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



బల్లలు అందజేస్తున్న దాతలు

కొండూరు పాఠశాలకు బల్లలు వితరణ

నందిగామరూరల్ : కొండూరు ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు రూ.10వేల విలువ చేసే టేబుళ్లను అందజేశారుతోట కనకయ్య సహకారంతో దాతలు తోట వీరయ్య, చంద్రమ్మ, వాసిరెడ్డి స్వరూపరాణి సౌజన్యంతో బల్లలను హెచ్‌ఎం సీహెచ్ నరసింహారావుకు అందజేశారు. దాతలను సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు అభినందించారు. ఉపాధ్యాయులు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోట సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ట్యాబ్‌లు అందజేత



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీడీవో రెడ్డి

కంచికచర్లరూరల్ : మండలంలో 2015-16 సంవత్సరంల పదో తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థు లకు ట్యాబ్‌లు బుధవారం పంపిణీ చేశారు. సంస్కృతి విద్యామందిర్, రవీంద్రభారతి, శ్రీఅక్షరా, ఇంగ్లీషు మీడియం, విజయరాణి, శ్రీ సాయిట్యాలెంట్ పాఠశాలల విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈవో చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో వైపీరెడ్డి ట్యాబ్‌లు అందజేశారు. ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాలపై శ్రద్ధ చూపాలి

చందర్లపాడు : సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాల ఏర్పాటుకు కార్యదర్శులు శ్రద్ధ చూపాలని డీఎల్‌పీవో కె.పి.చంద్రశేఖర్ సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రతి గ్రామంలోనూ షెడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాల షెడ్డును ఆయన పరిశీలించారు. ఎంపీడీవో ఎన్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్

చందర్లపాడు : సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి రైతులు మెరుగైన దిగుబడులు సాధించాలని జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ కోరారు. పొక్కునూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలో సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర సస్యరక్షణ చర్యలపై బుధవారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ, అధికారుల సూచనలు పాటించి అవసరమైన మోతాదులో ఎరువులు, పురుగుమందులు వాడాలన్నారు. ఏవో భానుప్రకాష్, ఆత్మా ఏటీఎం ప్రసన్నకుమార్, ఏఈవో రమేష్, సర్పంచ్ కోమటి ప్రభాకరరావు, ఎంపీఈవోలు విజయ్‌కుమార్, నాగరాజు, శ్రవం తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట



వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక వైద్యవిధాన పరిషత్‌లో పాలకవర్గం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. పాలకవర్గం సేవలు అభినందనీయమన్నారు. పాలకవర్గ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్‌తో పాటు సభ్యులను ఆమె సత్కరించారు.

ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతులకు నష్టం కలగకుండా చూడాలి

చందర్లపాడు : ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతుల సాగుకు నష్టం కలిగించేలా జల రవాణాకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం దారుణమని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు వై.కేశవరావు అన్నారు. చందర్లపాడులో ఎత్తిపోతల పథకాల ఆయకట్టు రైతుల సమస్యలపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎత్తిపోతల పథకాలు సక్రమంగా నడిచేందుకు అవసరమైన నీటి వనరులను ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం జలరవాణా పేరుతో కాలువలు తవ్వించడం సరికాదన్నారు. ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నీటిని అందించే ఏర్పాట్లు చేసిన తరువాత జలరవాణా పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా కార్యదర్శి టి.వి.ఆంజనేయులు, రైతు సంఘం నాయకురాలు యార్లగడ్డ జోయ, మండల కమిటీ అధ్యక్షుడు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పథకాలు సక్రమంగా అందాలి

చందర్లపాడు : ప్రభుత్వం గర్భిణీలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార పథకాలను అందరికీ చేర వేసే బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.ప్రభాకర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాలకు బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి ప్రభాకర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్త విధులు తల్లిపాత్రతో సమానమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత వారి దేనన్నారు. పథకాలు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత వారి దేనన్నారు. సర్పంచ్ పాటి రంగారావు, ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు, నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, లీగల్ సర్వీసెస్ సభ్యులు పి.ప్రకాష్, నాయవాదులు ఎస్.కె.దాదాహుస్సేన్, డి. అర్జున్, వి. పరమేశ్వరరావు, ఎస్‌కె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

యువతకు ఉపాధికి ప్రాధాన్యం

వీరులపాడు : ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ కింద నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీడీవో కె. రామకృష్ణ పేర్కొన్నారు. వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో పెద్దాపురం కేడీసీసీ బ్యాంక్ పరిధిలోని గూడెంమాధవరం, జయంతి, పెద్దాపురం, గ్రామాల లబ్ధిదారులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తుందన్నారు. జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరి మధుసూదనరావు, జిల్లా కాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజేంద్ర, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, గ్రామసర్పంచ్ గువ్వల సత్యనారాయణ తోపాటు పలువురు పాల్గొన్నారు.


రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజకుమారి

నిరంతరం రైతు సేవలో రెవెన్యూ

వీరులపాడు : రైతు సేవలో రెవెన్యూ శాఖ నిరంతరం పనిచేస్తుందని తహసీల్దార్ రాజకుమారి అన్నారు. చట్టన్నవరంలో బుధవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిరైతు ఈ కార్యక్రమం ద్వారా ఒన్‌బీ అడంగల్‌లో ఉన్న కొద్దిపాటి తప్పులను సవరించుకోవచ్చునన్నారు. రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాలను తలపెట్టిందన్నారు. సర్పంచ్ మాతంగి విజయకుమారి, టీడీపీ నాయకులు గురజాల హరికృష్ణ, గ్రామపెద్దలు కొమ్మినేని వెంకటపతిరావు, మాజీ సర్పంచ్ చలమాల దుర్గారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

మండల సమావేశం నేడు

వీరులపాడు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మధ్యాహ్నం రెండుగంటలకు జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

ఆంధ్రకేసరికి ఘననివాళి

కంచికచర్లరూరల్ : స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొడ్డి పోరాడిన టంగుటూరి ప్రకాశం పంతులు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారని ఎండీవో వైవీరెడ్డి, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి పేర్కొన్నారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఎంఈవో చిట్టిబాబు, వేల్పుల రమేష్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో...పల్లగిరి పాఠశాలలో... నందిగామలో..

నందిగామరూరల్ మండలంలో

మండలంలోని లచ్చపాలెం ప్రాథమిక పాఠశాల, పల్లగిరి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పల్లగిరి పాఠశాలలో విద్యార్థులు టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై చేసిన నృత్యరూపకం ఎంతగానో ఆకట్టుకుంది. హెచ్‌ఎంలు కొంగర దుర్గాప్రసాద్, శ్రీలత ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భవ్య క్లబ్ అధ్యక్షుడు ఆర్‌ఎల్ నరసింహారావు, ఉపాధ్యాయులు, జడ శ్రీనివాసరావు, జానిమియ, సత్యప్రియ, శేఖర్, రత్నకుమారి, రజనీకాంత్ గాంధీ, కొడాలి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం

నందిగామ: టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నందిగామ బ్రాహ్మణ సంఘం ఘనంగా నిర్వహిం చింది. బుధవారం సంఘం సభ్యులు పెండ్యాల సుబ్బారావు, ప్రకాష్ నందిరాజు, అక్షయలింగం, యడవల్లి ప్రసాద్, రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కిషోర్‌కు పితృవియోగం

నందిగామరూరల్ : కమ్మవారిపాలెం సర్పంచ్ వేల్పుల కిషోర్‌కు పితృవియోగం కలిగింది. కిషోర్ తండ్రి ఆదాం కొద్ది కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆదాం భౌతిక కాయాన్ని గ్రామ నాయకులతో పాటు వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ మొండితోక జగన్మోహనరావు, మంగునూరి కొండారెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, చిరుమామిళ్ల అశోక్, పరిమి కిషోర్‌లు సందర్శించి నివాళులర్పించారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

కంచికచర్ల : బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న పది మందిని తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎక్సైజ్ సీఐ రామశివ బుధవారం తెలిపారు. గతంలో బెల్ట్‌షాపులు నిర్వహించిన పది మందిని గుర్తించి తహసీల్దార్ ఎదుట బైండవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్‌షాపులునిర్వహిస్తే రేషన్ కార్డు రద్దు చేస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

తిరువూరు హాస్టల్ వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

నందిగామ : ఎస్ఎఫ్ఐ నాయకులపై అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించిన తిరువూరు బీసీ హాస్టల్ వార్డెన్ రమాదేవిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధ వారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మెనూ సరిగా అమలు చేయకపోగా అడిగిన వారిపై కేసులు పెడతానని బెదిరించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు లాల్ సలామ్, అనిఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


బల్లలు అందజేస్తున్న దాతలు

కొండూరు పాఠశాలకు బల్లలు వితరణ

నందిగామరూరల్ : కొండూరు ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు రూ.10వేల విలువ చేసే బెంచీలను అందజేశారు.తోట కనకయ్య సహకారంతో దాతలు తోట వీరయ్య, చంద్రమ్మ, వాసిరెడ్డి స్వరూపరాణి సౌజన్యంతో బల్లలను హెచ్‌ఎం సీహెచ్ నరసింహారావుకు అందజేశారు. దాతలను సర్పంచ్ తోట నాగమల్లేశ్వరరావు అభినందించారు. ఉపాధ్యాయులు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోట సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ట్యాబ్‌లు అందజేత

కంచికచర్లరూరల్ : మండలంలో 2015-16 సంవత్సరంల పదో తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థు లకు ట్యాబ్‌లు బుధవారం పంపిణీ చేశారు. సంస్కృతి విద్యామందిర్, రవీంద్రభారతి, శ్రీఅక్షర, ఇంగ్లీషు మీడియం, విజయరాణి, శ్రీ సాయిట్యాలెంట్ పాఠశాలల విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈవో చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో వైవీరెడ్డి ట్యాబ్‌లు అందజేశారు. ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, వేల్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీడీవో రెడ్డి

సంపద తయారీ కేంద్రాలపై శ్రద్ధ చూపాలి

చందర్లపాడు : సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాల ఏర్పాటుకు కార్యదర్శులు శ్రద్ధ చూపాలని డీఎల్‌పీవో కె.పి.చంద్రశేఖర్ సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రతి గ్రామంలోనూ షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాల షెడ్డును ఆయన పరిశీలించారు. ఎంపీడీవో ఎన్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చందర్లపాడు : సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి రైతులు మెరుగైన దిగుబడులు సాధించాలని జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ కోరారు. పొక్కునూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో ఖరీఫ్ పంటలో సమగ్ర పోషక యాజమాన్య, సమగ్ర సస్యరక్షణ చర్యలపై బుధవారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ, అధికారుల సూచనలు పాటించి అవసరమైన మోతాదులో ఎరువులు, పురుగుమందులు వాడాలన్నారు. ఏవో భానుప్రకాష్, ఆత్మా ఏటీఎం ప్రసన్నకుమార్, ఏఈవో రమేష్, సర్పంచ్ కోమటి ప్రభాకరరావు, ఎంపీఈవోలు విజయ్‌కుమార్, నాగరాజు, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్

ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట

నందిగామ : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక వైద్యవిధాన పరిషత్‌లో పాలకవర్గం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. పాలకవర్గం సేవలు అభినందనీయమన్నారు. పాలకవర్గ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్‌తో పాటు సభ్యులను ఆమె సత్కరించారు.


వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : జయజానకి నాయక
మయూరి : ఆనందో బ్రహ్మ
● **కంచికచర్ల..**
పీవీఆర్ సినీప్లెక్స్ **స్క్రీన్ 1 :** నేనేరాజు నేనే మంత్రి **స్క్రీన్ 2 :** జయజానకి
శ్రీనివాస ఏసీ : ఆనందోబ్రహ్మ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	22 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	22 వరకు	275238	9848824365

రూ.168 కోట్లతో పేదలకు జీ+3 ఇళ్ల నిర్మాణం

● స్థల సేకరణ పూర్తి
● అంగీకార పత్రాల సేకరణ



నందిగామ : నందిగామ పట్టణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ.168 కోట్లతో ప్రభుత్వం భారీ గృహ నిర్మాణ ప్రాజెక్ట్ చేపట్టింది. పేదలకు అధునాతన వసతులతో గేటెడ్ కమ్యూనిటీ తరహా కాలనీ నిర్మాణం చేపడుతున్నారు. జీప్లస్ త్రీ విధానంలో నిర్మించే ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం ఇప్పటికే స్థల సేకరణ చేసింది. డీవీఆర్ కాలనీ ఫేజ్-3 సర్వే నెంబర్ 732, 733, 734ల్లోని 26.8 ఎకరాల భూమిని గృహ నిర్మాణం కోసం కేటాయించారు. మొత్తం మూడు కేటగిరీలలో 2,496 ఇళ్లు నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుంది. మొదటి విభాగంలో 300 చదరపు అడుగులు, రెండో విభాగంలో 365 చదరపు అడుగులు, మూడో విభాగంలో 431 చదరపు అడుగులు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణాలను విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయినట్లు సమాచారం. ఒక్కొక్క ఫ్లాట్‌కు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను వెచ్చిస్తుంది. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారులు వాయిదా పద్దతిలో చెల్లించాల్సి ఉంటుంది. 300 చదరపు అడుగుల ఫ్లాటు విలువ రూ.7.90 లక్షలు కాగా, ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీగా అందిస్తుంది. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వ హామీతో బ్యాంక్ రుణం అందిస్తారు. రుణాన్ని నెలకు రూ.2500 చొప్పున చెల్లించాల్సి ఉంది. 365 చదరపు అడుగుల ప్లాటు విలువ రూ.8.70 లక్షలు, ప్రభుత్వ రాయితీ ఐదు లక్షలు కాగా మిగిలిన మొత్తాన్ని నెలకు రూ.2700 చొప్పున చెల్లించాల్సి ఉంది. మూడో కేటగిరీలో 431 చదరపు అడుగుల ప్లాటు విలువ రూ.9.60 లక్షలు కాగా, ప్రభుత్వ రాయితీ ఐదు లక్షలు. మిగిలిన మొత్తాన్ని నెలకు రూ.3వేల చొప్పున చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు ఎంపిక కాబడిన లబ్ధిదారుల నుంచి నుండి మునిసిపల్ అధికారులు ఏ ఫ్లాట్ కావాలో తెలుసుకొని అనుమతి పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారు. ఇదిలా ఉండగా, సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకొనే వారికి 1347 ఇళ్లు మంజూరు చేశారు. వీటికి ప్రభుత్వం నుంచి రూ.3.5 లక్షలసాయం అందనుంది. ఇవి కూడా పూర్తిగా విదేశీ పరిజ్ఞానంతో నిర్మించనున్నారు.

కాలనీ ప్రత్యేకతలు.

నందిగామ పట్టణంలో గతంలో లేని విధంగా పూర్తిగా విదేశీ పరిజ్ఞానంతో నిర్మాణ పనులు చేపడుతున్నారు. పూర్తిగా సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు అధునాతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. కాలనీ వాసుల వినోదం కోసం భారీ పార్క్ నిర్మాణం. నిరంతర మంచినీటి సరఫరా. 358 చదరపు మీటర్ల స్థలంలో ప్రభుత్వ వైద్యశాల, 2200 చదరపు మీటర్ల స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్, 1060 చదరపు మీటర్ల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణం చేపడుతున్నారు. 365 చదరపు మీటర్లను ఒక బ్లాక్‌గా కేటాయించి ఒక్కొక్క బ్లాక్‌లో 28 ఫ్లాట్లు నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు.

ఆందోళనలో నిర్వాసితులు

ప్రస్తుతం ప్రభుత్వం సేకరించిన భూమిలో పదేళ్లుగా నివాసం ఉంటున్నారు. కొందరు పూరిళ్లలో నివాసం ఉంటుండగా, మరి కొందరు పక్కా ఇళ్లు నిర్మించుకున్నారు. గత ప్రభుత్వం స్థలాన్ని రెగ్యులర్ చేసి పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ పట్టాలు మంజూరు చేయలేదు. ప్రస్తుతం ఆ స్థలంలో ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్లు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో పలు మార్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను కలసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆమె అవకాశం ఉంటే కాలనీని వేరే ప్రాంతంలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు ఆమె పట్టణ శివారులోని పలు ఖాళీ స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని అధికార పార్టీ నాయకులు యోచిస్తున్నారు. జీప్లస్‌త్రీ ఇళ్ల నిర్మాణం వల్ల డీవీఆర్ కాలనీ ఫేజ్ త్రీలో ఉంటున్న వారికి అన్యాయం జరిగితే సహించేది లేదని సీపీఐ, సీపీఎంలతో పాటు పలు ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నారు.



నందిగామ పట్టణానికి చెందిన గుంజి దుర్గారావుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందజేశారు. కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు, వడ్డెల్లి శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు పాల్గొన్నారు. **(నందిగామ)**

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	38	38	ఉల్లిపాయలు	23	21
వంగ	24	25	గోరు చిక్కుళ్లు	20	20
బెండ	16	17	దోస	10	10
పచ్చిమిర్చి	14	14	సొరకాయ	8	8
బజ్జీ మిర్చి	22	22	అరటికాయ	8	8
కాకర	10	11	చామ దుంప	26	25
బీర	14	14	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	19	17	కంద	25	26
క్యాబేజి	19	19	బీట్‌రూట్	22	24
క్యారెట్	47	47	కీరదోస	20	20
దొండ	16	17	బీన్స్	54	54
బంగాళ దుంప	14	14	కాప్సికం	46	46
			చిలకడ దుంప	26	26

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

నందిగామ : నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం కలెక్టర్ లక్ష్మీకాంతంను కోరారు. రహదారి బంగ్లాలో కలెక్టర్‌ను కలిసిన ఆమె గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించారు. నందిగామ పట్టణంలో నిర్మిస్తున్న ఆయూష్ వైద్యశాల సమీపంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, చందర్లపాడు మండలం తుర్లపాడు దర్గా అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తులపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ లక్ష్మీకాంతంకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కలెక్టర్ పల్లెనిద్ర..జొన్నలగడ్డలో హడావిడి

నందిగామరూరల్ : మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లె నిద్రకు రావడంతో గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధుల హడావిడి కనిపించింది. సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో గ్రామానికి చేరుకున్న కలెక్టర్‌కు సర్పంచ్ లగడపాటి పుష్పరేణి, ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సువర్చల స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో కలెక్టర్‌కు స్వాగతం పలికి గ్రామంలోకి తీసుకువెళ్లారు. కలెక్టర్ లక్ష్మీకాంతం తొలుత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, వర్మీకంపోస్టు ప్లాంట్‌ను పరిశీలించారు. ఎన్‌టీఆర్ సృజల స్రవంతి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. మీసేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన వీఆర్‌వో కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను సర్పంచ్ పుష్పరేణి కలెక్టర్‌కు వివరించారు. సబ్ కలెక్టర్ హరీష్‌బాబు, తహసీల్దార్ రామకృష్ణ, స్పెషలాఫీసర్ పెంటోజీరావు, ఎంపీడీఓ సుమమాలిని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న సీఐ పి.వి. రమణ, తహసీల్దార్ రామకృష్ణ

మట్టి గణపతినే పూజిద్దాం

నందిగామ : ప్రజలు విధిగా పర్యావరణ గణపతికి పూజలు నిర్వహించాలని నందిగామ సీఐ పి.వి.రమణ, తహసీల్దార్ రామకృష్ణ సూచించారు. పర్యావరణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో మట్టి గణపతికి పూజలు చేయాలని కోరుతూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. పవిత్రమైన గణపతి ఉత్సవాలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, మట్టి వినాయకుడినే పూజించాలని కోరారు. అనంతరం రవీంద్రభారతి విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తొర్లికొండ సీతారామయ్య, గాజుల రాజేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

నందిగామ : హైకోర్టులో 2012కి ముందు ఉన్న అన్ని కేసులూ రోజు వారీ విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని నిరసిస్తూ నందిగామ బార్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. బార్ అధ్యక్షుడు బండి మల్లిఖార్జునరావు, కార్యదర్శి స్వామి మాట్లాడుతూ, రోజు వారీ విచారణ వల్ల కక్షిదారులు, న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడతారని, కోర్టు తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని కోరారు. న్యాయవాదులు కన్నెకంటి జీవరత్నం, వేల్పుల పరమేశ్వరరావు, తలమాల డేవిడ్‌రాజ్, పింగళి లక్ష్మీనరసింహారావు, ఎస్.కె.జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

నందిగామ : అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జరబన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్ర వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరబన మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ బాధితుల సంఘీభావ బస్సు యాత్ర ఈనెల 27న నందిగామ చేరుకుంటుందని, బాధితులంతా హాజరు కావాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యానికి కొమ్ముకాస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారం అయ్యే వరకూ దశల వారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

పర్యాటక దినోత్సవ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

నందిగామ : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 28 స్థానిక కేవీఆర్ కళాశాలలో కృష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన విద్యార్థులకు క్విజ్, పోస్టర్ పెయింటింగ్, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల పోస్టర్‌ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని మునిసిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. (నందిగామ)

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

సినిమాలు

కమల : జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ : లై
సాయికృప : నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం : రూ. 29,900 (24 క్యారెట్లు-10గ్రా)
: రూ. 27,508 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి : రూ.40,000 (కేజీ)

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్, ఎంపీడీవో

జగ్గయ్యపేటరూరల్: చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, కాపు, ఎస్టీ, మైనార్టీ రుణాల కోసం నిర్వహించిన బ్యాంకర్‌ల కార్యక్రమంలో 211 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ కింద 85, బీసీ 55, ఎస్టీ 38, కాపు 15, మైనార్టీకి చెందిన 18 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, సప్తగిరి, కేడీసీసీ, ఇండియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ భరోడా మేనేజర్‌లు నాగబాబు, ప్రసాద్, సత్యనారాయణ, రామిరెడ్డి, తారిఫ్, ప్రకాష్, విక్రం, అరుణ్‌రాజ్ పాల్గొన్నారు. మండల కమిటీ సభ్యులు తాటి రామారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండ్రాయిలో 'వనం-మనం'

జగ్గయ్యపేటరూరల్: వనం-మనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండ్రాయిలో టీడీపీ జిల్లా నేత కొటారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగొల్లు, గండ్రాయి గ్రామాల్లో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మొక్కలు నాటారు.

బూదవాడలో రెవెన్యూ గ్రామ సభలు



సదస్సులో ప్రసంగిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

జగ్గయ్యపేటరూరల్: రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని బూదవాడలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తులకు సంబంధించిన అన్ని వివరాలను సరిచూసుకుని తప్పు ఒప్పులు, చేర్పులు, మార్పులు ఉంటే అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టపొంగు బాబూరావు, వీఆర్వో నారాయణరావు పాల్గొన్నారు.

● **వత్సవాయి:** రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు 'మీ ఇంటికి-మీ భూమి'ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. బుధవారం మండలంలోని పాతవేమవరం, కొత్తవేమవరం, ఆళ్లూరుపాడులో మీ ఇంటికి మీ భూమి సదస్సులు నిర్వహించారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులు దీర్ఘకాలంగా ఉన్న పలు భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అర్జీ రూపంలో సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మూడు గ్రామాల నుంచి 24 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నలగడ్డ సుచరిత, సర్పంచ్‌లు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ అప్పారావు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'చవితి'కి సర్వం సిద్ధం

◆ పేటలో పలు కూడళ్లలో ముస్తాబవుతున్న మండపాలు

◆ స్వయం భూవిఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు



శాంతినగర్ వద్ద వినాయక విగ్రహ విక్రయశాలలో ...



జగ్గయ్యపేట: వినాయక చవితి సమీపిస్తుండటంతో పట్టణంలో పలు చోట్ల ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. పట్టణంలో ప్రధాన దేవాలయం బంగారపుకొట్ల సెంటర్‌లోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాలకు షరాబు వర్తకసంఘం ఏర్పాట్లు చేస్తుంది. అదే విధంగా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని వినాయక దేవస్థానంలోను చవితికి ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో పలు కూడళ్లలో వినాయక నవరాత్రోత్సవాలకు ఉత్సవ కమిటీలు, భక్త మండళ్లు ఏర్పాట్లు చేస్తున్నాయి. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పర్యావరణ హితమైన మట్టి ప్రతిమలను పూజించాలని ప్రచారం చేస్తున్నాయి. పట్టణ పోలీసులు తమ అనుమతులు లేకుండా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని ఉత్సవ కమిటీలను కోరారు.

● **జగ్గయ్యపేటరూరల్:** వినాయకచవితిని పురస్కరించుకుని చిల్లకల్లులో వినాయక విగ్రహాలను భారీఎత్తున తయారుచేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని చెబుతున్నా ఎక్కువ మంది ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాన్ని మండపాలలో ఏర్పాటు చేసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. మట్టి విగ్రహాలలో మోడల్స్ రావడం లేదని, దాని కోసమనే ఈ పాస్టర్ ఆఫ్ ప్యారీస్ వైపు మొగ్గుచూపుతున్నారు. చిల్లకల్లులో తయారు చేసిన విగ్రహాలలో హైదరాబాద్ దూల్‌పేట మోడల్స్‌తో పాటు సాయిబాబా నరసింహాస్వామి, వినాయక విగ్రహాలు సరికొత్త హంగులు కలిపించారు. వెయ్యి నుంచి రూ. 13వేల వరకు విగ్రహం సైజును బట్టి అమ్ము తున్నారు.



చిల్లకల్లులో విగ్రహాలకు రంగులు అద్దుతున్న కళాకారులు

పోలీసుల అనుమతి తీసుకోవాలి



ఎస్సై జేవీ రమణ

వత్సవాయి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలకు విగ్రహాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని వత్సవాయి ఎస్సై జేవీ రమణ తెలిపారు. ఉత్సవాల పందిళ్ల వద్ద రాజకీయ పార్టీల జెండాలు, అసభ్యకరమైన నృత్యాలతో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తే ఉత్సవ కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పందిళ్లవద్ద మైక్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఉత్సవాలను ఎన్ని రోజులు నిర్వహించేది, కమిటీ సభ్యుల పేర్లతో సహా ముందుగా తెలియజేయాలన్నారు. నిమజ్జనం రోజు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో తరలివెళ్లాలన్నారు. పోలీసులతో సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని వీలున్నంతవరకు సాయంత్రం ఆరుగంటలకే ముగించాలని ఆయన కోరారు.

ఉత్సవ కమిటీ సభ్యులకు సమావేశం

వత్సవాయి: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక కమిటీ ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు గురువారం ఉదయం పదిగంటలకు తహసీల్దార్ కార్యాలయంలో జరుగు సమావేశానికి హాజరు కావాలని తహసీల్దార్ ప్రసాదరావు కోరారు. సమావేశానికి పంచాయతీ రాజ్, హోంశాఖ, రెవెన్యూలతోపాటు తదితర శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

వైద్యులతో టాటా ట్రస్ట్ సమావేశం



వైద్యుల సమావేశంలో మాట్లాడుతున్న టాటా ట్రస్ట్ ప్రతినిధి

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ టాటా ట్రస్ట్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌ల సంయుక్తంగా బుధవారం మెప్మా కార్యాలయంలో స్థానిక వైద్యులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు వైద్యుల నుంచి స్వీకరించారు. ట్రస్ట్ తరపున రమేష్, అభినవ్, స్టార్ హెల్త్ ఏపీ డైరెక్టర్ బాపూజీ, ప్రాజెక్టు ఆఫీసర్ ఈశ్వరరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగరాజు, డాక్టర్లు వజ్రమాల, జయశ్రీ పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై పోరు: సైదులు



జగ్గయ్యపేట: మద్యం దుకాణాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ కౌన్సిలర్ కొరకూటి సైదులు ఆరోపించారు. జనావాసాలమధ్య ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. మద్యం సేవించి అనేకమంది మృత్యువాత పడుతున్నారని, పట్టణంలో అనేకమంది మహిళలు 25-30 సంవత్సరాల మధ్య వయస్కులు భర్తలను కోల్పోయారని అన్నారు. తాను తన తండ్రిని పోగొట్టుకున్నానని, మద్యం దుకాణాలపై ఉద్యమిస్తానని చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

డిగ్రీ విద్యార్థులకు శిక్షణ



శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించి ప్రసంగిస్తున్న కళాశాల సెక్రటరీ సాయిబాబు

జగ్గయ్యపేట: స్థానిక ఎస్జీఎస్ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులను బుధవారం కళాశాల సెక్రటరీ కె.సాయిబాబు ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి సీహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. తొలిరోజు ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి తెలిపారు. తదుపరి నైపుణ్యశిక్షణకు పేర్లు నమోదు చేసుకునే విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. పీజీ విద్యార్థులకు గురువారం శిక్షణ ఇస్తున్నట్టు పీజీ ఇన్‌చార్జ్ ప్రసాదరావు తెలిపారు.

అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు

జగ్గయ్యపేటరూరల్: అజాగ్రత్తల మూలంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చిల్లకల్లు టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్ అన్నారు. గౌరవరం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో రోడ్డు ప్రమాదాల నివారణ, అవగాహనపై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాచారం ఎలా అందించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది శ్రీనివాసరెడ్డి, మణికందన్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి

నూజివీడు

4

కృష్ణా, గురువారం 24 ఆగస్టు 2017

నూజివీడు । ముసునూరు । ఆగిరిపల్లి । చాట్రాయి ।

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 23వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 23వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి

తిరుమల -ఆనందోబ్రహ్మ

సత్యనారాయణ - జైజానకినాయక

మినీసత్యనారాయణ - ఫిదా

గ్రామాల్లో స్తంభించిన పాలన

- కార్యదర్శుల కొరతతో కుంటుపడిన అభివృద్ధి పనులు
- తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులూ అందక అవస్థలు
- 9మందికి 27 గ్రామాల బాధ్యత
- నూజివీడు మండలంలో దుస్థితి
- పంచాయతీరాజ్ శాఖ అసమర్థతపై సర్వత్రా విమర్శలు

(నూజివీడు రూరల్)

అభివృద్ధికి పట్టుకొమ్మలు పల్లెలు కాని గ్రామసచివాలయాల నిర్వహణకు సంబంధించి కార్యదర్శుల కొరత వేధిస్తుండటంతో గ్రామపాలన కుంటుపడుతోంది. అధికారుల పర్యవేక్షణలోపమే ఇందుకు ప్రధానకారణం. నూజివీడుమండలంలో మొత్తం 27గ్రామపంచాయతీలు ఉండగా, కార్యదర్శులు మాత్రం తొమ్మిదిమంది మాత్రమే ఉండటంతో పనిభారంతో పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా కుంటుపడుతున్నాయి. గ్రామాల్లోజనన,మరణ నమోదునుంచి ధ్రువీకరణపత్రాలు జారీచేయడంతో పాటు ఇంటిపన్ను, తాగునీటిపన్ను తదితర పన్నుల వసూళ్ళు, రహదారుల అభివృద్ధి వంటి ఇతర కార్యక్రమాలను సైతం కార్యదర్శులే పర్యవేక్షించాలి. అయితే మండలంలో దాదాపు మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక కార్యదర్శి మాత్రమే ఉండటంతో సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడవేసిన గొంగళిఅక్కడే అన్నచందంగా ఉంటున్నాయి. వాస్తవంగా క్లష్టర్‌కు ఒక కార్యదర్శి పనిచేయాల్సి ఉండగా, ఆ నిబంధన ఇక్కడ పూర్తిస్థాయిలో అమలవుతున్నదాఖలా కనిపించటం లేదు. ఒకకార్యదర్శికి మండలంలోనే పదినుంచి 20కిలోమీటర్లదూరంలోని గ్రామాలను అప్పగించడంతో వారి సమయం ఎప్పుడు ప్రయాణంలోనే సరిపోతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చేసేవారికి పనిభారం ... తప్పించుకునేవారికి యోగం

నూజివీడు మండలంలో నెలకొన్న ఈ పరిస్థితివల్ల పంచాయతీ కార్యదర్శుల్లో కష్టపడిపనిచేసేవారికి పనిభారం అధికమవుతుండగా తప్పించుకునేవారికి మాత్రం మహాయోగం ప్రాప్తిస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు సంబంధిత గ్రామాలను సందర్శించిన క్రమంలో కొందరు కార్యదర్శులు వేరేగ్రామాల్లో ఉన్నామని చెబుతున్నా తమ సొంతపనులు నెరవేర్చుకోవడంలోనే శ్రద్ధచూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామంలోని పంచాయతీ సర్పంచ్‌ల్లో మాత్రం కార్యదర్శులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కార్యదర్శుల కొరత వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడి అది తమపై ప్రభావాన్ని చూపుతోందని గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం వంటి కనీసమౌలికసదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోతున్నామని సర్పంచ్‌లు వాపోతున్నారు.



పంచాయతీ కార్యాలయం

ఇలాచేస్తేసరి

నూజివీడు మండలంలో 17క్లష్టర్‌లకు 27గ్రామాలకు తొమ్మిదిమంది కార్యదర్శులే ఉన్న పరిస్థితుల్లో పక్కపక్క క్లష్టర్‌లకు కలిపి ఒక కార్యదర్శిని నియమించడం ద్వారా ప్రజలకు కార్యదర్శులను అందుబాటులో ఉంచవచ్చని అంతేకాక కార్యదర్శులపై పనిభారాన్నికూడా సమర్థవంతంగా తగ్గించవచ్చని కొందరు అనుభవజ్ఞులైన కార్యదర్శులు పేర్కొంటున్నారు.



పాఠశాలకు వాటర్‌కూలర్, బక్కెట్లు వితరణ

నూజివీడు రూరల్: పల్లెర్లమూడి జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జె.సాంబశివరావు ఆధ్వర్యంలో పాఠశాలలో అన్నితరగతి గదులకు మినరల్‌వాటర్ సౌకర్యార్థం వాటర్‌క్యాన్‌లు, ట్యాప్‌లు, అవసరమైన చెత్తకుండీలు, బక్కెట్లను ఇటీవల పాఠశాలనుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు వితరణగా అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఏడుగురు ఉపాధ్యాయులు కూలింగ్‌వాటర్ ఫిల్టర్‌ను గ్రామసర్పంచ్ యనమదల ఉషారాణి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ బి.ఆంజనేయులు, టీడీపీ నాయకులు వై.దాసు, ఉపాధ్యాయులు పాల్గొని బదిలీ అయిన ఉపాధ్యాయులను అభినందించారు.



మిలీనియం మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

ఆగిరిపల్లి: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పింఛన్‌స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మిలీనియం మార్చ్ పోస్టర్‌ను ఎమ్డీవో గౌసియాబేగం పోస్టర్‌ను ఆవిష్కరించారు, సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే ఈ మిలీనియం మార్చ్‌కు సీపీఎస్ ఎంప్లాయీస్ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఈఏ జిల్లాఅధ్యక్షుడు ఆరేపల్లి రాంబాబు, మండలగౌరవఅధ్యక్షుడు ఎస్.రామారావు, అధ్యక్షుడు ఎన్.విష్ణువర్ధన్‌రావు, ఉపాధ్యక్షురాలు ఎస్.కె షాజీదాబేగం పాల్గొన్నారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంవీఐ నాగేశ్వరరావు

డ్రైవింగ్ లైసెన్సుల మేళాకు విశేష స్పందన

నూజివీడు టౌన్: నూజివీడు ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో డ్రైవింగ్‌లైసెన్సుల మేళాకు విశేషస్పందన వ్యక్తమైంది. విద్యార్హతలు లేనివారికి ఆటో డ్రైవర్లకు సంబంధించి ఎల్ఎల్ఆర్ బ్యాడ్జీలు అందించేందుకు ఉద్దేశించి బుధవారం లైసెన్స్‌మేళాను నిర్వహించగా, మొత్తం 247మంది డ్రైవింగ్‌లైసెన్స్‌లను పొందారు. ఈ కార్యక్రమాన్ని నూజివీడు ఎం.వి.ఐలు నాగేశ్వరరావు, రాజేష్‌కుమార్, అసిస్టెంట్ ఎం.వి.ఐ ఎం.రవికుమార్‌లు పర్యవేక్షించారు.

కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

నూజివీడు రూరల్: వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలమంజూరుకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలను నిర్వహించి, లబ్ధిదారుల సర్టిఫికెట్లను పరిశీలించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.అనురాధ, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, జన్మభూమికమిటీసభ్యులు బాణావతు భద్రు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.బీసీ కార్పొరేషన్‌ద్వారా 100మందికి 670మంది, కాపు కార్పొ రేషన్ ద్వారా 100మందికి 458మంది, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 8మంది లబ్ధిదారులకు 75మంది హాజర య్యారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

మున్సిపల్ కార్యాలయంలో

నూజివీడు టౌన్: మున్సిపల్ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీకార్పొరేషన్ల కింద రుణాల మంజూరుకు బుధవారం ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు500కు పైగా కార్పొరేషన్‌రుణాలు కోరుతూ దరకాస్తుదారులు ఇంటర్వ్యూ లకు హాజరవ్వడంతో నూజివీడు కోలాహలంగా మారింది.

ఆగిరిపల్లిలో:స్థానిక మండలపరిషత్ కార్యాల యంలో కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌసియాబేగం,కేడీసీసీబ్యాంకుమేనేజరుఎం.విరామన్, పాల్గొన్నారు.

చాట్రాయిలో: కార్పొరేషన్ రుణాల మంజూరుకోసం చాట్రాయి మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 1260మంది ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. ఎమ్డీవో నాగేశ్వరరావు ,జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డిరాఘవరెడ్డి పాల్గొన్నారు.

ముసునూరులో: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీమల్లిపెద్దివిజయ, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కె.పార్థసారథి, సర్పంచ్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

విస్సన్నపేటలో:విస్సన్నపేటలో కార్పొరేషన్‌రుణాల మంజూరుకు బుధవారం ఇంటర్వ్యూ లునిర్వహించారు. ఎంపీడీవో జి.రాణిఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 670మంది హాజరు అయ్యారు.

ఇంటర్వ్యూ

నిబంధనల మేరకు రుణ లబ్ధిదారుల ఎంపిక

ఎమ్డీవో నాగేశ్వరరావు

(చాట్రాయి)



ప్రశ్న: కార్పొరేషన్ రుణాలు మండలానికి ఎన్ని కేటాయించారు? లబ్ధిదారుల ఎంపిక ఎలా చేస్తారు?

జ: మండలానికి ఎస్సీకార్పొరేషన్ 100, బీసీ 65, కాపు 80, ఎస్టీ 4, మైనార్టీ 3 రుణాలు కేటాయించారు. ప్రభుత్వనిబంధనల ప్రకారం గ్రామజన్మభూమికమిటీలు, మండల స్క్రీనింగ్‌కమిటీ ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది.

ప్రశ్న: మండలానికి ఎన్ని సీసీరోడ్లు మంజూరు అయ్యాయి? గ్రామపంచాయతీల కాంట్రిబ్యూషన్ వివరాలు ఏమిటి?

జ: మండలానికి మహాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 92సీసీరోడ్లకు రూ.4.59కోట్లు మంజూరు అయ్యాయి. 2వేలలోపు జనాభావున్న గ్రామాలకు 10శాతం కాంట్రిబ్యూషన్ పై 50సీసీరోడ్లకు రూ.2.52కోట్లు, 2వేలుపైగాజనాభావున్న గ్రామాలకు 42పనులకు 2.07 కోట్లు మంజూరు అయ్యాయి.

ప్రశ్న: మండలాన్ని వోడీఎఫ్‌గా ఎప్పుడు ప్రకటిస్తారు?

జ: మొత్తం 18గ్రామపంచాయతీలు ఉండగా, ఇప్పటివరకు 13 గ్రామపంచాయతీలు వోడీఎఫ్‌గా ప్రకటించాం. చనుబండ, చిత్తపూరు, కోటపాడు,పోతనపల్లి, మర్లపాలెం గ్రామాలను వోడీఎఫ్‌గా ప్రకటించటానికి ముమ్మర కృషి జరుగు తున్నది.

సమగ్ర కలుపు నివారణతో అధిక దిగుబడులు

ఆగిరిపల్లి: వివిధ పైర్లలో సమగ్ర కలుపు నివారణ యాజమాన్యం ద్వారానే అధిక దిగుబడులు సాధ్యమని, రైతుశిక్షణాకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రత్నశ్రీ చెప్పారు. నరసింగపాలెం గ్రామంలో బుధవారం రాష్ట్రఅభివృద్ధి ప్రణాళిక 2017-18లో భాగంగా సమగ్రకలుపు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుపుమొక్కలు గాలి, నీరు,పోషకాల కోసం పైరుతో పోటీపడటం వల్ల దిగుబడులు తగ్గిపోతున్నాయని, కలుపు మొక్కలవల్ల పైరుకునష్టం రాకుండా ఉండాలంటే రెండునుంచి ఆరువారాల లోపుగానే ఏ పైరులోనైనా కలుపులేకుండా చూసుకోవాలన్నారు.

మండలవ్యవ సాయశాఖ అధికారి జి.వి.శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారి కె.ధనబాబు, గ్రామసర్పంచ్ జంగంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 23
బెండ - రూ.17
బీర - రూ.15
కాకర - రూ.13
టమాట - రూ.40
పచ్చిమిర్చి - రూ.22
బంగాళదుంప - రూ.16
చామదుంప - రూ.29
ఉల్లిపాయలు - రూ.24
దోస - రూ.13
కంద - రూ.28
క్యారెట్ - రూ.28
దొండ - రూ.22
ఆకుకూర కట్టలు - రూ.2
చిక్కుడు - రూ.32
బీట్‌రూట్ -25
బీన్స్ - రూ.60

భారీవర్షం

చాట్రాయి: చాట్రాయి మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 118మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం తెలిపారు. ఈ ఏడాదిలో ఇంతభారీవర్షం కురవలేదని రైతులు అంటున్నారు.

భూముల రికార్డుల్లో తప్పులు సరిదిద్దాలి



చనుబండలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

చాట్రాయి: చనుబండలో బుధవారం నిర్వహించిన మీ ఇంటికి మీభూమి గ్రామసభలో 210మంది రైతులు తమభూముల రికార్డుల్లో తప్పులు సరిదిద్దాలని తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగం కు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోరంపూడి అనసూర్య, ఉపసర్పంచ్ తీర్ధాల అబ్బుతరావు, జన్మభూమికమిటీ సభ్యుడు మోరంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కౌలురైతులకు రుణాలు ఇప్పించాలి

ప్రభుత్వఆదేశాల మేరకు కౌలురైతులకు బ్యాంకులనుంచి పంటరుణాలు ఇప్పించాలని తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం కు కౌలురైతులు వినతిపత్రం అందజేశారు. మీఇంటికి మీభూమి గ్రామసభకు మండల టీడీపీ ప్రచార కార్యదర్శి నక్కారాము నాయకత్వంలో కౌలురైతులు వచ్చి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. బ్యాంకులనుండి రుణాలు ఇవ్వకపోవడంతో ప్రైవేట్‌వడ్డీవ్యాపారులను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని ప్రభుత్వం తమకు పంటరుణాలిచ్చి ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

మీ ఇంటికి మీభూమి గ్రామసభలో రైతుల వినతి

నూగొండపల్లి గ్రామంలో

ఆగిరిపల్లి: నూగొండపల్లి గ్రామంలో మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ కె.లక్ష్మి ఆధ్వర్యంలో ఏడుగురు రైతులకు కౌలురుణఅర్హత కార్డులు, నలుగురు రైతులకు ఈ పట్టాదార్‌పాస్‌పుస్తకాలు అందజేశారు.

ముసునూరులో: ముసునూరులో సర్పంచ్ రేగులగోపాలకృష్ణ అధ్యక్షతన మీఇంటికి మీభూమి గ్రామసభనునిర్వహించారు. పట్టాదార్‌పాస్‌పుస్తకాల మంజూరుకు 38అర్జీలు, అడంగల్‌సవరణకు 47 అర్జీలు, ఆధార్‌అనుసంధానానికి ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ కె.బిసీతారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు సొసైటీ అధ్యక్షుడు చలసాని కుటుంబరావు, మండల టీడీపీ అధ్యక్షుడు దేవినేని ఢలరామ్ పాల్గొన్నారు.

పోతురెడ్డిపల్లి, సుంకొల్లు గ్రామాల్లో

నూజివీడు రూరల్: పోతురెడ్డిపల్లి, సుంకొల్లు గ్రామాల్లో బుధవారం మీఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహించారు. పోతురెడ్డిపల్లిలో పట్టాదార్ పాస్‌పుస్తకాల కోసం 30అర్జీలు రాగా, అడంగల్‌సవరణ కోసం పదిఅర్జీలు, సుంకొల్లు గ్రామంలో అడంగల్‌సవరణ కోసం 26అర్జీలు, పట్టాదార్‌పాస్‌పుస్తకాల కోసం ఏడుఅర్జీలు అందాయని తహసీల్దార్ డివనజాక్షి తెలిపారు.



సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

కాలుష్యరహిత వేడుకకు సహకరించాలి

నూజివీడు: కాలుష్యరహిత వినాయకచతుర్థిని నిర్వహించేందుకు ఉత్సవకమిటీలు సహకరించాలని, నూజివీడు డీఎస్పీ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం పట్టణపోలీస్‌స్టేషన్‌లో గణేష ఉత్సవకమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేషనవరాత్రులు నిర్వహించేప్రదేశంలో తగుభద్రతా చర్యలను తీసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీకెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నూజివీడు సీఐ రామ్‌కుమార్, పట్టణ, రూరల్ ఎస్సైలు వెంకట్‌కుమార్, సతీష్‌కుమార్, ఉత్సవకమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నూజివీడు టౌన్: నూజివీడు ఆర్.ఆర్‌పేటకు చెందిన రేపాని రజినీకి నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పార్టీ నియోజకవర్గ కార్యాలయంలోఅందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, కౌన్సిలర్ దేరంగుల పద్మావతి పాల్గొన్నారు.

విద్యార్థులకు బాక్సులు పంపిణీ



విస్సన్నపేట: దక్షిణభారత ప్రభుత్వేతర సేవాసంస్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం విస్సన్నపేట దళితవాడలోని సీఎస్ఐ పాఠశాలలో విద్యార్థులకు టిఫన్‌బాక్సులు పంపిణీ చేశారు. ఫ్రెండ్స్‌సర్కిల్ సొసైటీ నిర్వాహకులు చాట్లవిజయ్ కుమార్, ట్రస్ట్‌జాతీయ కార్యదర్శి దాసు, విస్సన్నపేట గ్రామసర్పంచ్ పి.లక్ష్మయ్య, ట్రస్ట్‌జిల్లా అధ్యక్షుడు అన్నపనేనిజమలయ్య, జిల్లాకార్యదర్శి సుధా, ప్రధానోపాధ్యాయురాలు మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి



చనుబండలో ఆంధ్రకేసరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామప్రముఖులు

చాట్రాయి: చనుబండశాఖ గ్రంథాలయంలో బుధవారంఆంధ్రకేసరి టంగుటూరిప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీకాంత్, పలువురు గ్రామప్రముఖులు పాల్గొన్నారు.

విస్సన్న పేటలో: టంగుటూరిప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం విస్సన్నపేటలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశంపంతులు ఆంధ్రప్రదేశ్ తొలిముఖ్యమంత్రిగా పనిచేయడంతో పాటు రాష్ట్రానికి అందించినసేవలను ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్యలక్ష్మి కొనియాడారు. రెవెన్యూకార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి తహసీల్దార్‌కు ఘననివాళులర్పించారు.

అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న నండూరి పద్మాంజలి

నూజివీడు టౌన్: కళాశాలలో విద్యార్థుల పై జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూజివీడు మడుపల్లితాతయ్యజూనియర్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రముఖన్యాయవాది నండూరిపద్మాంజలి ఈ సందర్భంగా చట్టపరంగా మహిళలకు అందుతున్న రక్షణను వివరించారు. అయితే ఎన్నిచట్టాలువచ్చినా ఇంకా వేధింపులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి.రాజు, కళాశాల ప్రిన్సిపాల్ జి.కోటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

నూజివీడు టౌన్: హౌసింగ్‌ఫర్‌ఆల్ పథకం క్రింద నూజివీడుపట్టణ ప్రజలకు నేడు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు తెలిపారు. హౌసింగ్‌ఫర్ ఆల్ పథకం క్రింద 3070 ఇళ్ళుమంజూరు అయ్యాయని, అందుకు సంబంధించి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విస్సన్న పేట: తాతకుంట్లగ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామటీడీపీ అధ్యక్షుడు వీరమాచినేని కృష్ణప్రసాద్ టీడీపీ సీనియర్‌నాయకులు ఎన్.టి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి పథకంపై రైతులకు శిక్షణ

ముసునూరు: గ్రామీణవిత్తనోత్పత్తి పథకం పై రైతులకు బుధవారం ముసునూరు వ్యవసాయ కార్యాలయంలో ఏవో బి.శివశంకర్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లారైతుశిక్షణా కేంద్రం ఏవో ఎం.ఉషారాణి మాట్లాడుతూ రైతులు విత్తనాన్ని వారేతయారుచేసుకుని పంటలు పండిస్తే నాణ్యమైన అధిక దిగుబడులను సాధించ వచ్చన్నారు. అనంతరం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముసునూరులోని పలువరిపంటలను పరిశీలించి విత్తనోత్పత్తి, వరిలోసస్యరక్షణ చర్యలగురించి ఆమె క్లుప్తంగా వివరించారు.

తహసీల్దార్ వనజాక్షికి ఘన సన్మానం

నూజివీడు రూరల్: నూజివీడుమండల తహసీల్దార్ డి.వనజాక్షికి సుంకొల్లు గ్రామస్థులు బుధవారం ఘనసన్మానం చేశారు. మండలంలో అనేకవిధాలుగా సేవలందిస్తున్నందుకు తహసీల్దార్‌కు ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వనజాక్షికి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గంగులపద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు డి.నాగమల్లేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





ఫ్యాన్‌లు అందజేస్తున్న అట్లూరి రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు

గురుకుల పాఠశాలకు ఫ్యాన్‌లు అందజేత

ముసునూరు: అట్లూరిరమేష్‌ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15వేలు విలువగల 15ఫ్యాన్‌లను ముసునూరు గురుకుల పాఠశాల యాజమాన్యానికి బుధవారం ట్రస్ట్‌ఛైర్మన్ అట్లూరిరమేష్ అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అట్లూరిరమేష్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లిపెద్దివిజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు దేవినేని ఢలరామ్, ఎంపీటీసీ సభ్యుడు గంగులపండిడయ్య, తహసీల్దార్ కె.బిసీతారామ్, ఎంపీడీవో కె.పార్ధసారధి పాల్గొన్నారు.



గేదెలను పంపిణీచేస్తున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి

డ్వాక్రా మహిళలకు గేదెలు పంపిణీ

విస్సన్నపేట: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం డ్వాక్రామహిళలకు ఎస్సీసబ్‌ప్లాన్ కింద గేదెలు పంపిణీ చేశారు. 50 హర్యానా గేదెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జమలయ్య, తహసీల్దార్ రాజ్యలక్ష్మి , టీడీపీ నాయకులు నెక్కళపు వెంకటేశ్వరరావు, నెక్కళపుశ్రీనివాసరావు (డాబాశ్రీను), ఆకులరాధాకృష్ణ, మండలసమాఖ్య అధ్యక్షురాలు నాదెండ్లనాగమణి, ఎంపీపీ బూక్యారాణి, నరసాపురం సర్పంచ్ గొడవర్తిబేబి, గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, చంద్రుపట్లసర్పంచ్ కాటూరి మరియమ్మ పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?

ఆధునిక భారతదేశ చరిత్ర



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ ఆజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జనని భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూపిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. ఆజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళా రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళాశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చలో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. ఆజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) ఆజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైన్యం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీష్‌వర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.సెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరఫున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లూభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

			16) సి	23) ఎ	30) బి
			17) బి	24) డి	31) ఎ
1) సి	6) డి	11) సి	18) బి	25) బి	32) డి
2) డి	7) సి	12) ఎ	19) సి	26) సి	33) డి
3) బి	8) బి	13) సి	20) ఎ	27) సి	34) డి
4) ఎ	9) ఎ	14) సి	21) డి	28) ఎ	35) సి
5) బి	10) డి	15) ఎ	22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - గ్రౌండ్ డ్యూటీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** ఐయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో ఐయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటీ/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో ఐయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో** భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణా - ఆనందోబ్రహ్మ
వెంకట్రామా - జయ జానకి నాయక

నకిలీ వస్తువులు విక్రయిస్తే చర్యలు


కంభంపాడు పచారీ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్

● తహసీల్దార్ హెచ్చరిక ● పచారీ షాపుపై రెవెన్యూ అధికారుల దాడి

ఎ.కొండూరు: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ చట్టానికి వ్యతిరేకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు పచారీ దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. కంభంపాడులో ఒక దుకాణంపై దాడులు నిర్వహించిన అధికారులు 555 కిలోల నూనె నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించారు. అలాగే వస్తువుల ధరలు కూడా తేడా ఉన్నాయని దీనిపై రెవెన్యూ అధికారులు 6ఎ క్రింద కేసులు నమోదుచేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ అమలు తరువాత వ్యాపారస్థులు సక్రమంగా, నాణ్యమైన వస్తువులు విక్రయించాలని ఆయన తెలిపారు. దీనిప్రకారం లేని షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదుచేస్తామన్నారు. షాపుల యజమానులు విక్రయించే వస్తువుల ధరలను, నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించుకుని బోర్డుపై ప్రకటించాలన్నారు. కంభంపాడులో ఒక షాపు యజమానిపై 6ఎ కింద కేసు నమోదుచేశామని, భవిష్యత్‌లో మరిన్ని దాడులు ఆకస్మికంగా చేస్తామని హెచ్చరించారు. ఈదాడుల్లో డిప్యూటీ తహసీల్దార్ డేవిడ్‌రాజు, ఆర్ఐ ఎం. మోహనరావు పాల్గొన్నారు.

గ్రామ సభల్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరువూరు: రైతుల సాగుభూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి వారికి సత్వర సేవలు అందించేందుకు మీఇంటికి మీభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని మునుకుళ్ళ గ్రామంలో మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యల పరిష్కారంకోరుతూ అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడిదేవరపల్లిలో

ఉమ్మడిదేవరపల్లి -గంపలగూడెం: ఉమ్మడి దేవరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ అధికారులు బుధవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు అధికారులకు 13 అర్జీలు అందజేశారు. తహసీల్దార్ వై.వి ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ మీ భూములకు సంబంధించిన చిన్న చిన్న తప్పులను గ్రామసభల్లో పరిష్కరించు కోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ సభ్యుడు వడ్లమూడి వెంకట్రావు, డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు, వీఆర్వో శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి

మిలీనియం మార్చ్ వాల్‌పోస్టర్ విడుదల

ఎ.కొండూరు: ఎ.కొండూరు మండల ఎంఆర్‌పీ భవనంలో బుధవారం సీపీఎస్ రద్దుకు వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశాయి. స్థానిక ఎంఇఓ కార్యాలయంలో ఎంపీడీఓ నాంచారరావుతో పాటు ఉపాధ్యాయ సంఘాలు వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలీనియం మార్చ్ కార్యక్రమానికి ఉద్యోగ సంఘాలు హాజరై ప్రభుత్వానికి నిరసన తెలపాలని కోరారు.

పెన్షన్లు మంజూరు చేయాలని ధర్నా

గంపలగూడెం: అర్హులైన వారికి పెన్షన్‌లు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వితంతు, వృద్ధాప్య, వికలాంగులు మండలపరిషత్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు తూము కృష్ణయ్య మాట్లాడుతూ 2014 సంవత్సరం నుంచి అర్హతగల వారు పెన్షన్‌లు కావాలని విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పెన్షన్‌లు మంజూరు కాలేదన్నారు. అనంతరం పెన్షన్‌లు మంజూరు చేయాలని ఎంపీడీఓ కుర్రా ప్రభాకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ నాగుల్‌మీరా, రామకృష్ణ, వైకుంఠరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

ఎ.కొండూరు: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఎస్టీలకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. వీరు ఆన్‌లైన్ ద్వారా 652 మంది దరఖాస్తు చేసుకోగా 119 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ ఏఎన్‌వి నాంచారరావు, ఎంపీ పీ వాసం మునియ్య, ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి, బ్యాంక్ మేనేజర్లు, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.



కేంద్ర పథకాలపై ప్రచారం సాగించాలి

తిరువూరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం సాగించాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు సగ్గుర్తి శ్రీనివాసరావు, రేగళ్ళ రఘునాధరెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన విజయవంతం చెయ్యాలన్నారు. పార్టీ నియోజకవర్గం కన్వీనర్ దారా మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి జయంతి

తిరువూరు: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకను మండలంలోని పలు కార్యాలయాలు, స్కూల్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ జిల్లా డైరెక్టర్ వేల్పుల మల్లిఖార్జునరావు, కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, లైబ్రేరియన్ వెంకటరమణ, కొమ్మినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఏఎంసీలో చైర్మన్ తాళ్ళూరి రామారావు, స్థానిక సత్యబీఈడీ కాలేజీలో ప్రిన్సిపాల్ ఎం.కొండలరావు, తదిరులు టంగుటూరకి ఘన నివాళులర్పించారు. .

గంపలగూడెంలో:సత్యాలపాడు జడ్పీ హైస్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

మధిర: ఖమ్మంజిల్లా మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు విచారణకు తీసుకువచ్చిన గంపలగూడెం మండలం సత్యాలపాడుకు చెందిన మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సంచలనం కలిగించింది. పోలీసులు వెంటనే గుట్టుచప్పుడు కాకుండా ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్టు సమాచారం. భూపాలపల్లి జిల్లా ఏటూరి నాగారం దాట్ల గ్రామానికి చెందిన పాయం నాగలక్ష్మి, ఆలియాస్ కల్పన, చంద్రకళ వేణు అనే వ్యక్తిని పెళ్లిచేసుకొని కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం సత్యాలపాడులో నివాసముంటోంది. ఈమె వడ్డీల తోపాటు వివిధరకాల వ్యాపారాలు చేస్తోంది. ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురి వద్ద డబ్బులు తీసుకొని మోసగించినట్టు ఆరోపణలు ఉన్నాయి. మధిర మండలంలోని ఆత్కూరు, అంబారుపేట, బంజారాకాలనీ, చింతకాని మండలంలోనూ ఈతరహా మోసాలకు పాల్పడినట్టు పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. స్టేషన్‌లో విచారణ చేస్తుండగానే బాత్‌రూమ్‌కు అని వెళ్లి అందులోనే కొంగుతో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గుట్టుచప్పుడు కాకుండా ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నట్టు సమాచారం.



న్యాయవాదులు విధుల బహిష్కరణ

తిరువూరు: హైకోర్డు ఉత్తర్వులకు నిరసనగా స్థానిక కోర్డు న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించారు. 2012కు ముందు ఉన్న పెండింగ్ కేసులు రోజువిడిచి రోజు వాయిదాలు వేసి పరిష్కరించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ విధానం న్యాయవాదులకు, కక్షిదారులకు ఇబ్బందికరంగా ఉంటుందని ఈ ఉత్తర్వులు విరమించాలని కోరారు, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో న్యాయవాదులు కృష్ణారెడ్డి,సంకురాత్రి జనార్ధనరావు, మేకల నాగేంద్రప్రసాదు, మోదుగుమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుప్పట్లు అందిస్తున్న కౌన్సిలర్ మాధవి

బీసీ హస్టల్‌లో దుప్పట్లు పంపిణీ

తిరువూరు: స్థానిక బీసీ సంక్షేమ హస్టల్‌లోని విద్యార్థులకు దుప్పట్లు, ఏకరూప దుస్తుల్ని కౌన్సిలర్ యంద్రాతి మాధవి బుధవారం అందించారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా దుప్పట్లు, దుస్తులు హస్టల్‌కు వచ్చాయి. ఈ కార్యక్రమంలో హస్టల్ వార్డెన్ అక్కారావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై పోటీలు

తిరువూరు: మండలంలోని గానుగపాడు స్కూల్‌లో బుధవారం పర్యావరణ పరిరక్షణపై వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. మంచి పుస్తకం స్టడిసర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలో పండగలు పర్యావరణ సమతుల్యత అంశంపై వక్తృత్వపు పోటీలు నిర్వహించగా స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రాంప్రదీప్, పురంశెట్టి నాగేశ్వరరావు, రాంబాబు, తిరుమలయ్య, వెంకటేశ్వరరావు, బాజీ, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ అవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎస్సైలు

మట్టిగణపతి విగ్రహాలను పూజించండి

తిరువూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మట్టి గణపతి విగ్రహాలు వినియోగించటం వల్ల పర్యవారణాన్ని పరిరక్షించుకోవచ్చని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఏపీ కాలుష్యనియంత్రణ మండలి రూపొందించిన పోస్టర్లను ఎస్సై సురేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. శ్రీవసుధవెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాదరావు, ఎం,రాంప్రదీప్ పాల్గొన్నారు.